ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 260 పేజీలు: 12 వెల: 6.50

ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి: పిఎం

జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయ్ తకైచి

9లో



మంగళవారం తిరుమలలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

## మళ్లీ కుండపోత

• అల్పపీడనంతో మరో నాలుగు రోజులు భారీవర్షాలకు అవకాశం • పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ • చెరువుల్లా మారిన విజయవాడ రహదారులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయువ్యంగా కదిలి 36 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఈ కారణంగా ఏపీ వ్యాప్తంగా వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల తర్వాత దక్షిణ మధ్య, పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడే అవ

>>2

### తిరుమలలో భారీ వర్షం

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం, ఈశాన్యరుతుపవనాలురాకతో తిరుపతి జిల్లాలో తిరుమల, తిరుపతి,చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు ప్రాంతాల్లో రెండురోజులగా ఎడతెర పిలేని వర్షం కురుస్తోంది. దీపావళి పర్వదినాన భారీగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తిరుమలలోనూ ఆదివారం నుండి భారీగా వర్షం కురుస్తోంది.

>>2

# పోలీసుల గౌరవం పెంచుతాం

## వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాదే..

### సోషల్ మీడియా నేరాలు పోలీసు శాఖకు ఓ సవాలు

### పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు

### రాజకీయ ముసుగులో చేసే నేరాలు కట్టడి చేయండి: సిఎం



మంగళవారం 'అమరులు వారు' చిరుపొత్తాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఉన్నారు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షి ంచటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణదినం సందర్భంగా మంగళగిరిలోని ఎపిఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు.'అమరులు వారు' అనే శీర్షికతో పోలీసు అమరవీరుల చరిత్ర ఆధారంగా లిఖితమైన చిరుపుస్తకాన్ని సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్‌కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతోపాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎపి పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నెతెచ్చేలా పనిచేయాలని సిఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సిఆర్పీఎఫ్‌కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నానన్నారు. వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని కోరుకుంటున్నానన్నారు.ఈ సంవత్సరం విధినిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను అన్నారు. పెట్టుబడులు పెట్టే వారు తమ పెట్టుబడులకు రక్షణ కోరుకుంటారన్నారు. పెట్టుబడులు పెడితే ఇబ్బంది ఉండదన్న నమ్మకం ఉంది కాబట్టే గూగుల్ సంస్థ వచ్చిందన్నారు. 15 బిలియన్ డాలర్ల అతి పెద్ద పెట్టుబడివచ్చింది. ఎఐ డేటా విశాఖకు వచ్చిందన్నారు.ఎపి పోలీసులు అంటే ఒకబ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచివేయడంలో మీరు ఎంతో పేరుతెచ్చుకున్నా రన్నారు. విధులకోసం కుటుంబాలు వదిలి

>>2

## స్టార్‌బక్స్ తరహాలో అరకు కాఫీ మిల్లెట్ల అవుట్‌లెట్లు

### డాక్రా, మెప్మా విభాగాలు ఒకే గొడుగు కిందకు తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే.. అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..'రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం



మెప్మా లబ్ధిదారినికి రూ.1.25కోట్లు చెక్కును అందిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళ్ల బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీమిల్లెట్ల అవుట్ లెట్లు..**

అరకు కాఫీమిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటుచేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి.మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది. దీనిపై అధ్యయనం చేయండి.. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలుఉన్నాయి. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి." అని సిఎం చెప్పారు.

## ఒక్క దీపమైనా వెలిగించారా?

### మాట తప్పిన కూటమి ప్రభుత్వం: జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటింటా దీపాలు వెలిగిస్తాం అన్న కూటమి ప్రభుత్వం ఈ 18 నెలల కాలంలో ఒక్క దీపం అయినా వెలిగిందా? అని వైఎస్ జగన్ విమర్శించారు. ఈ మేరకు చంద్రబాబును ఉద్దేశిస్తూ సోషల్ మీడియా "ఎక్స్" వేదికగా పోస్టు చేశారు. 'మీరూ,మీ కూటమి ఇంటింటా వెలిగిస్తాం అన్న దీపాల్లో ఏ ఒక్క దీపం అయినా, మీ ఈ 18 నెలల కాలంలో వెలిగిందా? ఆ సంతృప్తి ఎవరికైనా ఉందా? నిరుద్యోగులందరికీ నెలకు రూ.3వేల చొప్పున భృతి, ప్రతి అక్కా చెల్లెమ్మకూ నెల నెలా రూ.1500, సంవత్సరానికి రూ.18,000, 50 యేళ్లకే పెన్షన్, నెల నెలా రూ.4వేలు. ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20,000, పిఎం కిసాన్ కాకుండా ఇస్తానంటూ మీరు ఇచ్చిన మాట ఎంతమంది పిల్లలు ఉన్నా, ఆ పిల్లలందరికీ, ప్రతి ఒక్కరికీ యేటా రూ.15,000, ప్రతి ఇంటికీ యేటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఈ రెండేళ్లలో 6

>>2

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్



మంగళవారం సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న మంత్రి లోకేష్

### సిడ్నీలో 'సీ ఫుడ్ ఇండస్ట్రీ' ప్రతినిధులతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

### ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్త కొనుగోలుదారులతో ఎపిని అనుసంధానించే యత్నం

### న్యూ సౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులకు చర్చలు

**విజయవాడ,అక్టోబరు 21.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన బిజిబిజీగా సాగుతోంది. ప్రముఖ పెట్టుబడిదారి కంపెనీలు, ఇతర వ్యాపార,వాణిజ్యసంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశమవుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి.వారి నుంచి సానుకూల స్పందన సాధిస్తున్నారు. సిడ్నీలోని సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులు, ఆ సంస్థ సిఇఒ వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఎ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో భేటీ అయ్యారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్‌లో అగ్రగామిగా ఉందని లోకేష్ వారికి వివరించారు. దేశం మొత్తం మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఎపి 60 శాతానికి పైగా వాటా కలిగి ఉందని 2024-25లో 7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేల కోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఎపి నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయని అన్నారు. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఎపి సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి లోకేశ్ కోరారు. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయాలని అన్నారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక

>>2

## నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

### పలువురు పారిశ్రామిక వేత్తలతో 3 రోజులు భేటీలు

**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం యుఎఇలో ముఖ్యమంత్రి బృందం ఈ నెల22 నుంచి పర్యటించనున్నది. విశాఖలో వచ్చే నెల 14, 15వ తేదీల్లో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి దుబాయ్ సిఎం చంద్రబాబు వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో ఒన్ టూ ఒన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు.

పారిశ్రామికవేత్తలతో పాటు యుఎఇకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోను భేటీలు జరుపుతారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్ఆర్టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు

>>2

## లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం -హోంమంత్రి అనిత

**సచివాలయం, అక్టోబరు 21,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళశారం సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్యకు 2ఎకరాల భూమి, రూ.5లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారిద్దరు పిల్లలకు 2ఎకరాల చొప్పున భూమి,రూ.5లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే

>>2



## భీమవరం డిఎస్పీపై నివేదిక ఇవ్వండి

### ఎస్పీని ఆదేశించిన డి.సిఎం పవన్

### డిఎస్పీ సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకొంటున్నారని ఆరోపణ

**విజయవాడ.అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో భీమవరం డిఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయినట్లు,సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకుంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి వచ్చాయి. ఇక ఈ విషయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఫోన్‌లో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డిఎస్పీ వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని ఆదేశాలు జారీచేశారు. ఇక, అసాంఘిక వ్యవహారాలకు డిఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియ చేయాలన్నారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని దిశా నిర్ధేశం చేశారు. అలాగే,భీమవరం డిఎస్పీపై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోంమంత్రి అనితకు,రాష్ట్ర డిజిపికీ తెలియచేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్‌లైన్ లేదా ఆఫ్ లైన్‌లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని

>>2

డి.సిఎం ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత 2లో

# విశాఖలో అభివృద్ధి పరుగులు

### గ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు

### సెమీ కండక్టర్ హబ్‌గా రాష్ట్రం: రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్



**విశాఖపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** విశాఖ విస్తృతంగా అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగాగ్రీన్ హైడ్రోజన్ కంపెనీతో మొదటి అడుగు పడిందని సెమీ కండక్టర్‌కి హబ్ గా ఎపి అవుతుందనిపి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. మంగళవారం నగరంలో హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా గూగుల్ ఎఐ డేటా సెంటర్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ అనేది ప్రపంచంలోనే ఒక గుర్తింపు నగరంగా వెలబడుతుందని చెప్పారు. 8665 కిలో మీటర్లు నేషనల్ హైవే తోపాటు 8 పోర్టులు 21821 కోట్లతో గ్రీన్ కారిడార్ ఉందని అన్నారు. 50 మిలియన్ డోలో ఇన్వెస్ట్ మెంట్ గూగుల్ చరిత్రలో అమెరికా వెలుపల పెట్టుబడిమన విశాఖలో పెట్టడం అంటే ఒక నమ్మకం అని చెప్పారు. సి కేబుల్, సబ్ సి కేబుల్ సిఫీ సంస్థ విశాఖ రావడం కర్ణాటకను వదిలి విశాఖ, ఎపి వైపు చూస్తున్నారు అని తెలిపారు. కేవలం కూటమిపై ఉన్న నమ్మకంతోనే కంపెనీలు వస్తున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు వస్తుంటే ..జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక పోతున్నారు అని గూగుల్ కంపెనీకి స్వాగతిస్తున్నట్లు ఒక ట్విట్ కూడా చేయలేదని ఆయన దుయ్యబట్టారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామం. అని అన్నారు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైఎస్సార్సీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగు వారు ఉన్నారు అని విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. సెమి కండక్టర్స్‌కు ఎపి కేపిటల్‌గా మారబోతుంది అనిగూగుల్ అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలో పెట్టుబడులు పెడుతుంది. ఎన్ డి ఎ ప్రభుత్వం అభివృద్ధి నినాదంతో చేయడం వల్లే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాధవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

### భారీగా బంగారం, వెండి స్వాధీనం

9లో

22-10pg2exHMNWJQE 2_22-10pg2exHMNWJQE.qxd 10/22/2025 12:07 AM Page 1





దీపావళి సందర్భంగా చిచ్చుబుడ్డులు కాలుస్తున్న సిఎం చంద్రబాబు, భువనేశ్వరి

# ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటేనే పాక్‌కు నిద్రకరవు

## గోవాలో నౌకాదళ సిబ్బందితో మోడీ దీపావళి వేడుకలు

**పనాజి, అక్టోబరు 21:** ఐఎన్ఎస్ విక్రాంత్ పేరు వింటే శత్రువులకు (పాకిస్థాన్) నిద్రపట్టదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గోవా తీరంలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నౌకాదళ సిబ్బందితో ప్రధాని మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సిబ్బంది అందరితోనూ కరచాలనంచేసిన ప్రధాని అందరికీ మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ నౌకాదళ సిబ్బందితో కలిసి దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ దృశ్యం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తనకు ఒకవైపు మహాసముద్రం మరోవైపు భారత సైన్యం నిల్చోవడం గర్వంగా అనిపిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. సముద్ర జలాలపై మెరుస్తున్న సూర్యకిరణాలు.. సైనికుల చేత వెలిగిన దీపాల కాంతి వలె దివ్యంగా కనిపిస్తున్నాయని కొనియాడారు. ఐఎన్ఎస్ విక్రాంత్ భారత సైనిక సామర్థ్యాలకు సాక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కొన్ని రోజుల్లోనే పాకిస్థాన్‌ను మన మోకాళ్లమీద పడేలా చేసిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ కేవలం యుద్ధ నౌక మాత్రమే కాదని ఇది 21వ శతాబ్దపు భారత కృషికి, ప్రతిభకు, నిబద్ధతకు ప్రతీక అని వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా మే 7వ తేదీన భారత దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో భారత త్రివిధ దళాలు సమన్వయంగా పనిచేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని అనేక ఉగ్ర స్థావరాలను విజయవంతంగా దెబ్బతీశాయని మోదీ గుర్తుచేశారు. త్రివిధ దళాల సమన్వయం పాక్‌ను ఓటమి ఒప్పుకునేలా చేసిందని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాని మోడీ ఏటా సరిహద్దుల్లోని సైనికులతో దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారు. సైనికదుస్తులుధరించి, దళాలతో సరదాగాగడిపి వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో తొలిసారిగా సియాచిన్ సైనికులతో కలిసి మోడీ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల త్యాగాలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.వారి సేవలను ఎన్నటికి మరువరాదన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు."విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# మిన్నుముట్టిన దీపావళి సంబరాలు

## ఉండవల్లిలో వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోనూ దీపావళి సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా బాణసంచా కాల్చారు. పలుచోట్ల నరకాసురుడిని దహనం చేశారు. ఎపిలో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉండవల్లిలో సిఎం చంద్రబాబు నివాసంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇంట్లో పూజ నిర్వహించిన చంద్రబాబు దంపతులు బాణసంచా కాల్చారు. కర్నూలులోని స్వగృహంలో మంత్రి టిజి భరత్ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి టీజీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు దీపావళి వేడుకలను పాలకొల్లులోని మానసిక దివ్యాంగ పాఠశాలలో నిర్వహించారు. కుటుంబ సమేతంగా దీపావళి పండుగను చేసుకున్నారు. తెనాలిలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మీపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చారు. రంగురంగుల బాణసంచా వెలుగుల మధ్య అమ్మవారి ఆలయం మెరిసిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గుంటూరు జిల్లా ఉండవల్లి గ్రామంలో చిగురు చిల్డ్రన్స్ హోంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా అక్కడ ఉన్న పిల్లలకు స్వీట్లు, టపాసులు పంచారు. అనంతరం వారితో కలిసి బాణసంచాకాల్చారు. ఆ తర్వాత పిల్లలకు భోజనాలు వడ్డించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సింహాచలంలోని శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవాలయంలో నరకాసురవధ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ప్రభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థులతోకలిసి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు పండుగ జరుపు కొన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం జంగాల కండ్రిగ, బ్రహ్మదేవం గ్రామాల్లోని గిరిజనులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకొన్నారు. విశాఖలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. అపార్ట్‌మెంట్లలో నివసించేవారు ఒకే కుటుంబంలా మారి వేడుకలు జరుపు కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తుమ్మలకుంట గ్రామంలో 20అడుగుల పొడవైన నరకాసురుడి ప్రతిమను దహనంచేశారు. తిరుపతిలోని బాలాజీ దివ్యాంగుల పునరావాస, పరిశోధన కేంద్రంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# తిరుమలలో భారీ వర్షం

>> సోమవారం ఉదయం నుండి మంగళవారం సాయంత్రం కూడా ఎడ తెరపిలేని వానకురుస్తోంది. తిరుమల కొండను వరుణదేవుడు ముంచెత్తుతున్నాడు. ఓ వైపు వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా మూడురోజులు సెలవులు రావడం, వారాంతం కావడంతో తిరుమలలో భక్తులసంఖ్య విపరీతంగా ఉంది. గోవిందనామస్మరణ చేస్తూ వర్షాలకు భక్తులు షెడ్లలోనే తలదాచుకున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణశాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు తలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు. భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే,తిరుగుప్రయాణమయ్యే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళుతొక్కుతూ ప్రవహిస్తున్నాయి. తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగా ఊటీని తలపింపజేస్తోంది. కాగా బంగాళాఖాతంలో మంగళవారం మరో అల్పపీడనం ఏర్పడటంతో తిరుపతి జిల్లాలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాలతోబాటు తిరుపతి చిత్తూరుజిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆరంజ్ అలర్ట్ చేశారు.

# భీమవరం డిఎస్పీపై నివేదిక ఇవ్వండి

>> ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపికి స్పష్టం చేశారు.



తాడేపల్లి నివాసంలో దీపావళి వేడుకల్లో పాల్గొన్న మాజీ సిఎం వైఎస్ జగన్ దంపతులు

# మళ్లీ కుండపోత

>> కాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఇది మంగళవారం నాటికి అల్పపీడనంగా బలపడి, అ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందనిచెప్పింది. ఈప్రభావంతో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. ఈనెల 21న పశ్చిమ గోదావరి,ఏలూరు,కృష్ణా,ప్రకాశం,శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు,చిత్తూరు,తిరుపతి, 22న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి.పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు, శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, గుంటూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య,చిత్తూరు,జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వానలు కురుస్తాయని తెలిపింది.ఇక ఇప్పటికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గత 48గంటల్లో వర్షానికి మచిలీపట్నం, పెడనలో రహదారులతో పాటు పల్లపు ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. రోడ్లపై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు ఆగిపోయి అవస్థలు పడ్డారు. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరడంతో నివాసితులు అవస్థలకు గురయ్యారు. విజయవాడలో నగరంలోని వర్షం తెరిపిస్తూ కురుస్తుంది.వర్షం తగ్గిందనుకునే లోపే మళ్ళీ వాన ముసురుకుంటుంది.గత రాత్రి బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్ రోడ్డు, పాలిక్లినిక్ రోడ్డు, రామవరప్పాడు కూడలి నుంచి ఎనికేపాడు వరకు రహదారులు చెరువులను తలపించాయి.

**నెల్లూరు జిల్లాలో అన్నదాతకు గుండెకోత**

గత నాలుగురోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తోడుగా బంగాళాఖాతంలో అల్పపీడనం పుణ్యమా అని కుండపోత వర్షంతో అన్నదాతకు గుండె కోత మిగిల్చింది. చేజర్ల మండలంలో భారీగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పొలాలు పూర్తిగా నీట మునిగి సముద్రం ను తలపిస్తున్నాయి. దీంతో చేతికి వచ్చిన పంట నీట మునిగడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతం అయ్యారు. అన్నదాతల వివరాలు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేజర్ల మండలంలోని కాకివాయి గ్రామంలో సుమారు 100 ఎకరాలు వరి పంట పూర్తిగా నీట మునిగింది. సన్న చిన్న కారు రైతులు ఎకరానికి 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. తీరా పంట చేతికి వస్తుందన్న సమయానికి ఆకాల వర్షంతో అన్నదాతలకు కన్నీరు మిగిల్చింది. ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంట పొలాలను పరిగణలోకి తీసుకోని ఉదారంగా ఆర్థికంగా సాయం అందిస్తే తప్ప ఇబ్బందులునుండి కోలుకోలేమని, అన్నదాతలు ప్రభుత్వం సాయం కోసం నిరీక్షిస్తున్నారు.

# ఆదేశిస్తే తప్పేంటి: హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** భీమవరం డిఎస్పీ జయసూర్య వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. డిఎస్పీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పవన్ కల్యాణ్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి నివేదిక కోరారు. దీనిపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ 'డిప్యూటీ సిఎం ఆదేశిస్తే తప్పేంటి?' అంటూ స్పష్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడడం, చట్టం అమలు చేయడం పోలీసుల బాధ్యత. సివిల్ వివాదాల్లో తలదూర్చడం సరికాదని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

అదే విధంగా భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికీ, డిజిపికి తెలియచేయాలని తన కార్యాలయ అధికారుల్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు.ఈ అంశంపై హోంమంత్రి వంగలపూడి అనితను విలేకరులు ప్రశ్నించారు. ఆమె స్పందిస్తూ, "డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలు ఇస్తే అందులో తప్పేముంది?" అని ప్రశ్నించారు. 'మంత్రుల మధ్య సమన్వయం ఉంటే ఓ వర్గం మీడియాకు బాధ ఎందుకు అవుతోంది?' అని ప్రశ్నించారు. 'మాకు లేని ఇబ్బందులు కొంతమంది మీడియా వర్గాలకు ఎందుకు?' అని అనిత నిలదీశారు.

# పోలీసుల గౌరవం పెంచుతాం

>> వస్తున్న మీకు, సంతోషాలను త్యాగంచేస్తున్న మీ కుటుంబాలకు నమస్కారాలు చెపుతున్నా అన్నారు. నేరాల తీరుమారుతోంది క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారన్నారు. వారిఆటకట్టించాలంటే మీరు మరింతఅప్‌డేటెడ్ వెర్షన్‌తో ఉండాలన్నారు. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామన్నారు.

**రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు..**

సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్‌గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సిసి కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జిడి నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సిసి టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. "శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలులభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్‌పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షి తంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఎపి అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లుఅందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డిఎ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనాలాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సిఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా ఎగుమతుల్లో ఎపి టాప్

>> పరిజ్ఞానాలను పరిచయం చేయాలని అన్నారు.

పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఎపి ఆక్వా పరిశ్రమ దారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోవాలని లోకేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని అలానే సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఎపి సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. అనంతరం సిడ్నీలోనే పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్‌తో మంత్రి లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని లోకేశ్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్ ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. గత 20 ఏళ్లుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. స్టార్టప్ స్టేట్‌గా ఉన్న ఎపిలో ప్రధాన నగరాల అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా కోరారు. అనంతరం హారిస్ పార్కులో లిటిల్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసిన రివర్ సైడ్ ఫుడ్‌కోర్టును మంత్రి లోకేష్ సందర్శించారు.ఇక సిడ్నీలో హెచ్ఎస్‌బిసి బ్యాంక్ సిఇఒ ఆంటోనీ షా నేతృత్వంలోని బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల బృందంతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం నెలకొంది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలతో రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది,' అని ఆయన చెప్పారు. 'కేవలం 16నెలల్లోనే రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఒకసారి ఎంవోయూ కుదిరితే, ఆ పరిశ్రమను మాది అని భావించి అవసరమైన అన్ని అనుమతులు అందిస్తాం.' అని పేర్కొన్నారు.

**న్యూసౌత్ వేల్స్ పరిశ్రమలు ఎపిలో పెట్టుబడులు పెట్టాలి**

ఎపిలో అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫాక్చరింగ్,స్టార్టప్‌లు,గ్రీన్ టెక్నాలజీలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఎపి న్యూ సౌత్ వేల్స్ ఇన్నోవేషన్,ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా న్యూసౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్‌తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇన్నోవేషన్,వాణిజ్యం,నైపుణ్యాభివృద్ధి రంగాల్ల ఎపి, న్యూ సౌత్ వేల్స్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని సులభతరం చేయాలని కోరారు. న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఎపిలో రాబోయే ఇన్నోవేషన్,స్టార్టప్ హబ్‌లతో అనుసంధానించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూ సౌత్ వేల్స్ కంపెనీలు ఎపి పరిశ్రమ కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. క్లీన్‌టెక్,కృత్రిమ మేధస్సు,(ఎ1),సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన,అభివృద్ధి కోసం న్యూసౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకారానికి ప్రోత్సాహం అందించాలని కోరారు.

## వారం - వర్జ్యం

22-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి రా.8.18
స్వాతి రా.1.52
వర్జ్యం : ఉ.8.09-9.57
దు.ఉ.11.29-12.16
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. వస్తువులు కొనుగోలు.

**వృషభం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వాహనయోగం.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం :**ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**కన్య :** కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల :**స్థిరాస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగం వారికి పదువులు, హోదాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**మీనం :** అంతర్గత రాజకీయాలు కొంత బాధిస్తాయి. సభలలో పాల్గుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేటి నుంచి సిఎం యుఎఇ పర్యటన

>> తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సిఎం భేటీ అవుతారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో బుధవారం సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులుషిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించనున్నారు.

పర్యటనలో పలు ప్రాంతాలను సందర్శించనున్న సిఎం చంద్రబాబు బృందం చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో పాల్గొననున్న మంత్రులు టిజి భరత్, బిసి జనార్థన్ రెడ్డి, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఎపి ఇడిబి సిఇఒ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఒ ధాత్రి రెడ్డి ఉన్నారు.

# ఒక్క దీపమైనా వెలిగించారా?

>> సిలిండర్లు.అక్క చెల్లెమ్మలందరికీ ఎక్కడికైనా, ఏ బస్సులో అయినా ఉచిత ప్రయాణం.. ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు, ఇవన్నీ వెలగని దీపాలో.. లేక చేశాం అంటే చేశాం అన్నట్టుగా వెలిగించిన అరకొర దీపాలా..? లేక మీరు రాకముందు వరకూ దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాలను ఆర్పడమా? వీటితోపాటు స్కూళ్ళు, ఆస్పత్రులు, విద్యా, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, పారదర్శకత ఇవన్నీకూడా వెలగని దీపాలే కదా. మా ప్రభుత్వ పాలనలో 2019- 24 మధ్యఇంటింటికీ అందిన డిబిటి అనే ఇంధనం ద్వారా దేదీప్యమానంగా వెలిగిన దాదాపు 30 పథకాలు అనే దీపాలను మొత్తం ఆర్పేసిన మీరు, ఇంటింటా నెలకొన్న చీకటికి ప్రతినిధులు." అంటూ పేర్కొన్నారు.

# లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

>> బాధ్యతను కూడా ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని,విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పిపిని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు.ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని,కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఈ సంఘటనను ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటిని ఏరా ్పటు చేయడం జరిగిందని,అందులో తాను,రాష్ట్ర పట్టణాభివృద్ధి కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు.ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి,ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

పోలీసులు కథనం ప్రకారం నిందితుడు కాకర్ల హరిశ్చంధ్ర ప్రసాద్ తన వాహనంతో తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు,పవన్,భార్గవ్‌లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు.ఈ ఘటనలో లక్ష్మీనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, పవన్, భార్గవ్‌లు తీవ్రమైన గాయాలు పాలవ్వడం జరిగిందన్నారు.బాధితుని సొంత తమ్ముడైన పవన్ వెను ్నపూస పూర్తిగా దెబ్బతిందని,నడవలేని స్థితిలో ఉన్నాడని ఆమె తెలిపారు.హరిశ్చంధ్ర ప్రసాద్,లక్ష్మీనాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన తేడాల నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.సమావేశంలో రాష్ట్ర పురపాలక,పట్టణాభివృది ్ధ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 25న నాగులచవితి - రాత్రికి పెద్దశేషవాహనసేవ



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళిపర్వదినం తరువాత నాల్గవరోజు శనివారం నాగులచవితి పర్వదినం జరుగుతుంది. శనివారం రాత్రి 7గంటలకు నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత.

## రూపాయి హారతితో నూతన వస్త్రాల్లో మెరిసిన తిరుమలేశుడు

### - వేడుకగా దీపావళి ఆస్థానం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకునే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి దీపావళి ఆస్థానం ఆలయ అర్చకులు, అధికారులు వేడుకగా నిర్వహించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి విశ్వక్సే నుల ఉత్సవమూర్తులను ఆనంద నిలయంలో గరుడాళ్వార్ సన్నిధిలోఉంచి ఆస్థానం చేపట్టారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించి కర్పూర మంగళహారతులతో ప్రసాద నివేదనలు చేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలు ధరింపజేసి రూపాయి హారతితో ప్రత్యేక హారతులు నివేదించడంతో ఆస్థానం ముగిసింది. అనంతరం తీర్థం.శఠారితో అర్చకులు అధికారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడిలో ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం

### - ఫోన్‌నంబర్ కేటాయింపునకు అదనపు ఇఒ వెంకయ్య ఆదేశం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఈశాన్యరుతుపవనాలు ప్రభావంతో ఎడతెరపిలేకుండా కురుస్తున్న జోరువానలకు ప్రత్యేక విపత్తుల స్పందన కేంద్రం ఏర్పాటుతోబాటు ఫోన్‌నంబరన్‌ను కేటాయించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. దాన్ని తిరుమల టిటిడి సిబ్బందికి ,భక్తులకు చేరే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఇటువంటి విపత్తు సమయాల్లో వాట్సాప్ సేవలను విభాగాల వారీగా విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. దిగువఘాట్(మొదటిఘాట్)రోడ్డులో అక్కగార్లగుడి, మాల్వాడిగుండం పక్కన జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రత సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. వర్షాలతో తిరుమలలో తలెత్తే సమస్యలు, భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు,చర్యలపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మంగళవారం సాయంత్రం వర్చువల్‌గా టిటిడి జెఈఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ ఇతర అధికారులతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ పలు సూచనలు, ఆదేశాలిచ్చారు. తిరుమలలో భారీ వర్షాలకు భక్తుల క్యూలైన్లు వెలుపలకు రాకుండా చూడాలని, వేడివేడిగా అన్నప్రసాదాలు పంపిణీ చేయాలన్నారు. టైమ్‌స్లాట్ దర్శనం(ఎస్ఎస్‌డి)టోకెన్లు జారీని తగ్గింపు చేయాలని, తద్వారా సర్వదర్శనం భక్తులు నారాయణగిరి షెడ్లకు త్వరగా చేరుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు ,చెట్లు విరిగిపడితే అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జెసిబి వాహనాలతో తొలగించాలన్నారు. ఘాట్‌రోడ్లులో నిరంతరాయంగా పెట్రోలింగ్ వాహనాలు పహారాకాయాలన్నారు. అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనపుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌విభాగం, ఐటి విభాగం సమన్వయంతో భక్తులకు నిర్ధేశించిన ఆన్‌లైన్‌సేవల్లో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని ,జంక్షన్‌ల వద్ద సరైన కంచె, సూచికబోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో మనసు ఆనందంగా ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత, హాస్య నటుడు రఘు తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో మానవాళి సుభిక్షం


### - కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి




**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటుందని, భగవన్నామస్మరణతోనే ముక్తికలుగుతుందని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహద్వారం వద్ద స్వాగతం పలికారు. జోరువానలోనూ స్వామివారు ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హోం మంత్రి పేరుతో మోసం

### - లక్షల రూపాయలు వసూలు చేసిన మోసగాడు అరెస్టు



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఈవెంట్ నిర్వాహకుడుగా నటిస్తూ శ్రీవారి దర్శనాలు, ఆర్జితసేవలు ,గదులు బుకింగ్ పేరుతో ,హోంమంత్రి పేరుతో భక్తులను మోసగించిన దళారీని తిరుమల పోలీసులు అరెస్టుచేశారు. తిరుపతి చంద్రగిరి పాతపేటకు చెందిన మోసగాడు బురిగాల అశోక్ అనే అశోక్‌కుమార్‌రెడ్డి(30)ని మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. చంద్రగిరికి చెందిన ఇతను తిరుమలలో దర్శనాలు, గదులు పేరుతో భక్తులను నమ్మించి లక్షలరూపాయలు వసూలుచేశాడు. హైదరాబాద్‌కు చెందిన అమన్‌గోయల్, రాదికా అగర్వాల్, గోపాల్‌నత్మల్‌అగర్వాల్, బాలకృష్ణ తదితరులను 4.10లక్షలు రూపాయలు డబ్బులు తీసుకుని ఆర్జితసేవలు ఇవ్వకపోగా పరారయ్యాడు. బాధితులు టిటిడి విజిలెన్స్‌వింగ్‌కు ఇచ్చిన ఫిర్యాదుతో తిరుమల వన్‌టౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. ఏడాదిలోపు కోటిరూపాయలు కొంతవక్కువ డబ్బులు వసూలుచేసినట్లు తెలిపారు. ఇతనిని అరెస్టుచేసి అతని నుండి మొబైల్‌ఫోన్, ద్విచక్రవాహనం, నాలుగు బ్యాంకు పాసు పుస్తకాలు, స్వాధీనం చేసుకున్నారు.



## యూజర్ ఫ్రెండ్లీగా పౌర సేవలు

### - ఆర్టీజిఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని సీఎం సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాలపై సీఎం చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సేవలు అందాలని, దీనికోసం టెక్నాలజీ సాయాన్ని తీసుకోవాలని సూచించారు. సమర్థంగా పౌర సేవలు అందినప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని సీఎం అన్నారు. ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలటిక్స్ తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్ కూడా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. వీటితో పాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సుకు ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్ని కూడా బేరీజు వేస్తామని సీఎం తెలిపారు. తద్వారా ఏ స్థాయిలో ఎక్కువ ఫైళ్లు ఉండిపోతున్నాయన్న వివరాలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక సహా వివిధ సేవలు అందిస్తున్న వెబ్ సైట్లు, యాప్ లు ప్రజలకు సులభంగా సేవలందించేలా తీర్చిదిద్దాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని డేటా లేక్ ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్యం, భూగర్భ జలాలు ఇలా వేర్వేరు రకాలుగా సేకరిస్తున్న సమాచారాన్ని సమర్థంగా వినియోగించుకోవటం ద్వారా ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని తగ్గించాల్సి ఉందని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ వల్ల వచ్చే ప్రయోజనంతో పాటు డేటా విశ్లేషణ ద్వారా ఫలితాలను అంచనా వేయాలని సీఎం సూచించారు. ఏపీలో ఇప్పటి వరకూ 2.10 లక్షల గంటల మేర డ్రోన్ల వినియోగం జరిగిందని... 77 శాతం మేర వ్యవసాయ అవసరాలకు వినియోగించిన రీత్యా రైతులకు ఎంతమేర వ్యయం తగ్గింది.. అధిక పురుగుమందుల వినియోగం ఏమేరకు తగ్గించారన్న విషయాన్ని కూడా అంచనా వేయాలన్నారు. నేరాల నియంత్రణ, విచారణల్లో సీసీ కెమెరాల వినియోగం ఎంతమేర జరుగుతుందన్న అంశంపైనా సీఎం ఆరా తీశారు. అవేర్ వంటి సాంకేతికత వ్యవస్థ ద్వారా ప్రకృతి విపత్తులతో పాటు వివిధ అంశాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై కూడా సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వంలోని ఏ శాఖ సమాచారం అయినా ప్రజలు తెలుసుకునేందుకు ఏపీ సెర్చ్ బార్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు.

## 11నెలల్లో రికార్డుస్థాయి విరాళాలు నమోదు

### -టిటిడి ట్రస్ట్‌లకు రూ.918.60కోట్లు రాక

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం అనేక ధార్మిక,విద్య,వైద్యసేవల కోసం పలు ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్‌లను పూర్తిగా దాతల సహకారంతోనే టిటిడి నడుపుతూ ఇతోధికంగా పేదలకు సేవలం దిస్తోంది. గడచిన 11నెలలకాలంలో రికార్డు సాయిలో తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు అందాయి. 2024 నవంబర్ 1వతేదీ నుండి 2025 అక్టోబర్ 16వతేదీ వరకు ఈ విరాళాలు పలు రకాలుగా ఆఫ్‌లైన్‌లోనూ, ఆన్‌లైన్‌లో దాతలు టిటిడికి అందజేశారు. ఆన్‌లైన్‌లోనే 11నెలల్లో 579.38కోట్లు రూపాయలు, ఆఫ్‌లైన్‌లో 339.20కోట్లు విరాళాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత టిటిడికి విరాళాలు వెల్లువెత్తాయి. టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు నేతృత్వంలో టిటిడి పూర్వ ఇఒ జె.శ్యామలరావు, ప్రస్తుత ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దాతలను మరింతగా ప్రోత్సహిస్తూ భారీగా విరాళాలు రాబడుతున్నారు. టిటిడి ట్రస్ట్‌లకు విరాళాలతోబాటు పలు నిర్మాణాలు, యంత్రాలు కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం దాతలు అందిస్తున్నారు. అన్ని ట్రస్ట్‌లకంటే టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలివ్వడం విశేషం. ఇప్పటికే 2,500కోట్ల రూపాయలు మేరకు అన్నప్రసాదాల ట్రస్ట్‌కు నిధులు చేరాయి. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియనీయకుండా ఉండేలా రుచిగా, శుచిగా నాణ్యతతో ఇప్పుడు అన్నప్రసాదాలు ఉచితంగా రోజుకు లక్షమందికిపైగా భక్తులు స్వీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు అవసరమైన మేరకు ఉచిత వైద్యం, శస్త్రచికిత్సలు అందించడానికి శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్ట్, పేదవిద్యార్థులకు టిటిడి విద్యాసంస్థలు, కళాశాలలల్లో ఉచిత విద్య అందించడానికి ఎస్వీ విద్యాదానట్రస్ట్, భారత దేశం మొత్తం ఆలయాల నిర్మాణం, నిర్వహణ, ధూపదీపనైవేద్యాలకు శ్రీవాణిట్రస్ట్‌ను. దివ్యాంగులకు ఉచిత వైద్యచికిత్సలందించడానికి బర్డ్ ట్రస్ట్‌ను, గోమాతల సంరక్షణకుగాను వాటి బాగోగులు చూసేందుకు, గోశాలల్లో గోవులను సంరక్షణకు ఎస్వీ గోసంరక్షణట్రస్ట్, ధార్మిక కార్యక్రమాల్లో వేదాల సంరక్షణ, ప్రచారం కోసం ఎస్వీ వేదపరిరక్షణట్రస్ట్, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకుగాను ఎస్వీ సర్వశ్రేయస్‌ట్రస్ట్, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ పేరుతో ఎస్వీ హెరిటేజ్ ప్రిజర్వేషన్ ట్రస్ట్‌ను(ఈ ట్రస్ట్‌కు నిధులుపెద్దగాలేదు), ఉచిత వైద్య సేవలం దించడానికి స్విమ్స్‌బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పతకం, అనాథ పిల్లల పోషణ, విద్యకోసం ఎస్వీబాలమందిర్‌ట్రస్ట్, భక్తిప్రచార కార్యక్రమాలకు ఎస్వీబిసి ట్రస్ట్, స్విమ్స్‌ట్రస్ట్‌ను వైద్యవిద్య పరిశోధనలకోసం ఇలా అనేక ట్రస్ట్‌లను నిర్వహిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత ధర్మకర్తలమండలి దాతల నుండి పలు పథకాలకు విరాళాలు సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాది నవంబర్ నుండి ఈ ఏడాది అక్టోబర్ వరకు 918.60కోట్లు రూపాయలు విరాళాలు పలు ట్రస్ట్‌లకు చేకూరడం రికార్డుస్థాయిగా టిటిడి పేర్కొంది. అత్యధికంగా అన్నప్రసాదం ట్రస్ట్‌కు 338.80కోట్లు విరాళాలు అందాయి. శ్రీవాణి ట్రస్ట్‌కు 252.83కోట్లు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్ట్‌కు 97.97కోట్లు విరాళాలు, ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు 66.53కోట్లు, ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు 56.77కోట్లు, ఎస్వీవిద్యాదానట్రస్ట్‌కు 33.47కోట్లు, బర్డ్ ట్రస్ట్‌కు 30.02కోట్లు, ఎస్వీసర్వశ్రేయాస్‌ట్రస్ట్‌కు 20.46 కోట్లు, ఎస్వీవేదపరిరక్షణట్రస్ట్‌కు 13.87కోట్లు విరాళాలు అందాయి. ఎస్వీబిసి ట్రస్ట్‌కు 6.29కోట్లు, స్విమ్స్‌కు 1.52కోట్లు, ఇలా విరాళాలను దాతలు విరివిగా అందించారు. దాతలకు తగిన గౌరవం, సదుపాయాలు కల్పించడంలో ఎక్కడా లోపం తలెత్తకుండా చూడాలని టిటిడి అధికారులకు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఇటీవల స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## దీపావళి వేడుకల్లో జగన్ దంపతులు

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ బెంగళూరులోని యలహంకలో ఉన్న నివాసంలో ఈ ఏడాది దీపావళి వేడుకలు జరుపుకున్నారు. సరిగ్గా పండుగ రోజు ఉదయమే లండన్ నుంచి బెంగళూరుకు తిరిగి జగన్ వచ్చారు. దీపావళి వేడుకల్లో భార్య వైఎస్ భారతితో కలిసి పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా భారీగా అలంకరించిన యలహంక నివాసంలో వైఎస్ జగన్, భారతి మాత్రమే విడిగా దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. బాణాసంచా కాలుస్తూ దట్టంగా అలుముకున్న పొగ మధ్యలో జగన్, భారతి కనిపిస్తున్న ఛాయా చిత్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ అభిమానులు సామాజిక మాధ్యమంలో ట్రెండ్ చేసారు.

## తిరుపతి ఎస్వీజూలో వృద్ధాప్యంతో తెల్లపులి మృతి

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శ్రీవేంకటేశ్వరజంతు ప్రదర్శనశాలలో వృద్ధాప్యంతో తెల్లపులి "సమీర్"మృతి చెందింది. సుమారు 19 సంవత్సరాలు వయస్సున్న తెల్లపులి వృద్ధాప్యం ,అనారోగ్యంతో ప్రాణాలు విడచినట్లు జూ అధికారులు తెలిపారు. 2011లో ఐదేళ్ళవయస్సులో హైదరాబాద్ నెహ్రూజూలాజికల్ పార్కునుండి తిరుపతి జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చారు. 14 సంవత్సరాలు తిరుపతి జూలోనే సంరక్షకులతో సన్నిహితంగా ఉండేది. గత మూడునెలలుగా సమీర్ ఆరోగ్యపరిస్థితి మార్పుతో ద్రవ ఆహారంపైనే ఆధారపడింది. సమీర్‌కు ఎస్వీ వెటర్నరీ వైద్యకళాశాల పాథాలజికల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి పోస్టుమార్టమ్ చేశారు.



## పోలీసుల త్యాగం మరువలేనిది

### - తిరుపతి కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ సిబ్బంది సమాజ భద్రతకు రక్షణ కవచంలాంటివారని, వారి కుటుంబం, వారి వ్యక్తిగత జీవితం పక్కనపెట్టి ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తెలిపారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయమన్నారు. ఏడాది కాలంలో తిరుపతి జిల్లాలో విధి నిర్వహణలో 25మంది పోలీసు సిబ్బంది అమరవీరులయ్యారన్నారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా పోలీసుశాఖ ఏఆర్ మైదానంలో ప్రత్యేక స్థూపం వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, వెంకట్రావు, నాగభూషణరావు, విమల కుమారి(ఏసిబి), డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని అమరవీరులకు జోహార్లు జైహింద్ నినాదాలతో నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌రెడ్డి, మెమొంటోలతో సన్మానించారు. ఆర్థిక సాయం అందజేశారు.

## గోవుల మృతిపై ఆధారాలతో రండి

### - వైసిపి నేత భూమనకు పోలీసులు నోటీసులు



**తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల మృతిపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలతో (రేపు) గురువారం 23వతేదీ ఉదయం హాజరుకావాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి పోలీసులు నోటీసులిచ్చారు.తిరుపతి యూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు రేపు ఉదయం 11గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీచేశారు. గోవుల మృతిపై ఆధారాలు చూపాలన్నారు.

టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈయనపై గతంలో పలు కేసులు నమోదైన నేపథ్యంలో రేపు ఏం జరగనుందనేది వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

## విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి : విజయవాడ సిపి రాజశేఖరబాబు

### - వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్న వైనం



వ్యాస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 21,ప్రభాతవార్త** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని,సీనియర్ పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించి అమరులైన కెస్ వ్యాస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని విజయవాడ సిపి రాజశేఖర బాబు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వ్యాస్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం 6వ ఏపిఎస్‌పి బెటాలియన్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన డిసిపిలు కెజి.వి సరిత,ఎస్‌విడిప్రసాద్,ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులను అణచివేయడంలో వ్యాస్ కీలక పాత్ర పోషించారన్నారు. మన ఇళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు.నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు,వీరోచిత సాహస చర్యలను చేస్తుంటారు. వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశం లోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో వారి జీవితాలను అంకితం చేసి అమరులైన ప్రతి ఒక్కరికీ నివాళు లర్పించడం జరిగిందన్నారు. పోలీసు విధి నిర్వహణలో అమరులైన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడం ఒక భాధ్యత అని తెలియచేశారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవ ఎన్నిక



**విజయవాడ, అక్టోబరు 21,ప్రభాత వార్తప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నూతన రథ సారథిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ రోజు విజయవాడ దాసరి భవన్ లో జరిగిన సమితి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.సిపిఐ జాతీయ ప్రధాన కార్య దర్శి డి.రాజా జాతీయ కార్యదర్శి రామ కృష్ణ పాండా సమక్షంలో మొదట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 33 మంది నీ వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ నిర్వహించి మెజార్టీ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట సమితి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నూతన కార్యదర్శి గా గుజ్జుల ఈశ్వరయ్య ను ప్రతిపాదన చేయగా సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు ప్రతిపాదనను బలపరచగా 102 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

## అంబరాన్ని అంటిన దీపావళి సంబరాలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** భారతీయ స ంప్రదాయాలను పునర్జీవింపజేస్తూ, దుర్మార్గంపై మంచి సాధించిన విజయంగా ప్రమిదలు వెలిగించి దీపోత్సవాలను

కన్నుల పండువ చేస్తుండగా ఇళ్ళ వాకిళ్ళముందు బాణాసంచా కాలుస్తూ ప్రజలు దీపావళి వేడుకలను జగ్గయ్యపేట ప్రాంతంలో వైభవంగా నిర్వహించారు.

## పోలీసులు ధైర్యానికి ప్రతీకలు : హోంమంత్రి అనిత



**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ ధైర్యానికి ప్రతీక.విధి నిర్వహణలో అమరలైన వారి కోసం కేవలం ఒక రోజు సంస్మరణ దినం కాదు నిరంతరం వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం అనేది దేశ భద్రతకు,ప్రజా రక్షణకు పోలీస్ వ్యవస్థ చేసిన అపూర్వ త్యాగానికి చిహ్నామైన పవిత్రమైన రోజన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని అత్యంత క్లిష్ట వాతావరణంలో మంచు పర్వతాల మధ్య చైనా దురాక్రమణదారులను ఎదుర్కొని వీరమరణం పొందిన ఆ 10 మంది కేంద్ర సాయుధ పోలీసు అమరవీరుల స్ఫూర్తిని ఈ రోజు మనం గుర్తు చేసుకుంటున్నాం. మన పోలీస్ సోదరసోదరీమణులు ప్రతిజ్ఞ చేసిన రోజునే తమ జీవితాలను దేశానికి అంకితం చేశారు. ప్రతి పౌరుడు నిశ్చింతగా నిద్రపోవడానికి, ప్రతి కుటుంబం సురక్షితంగా జీవించడానికి గల ఏకైక కారణం పోలీస్ ఉన్నార్థు అనే ఆ భరోసా! ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతలో భాగంగానే, మీరు కుటుంబ బంధాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సు నే ప్రథమ కర్తవ్యంగా భావించి నిరంతరం పోరాడుతున్నారు. మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా అమరులైన మరియు రాష్ట్రంలో ఈ ఏడాది నేలకొరిగిన వీరులకు మనమంతా శ్రద్ధాంజలి ఘటిద్దాం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

| | |
|---|---|
| NIT No. 93/MAU61-USI0HB(BG)/16/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for House Keeping services and Security services for APCRDA project office building at Rayapudi, Amaravati capital city"-Tender Notice-Reg. |
| NIT No. 94/MAU61-USI0HB(BG)/17/2025-HB, Dt.21.10.2025. | APCRDA- H&B (Housing)- "RFP for selection of Service Provider for technical facility management services and IT operations & maintenance services for APCRDA project office building at Rayapudi, Amaravati Capital City."-Tender Notice-Reg. |

The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 29.10.2025** up to **14.00 Hrs.** Pre-Bid Meeting Date **24.10.2025** Due date for submission of Bid **29.10.2025** up to **15.00 Hrs**, Technical bid opening **29.10.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

NIT No. 95/MAU61-USI0US(OTH)/32/2025-IFR, Dt.18.10.2025

**E PROCUREMENT TENDER NOTICE**

**NAME OF WORK:** APCRDA - "RFP for Engagement of Consultant for the Preparation of a Comprehensive Disaster Risk Management & Resilience Plan for **Amaravati Capital City Area, Andhra Pradesh**".

The bid can be downloaded on AP e-procurement portal from **22.10.2025 to 12.11.2025** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **12.11.2025** up to **15.00 Hrs**, Technical bid opening **12.11.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

మంచి పనులు చేసి అహంకారం పెంచుకున్న వాడికంటే పాపం చేసి పశ్చాత్తాపపడ్డ వాడు ముందుగా తరిస్తాడు.

-సిసిరో

# కాలుష్యం కరాళనృత్యం!

టపాసులకు ఢిల్లీ వాతావరణానికీ అసలే పడదని తేలిపోయింది. అంతకుముందు అందరూ అనుకున్నట్లు పంట వ్యర్థాలు కాల్చిన పొగ కాలుష్యానికి తాజాగా టపాసుల కాలుష్యం వచ్చి చేరింది. గత యేడాది దీపావళి నాటి కన్నా ఈసారి ఢిల్లీలో కాలుష్యం కరాళనృత్యం చేసింది. న్యూఢిల్లీలో దీపావళి వేడుకల సందర్భంగా వాయుకాలుష్యం పెరిగిపోయింది. బాణసంచా పేలుళ్లతో వాయు నాణ్యత బాగా తగ్గిపోయింది.దీపావళి మరుసటి రోజున అంటే మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి ఐక్యూఐ 979గా నమోదైంది. ఈసారి ఢిల్లీ కాలుష్యస్థాయిపై గత అనుభవాల రీత్యా 'గ్రీన్ క్రాకర్స్'కు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయినా కాలుష్య స్థాయిని స్థిరీకరించడం లేదా తగ్గించడం సాధ్యపడలేదు. గత యేడాది పండగ జరిగిన మరునాడు ఈ రీడింగ్ 296 క్యూఐతో పోల్చి చూసుకున్నప్పుడు తాజాగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అతి ప్రమాదకరస్థాయిని చేరుకుందని కేంద్ర, కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం సాయంత్రానికి ఢిల్లీలో ఏక్యూఐ 345 వద్ద నిలబడి ఉందని సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్ కాస్టింగ్ అండ్ రిసెర్చ్(సఫర్) వివరించింది.కాగా ఇలాంటి కాలుష్యం వల్ల ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదముందని హెచ్చరించింది కూడా. ఈ గాలిని ఏ మాత్రం పీల్చినా తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకుగురయ్యే అవకాశముంది. గత యేడాది ఇంతకన్నా తక్కువ రీడింగ్‌కే ప్రాణాపాయమున్నట్లు ప్రభుత్వాలు, కాలుష్య నియంత్రణ సంస్థలు హెచ్చరించాయి. అయినా అనారోగ్యాల సంఖ్య తక్కువ స్థాయి నమోదై అప్పట్లో ప్రభుత్వాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ ఈసారి అలా కాదు. టపాసుల వేడుక ఎలాంటి ప్రమాదం తెచ్చిపడుతుందోననే భయంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా జోక్యం చేసుకొంది. గ్రీన్ దీపావళి కోసం చేయదగిన అన్ని సలహాలను, సూచనలనూ ఇచ్చింది. అయినా కాలుష్యం ఏ మాత్రమూ తగ్గలేదు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో సుప్రీంకోర్టు తీర్పు విషయంలో పర్యావరణ ప్రేమికులు కాస్త తత్తర పడ్డారు. కారణం ఢిల్లీవాసులకు టపాసులు కాల్చుకోడానికి మాత్రమే అనుమతినిచ్చింది. పెరిగే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న ఏ ప్రక్షాళన ప్రక్రియ ఢిల్లీ వాసులకు ఊరట కలిగించలేకపోయింది. దీపావళిని కేవలం బాణసంచా కాల్చుకోడానికే పరిమితం చేయరాదని అక్కడి ప్రభుత్వాలు ఎవరున్నా ఘోషిస్తుంటాయి. టపాసుల మీద గత ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు సడలించి గ్రీన్ కాకర్స్‌ను అనుమతించింది. గతంలోనూ ఇలాంటి సూచనలు సలహాలు ఉన్నప్పటికి ప్రజలు వాటిని పాటించలేకపోయారు. ప్రభుత్వం చతికిలపడిపోయింది. గాలి నాణ్య తను తగ్గించి, వాయుకాలుష్యం పెరిగే విషయంలో గతంలో ఎన్నడూ ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలు కానీ కార్య క్రమాలు కానీ పూర్తిగా అమల్లోకి రాలేదు. దాంతో ఢిల్లీకి కాలుష్య బాధలు పెరిగిపోయాయి. దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోర్టులు కూడా ఆరోగ్యంగా జీవించే హక్కు మాటున టపాసులకు అనుమతినివ్వడం మంచిదే. అయి నప్పటికీ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అయింది.తమ అనుభవంలోకి వచ్చేసరికి న్యాయకోవిదులకు సైతం కళ్లు తెలవేసే ప్రమాదం ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ,ప్రజా రోగ్యం ఈ రెండూ ఏ సమాజానికైనా ముఖ్యమే. ఈ నేపథ్యంలోనే ఈయేడాది అక్టోబరు 15న సుప్రీంకోర్టు తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'ను కాల్చుకో వచ్చని ఆదేశించింది. సాధారణ టపాసులతో పోలిస్తే గ్రీన్ క్రాకర్స్ 30 శాతం నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీ రింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసింది. వీటిలో అల్యూమినియం, బేరియం వంటి హానికర రసాయనాలు అతి తక్కువగా ఉంటాయి. కనుక ఢిల్లీ కాలుష్యానికి అడ్డుకట్ట వేయగలవని అందరూ భావించారు. ఇదే నమ్మకం తో అధికారుల అంచనాలతో ధర్మాసనం 'గ్రీన్ క్రాకర్స్'ను అనుమతించింది. హానికర రసాయనాలు తక్కువగా ఉండే గ్రీన్ క్రాకర్స్‌ను సుప్రీంకోర్టు అనుమతించి ఉండకపోతే సోమవారం నాటి రాత్రి బాణాసంచా పేలుళ్ల ప్రభావంతో ఎంతమంది ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యే వారో తలచుకుంటేనే ఆందోళన వ్యక్తమవుతోంది. టపాసుల కాల్చేందుకు నిర్దిష్ట సమయాలను కూడా సుప్రీంకోర్టు నిర్దేశించింది. సాధారణ అపాయకర క్రాకర్స్ స్థానే తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే 'గ్రీన్ క్రాకర్స్'నే వాడాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలయ్యే విషయంలో ప్రభుత్వ శాఖల వైఫ ల్యం ఉండటం వల్లనే పూర్తిస్థాయి ఫలితం దక్కలేదన్నది విమర్శ. తమ చుట్టూ ముంచుకొచ్చే కాలుష్య పొగలను తట్టుకునేందుకైనా ఢిల్లీ ప్రజలు గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించి ఉండాల్సిందే. వారే సహకరించకపోతే ఏ రీతిన ఢిల్లీ వాసులు కాలుష్య రహిత జీవనం సాగించగలరో ఆలోచించుకోవాలి. ఢిల్లీకి దరిదాపుల్లో ఉన్న పొరుగు రాష్ట్రాలలో పంట వ్యర్థాలను తగులబెట్టే అలవాటే ఆ ప్రాంతాన్ని కాలుష్యంతో ముంచెత్తుతోంది. ప్రస్తుతం పంట వ్యర్థాలను తగులబెట్టే సమయం కూడా కాదు. దీపావళి బాణసంచాపై నిషేధాలున్నా లేకున్నా ఢిల్లీలో కాలుష్యం బాగా పెరిగిపోయింది. పట్టపగలు కూడా ఇల్లు విడిచి బయటకు రాలేని పరిస్థితికి గాలి నాణ్యత దిగజారిపోయింది. తాజాగా ఢిల్లీలో కాలుష్యస్థాయి ఎక్యూఐ 979ఉంది. కోల్‌కత్తాలో కూడా కాలుష్య సూచిక ఎక్యూఐ 350 ఉంది. కాలుష్యం తగ్గించడానికి ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపశమనం లభించలేదంటే ఏం చేయాలో అంతర్జాతీయ నిపుణుల సహాయం తీసుకోవాల్సిందే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్‌వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడి కంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



### మావోయిస్టు అగ్రనేతల కొత్త మార్గం

ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతలు అడవులను వీడి సాధారణ జనజీవన స్రవంతిలోకి అడుగుపెడుతున్నారు.ఏళ్లతరబడి ఆయుధ పోరాటం, రహస్య జీవనం, పోలీసు ఎదుర్కొళ్లతో గడిపినవారు ఇప్పుడు శాంతియుత మార్గంలో ప్రజలతో కలిసిపోవాలని నిర్ణయించుకోవడం ఒక సానుకూల పరిణామం. ఇది ప్రభుత్వం చేపడుతున్న పునరావాస విధానాలు, సంభాషణ ప్రయత్నాల ఫలితమని చెప్పవచ్చు. గతంలో ఆలోచనా వాదాల కోసం అడవుల్లోకి వెళ్లిన వీరు, ఇప్పుడు ఆ ఆలోచనలను ప్రజా ప్రగతికిఉపయోగించాలనే దిశగా మారుతున్నారు. విద్య, ఉపాధి, కుటుంబ జీవితం పట్ల ఆకర్షితులవడం, తమ పిల్లల భవిష్యత్తు కోసం శాంతి మార్గం ఎంచుకోవడం కూడా ప్రధాన కారణాలు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### శిథిలావస్థకు చేరువలో విద్యా కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక మండల విద్యావనుల కేంద్రంలలో పై భాగములు పెచ్చులుఊడి సలాకులు సైతంబహిర్గతం కావడం వల్ల నిత్యం మండల విద్యావనాల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. వివిధ మండలంలో అనేక ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### కాలుష్యానికి కారణాలు వెతకాలి

దేశంలో జరుగుతున్న వాయు, ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశ రాజధాని ఢిల్లీలో వాయు శబ్ద కాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతో పాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు శబ్ద,జల,కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

ఇప్పుడు మన జీవితంలో ప్రతి పని ఆన్‌లైన్ ద్వారా జరుగుతోంది. డబ్బుబదిలీ,షాపింగ్,బిల్లులచెల్లింపు, సామాజిక మాధ్యమాల వాడకం. ఈఅవకాశాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు మన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం,పాస్‌వర్డ్,ఓటీపీలు తెలుసుకొని మోసాలు చేస్తారు. వీరు ఫిషింగ్ లింకులు, ఫేక్ కాల్స్, సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వంటి మార్గాల ద్వారా మనల్ని మోసం చేస్తారు. ప్రజలు జాగ్రత్తగా ఉండడం అత్యవసరం. ఎవరైనా బ్యాంక్ నుండి కాల్ చేశామని చెప్పి ఓటీపీ అడిగితే ఇవ్వకూడదు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు. పాస్‌వర్డ్‌లు తరచూ మార్చడం, భద్రమైన వెబ్‌సైట్లు మాత్రమే వాడడం మంచిది. ప్రభుత్వం, పోలీసులు కూడా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ సైబర్ భద్రతపై చైతన్యంగా ఉండాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### భద్రతా వ్యవస్థల వైఫల్యం

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా బస్సుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. రోడ్డు ప్రయాణాల్లో అత్యంత సురక్షితంగా భావించిన బస్సు ప్రయాణం, క్షణాల్లోనే మృత్యుశాలగా మారిపోవడం మన భద్రతా వ్యవస్థల వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోంది. సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం, లాభదాహంతో చేసిన అనధికార మార్పులు, ఇవన్నీ కలసి ప్రాణాంతక దుర్ఘటనలకు దారితీస్తున్నాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన ఘోరఅగ్నిప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అక్టోబర్ 2025లో జరిగిన ఈ దుర్ఘటనలో 21మంది సజీవదహనమయ్యారు. దర్యాప్తులో తేలిన వివరాలు మరింత భయానకంగా ఉన్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పరీక్ష విధానాల్లో లోపాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత విప్లవాత్మకమైన మార్పు, తరతరాలుగా ఉన్న నల్లబల్లశుద్ధ ముక్కకు బదులుగా అండ్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం, వాటికి ఇరువైపులా గ్రీన్‌బోర్డులు ప్రొవైడ్ చేయడం,ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తూ అవసరమైన విద్యార్థులకు ట్యాబ్స్ డిక్షనరీస్ ప్రొవైడ్ చేస్తూ పాఠాలు చెప్పించడం. అయితే పాఠ్య పుస్తకాలు పరీక్ష విధానాల్లో ఇంకా లోపాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్, చైనాల మైత్రి ప్రపంచాభివృద్ధి కోసమే

*25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖోభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం, బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీకరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి. జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటు శాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది.*



రావులపాటి సీతారాం రావు

భారత్, చైనాల మైత్రి మీద ప్రపంచ శాంతి ఆధారపడి ఉందని ఒక విజ్ఞుడు అన్న మాటల్లోని నిజం తరచి తరచి చూడాల్సిన అవసరం లేదు. కొన్ని దశాబ్దాల కిందట రష్యా, అమెరికాల వైఖరిని అనుసరించే దేశాల్లో శాంతి, సుస్థిరత భాసిల్లుతుందని అనేవారు. ఆ చైనా, భారత్‌లు ఆ స్థాయిలో ఇప్పుడు నాయకత్వ దశకు చేరుకున్నాయన్న ఆలోచనను కొట్టిపడేయొద్దు. ఇప్పటికి చైనా భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి డెబ్బైఏడేళ్లు నిండాయి. 1950 సంవత్సరం నుంచి ఏర్పడిన ఈ సంబంధం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. భాయీ-భాయీగా మెలగాలనుకున్న ఈ దేశాల నాయకులు విడిపోతూ, కలుస్తూనే ఉన్నారు. ఘర్షణలు పడ్డారు. అభివృద్ధిలో పోటీపడ్డారు. దౌత్య సంబంధాలు పూర్తిగా సత్సంబంధాల దిశగా అడుగులు వేయకపోయినా తొందరపడి తెగతెంపులు చేసుకోలేదు. అవసరాన్ని బట్టి ఒకరు కోపాన్ని ప్రదర్శిస్తే మరొకరు తగ్గే విధంగా ప్రవర్తించారు. కుటుంబంలోని సోదరుల మాదిరే నడుచుకున్నారు. అంతమాత్రాన చైనా,భారత్ అక్కరకు వస్తుందని గట్టిగా ఎవరూ చెప్పలేరు. చైనా కోసం భారత్ ఇతర దేశాలతో స్నేహం తెంపుకోదు. చైనాను కాదని ఇతర దేశాలను దగ్గరకు తీయదు. దౌత్య సంబంధాలు నిర్వచించటం కష్టం. ఒక త్రాసులో దేశాల విలువలను తూచేందుకు తూనిక రాళ్లను ఎవరూ కనిపెట్టలేదు. 'వరల్డ్ ఈజ్ స్మాల్' అన్న నానుడి ఊరికనే ప్రాచుర్యం పొందలేదు. చిన్న దేశాన్ని పెద్ద దేశం పక్కన పడేసి పెద్ద దేశానికే పెద్దపీట వేసే స్థితిలో అంతర్జాతీయ వ్యవహారాలు లేవు. ఎవరి దారి వారిదే కానీ అంత మాత్రాన వారి దారులు కలవవని ఎవరూ బల్లగుద్ది చెప్పలేరు. ఈ మధ్య కాలంలో చైనా ప్రసిడెంట్ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ( 2014-2024) 18 సార్లు కలిశారు. 2014 సంవత్సరాన్ని చైనా, ఇండియా ఫ్రెండ్‌షిప్ సంవత్సరంగా ప్రకటించారు. అందుకనే జిన్‌పింగ్ అధికారికంగా భారత్‌లోని అహమ్మదాబాద్‌ను అంటే ప్రధాని స్వంత రాష్ట్రాన్ని సందర్శించి మరింత దగ్గరగా స్నేహసంబంధాలను పెంపొందించుకుంటామని ప్రకటించారు. మోడీ కూడా 2015లో చైనాను మొదటి సారిగా జిన్‌పింగ్ సొంత రాష్ట్రంలోనే చైనా పర్యటన మొదలు పెట్టారు. ఇన్నిసార్లు కలిసినా, ఇద్దరు నాయకులు 2024లో 16వ బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కజాన్‌లో ప్రత్యేకంగా విడిగా కలుసుకొని ఇరు దేశాల స్నేహసంబంధాలను మరింత దృఢతరం చేసుకోవాలని మాట్లాడుకున్నారు. ఇన్నిసార్లు కలుసుకొని మాట్లాడుకున్నంత మాత్రాన, విభేదాలు తొలిగిపోతాయని, విద్వేషాలు రగులుకోవని భావించటం పొరపాటే. కానీ ఇలా కలుసుకోవటం ఒకరినొకరు అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడం సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు విద్వేషాలను తొలగించుకొనేందుకే! ఇది తెలుసుకోవాల్సిన అవసరం పాకిస్థాన్, అమెరికా లాంటి దేశాలకు ఉన్నది. జాగ్రత్తపడే



దేశాలు ఈ దేశాల వైఖరిని చూసి వాస్తవికతను దౌత్యపరంగా అర్థం చేసుకొని మార్పులూ, చేర్పులకు చోటిచ్చే ప్రయత్నం చేయొచ్చు. ఈ సందర్భంగా యు.ఎన్.ఓ పాత్ర గమనార్హం. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ఏర్పడి 80 సంవత్సరాలయింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో యావత్తు ప్రపంచానికి సంభవించిన నష్టాలను అధిగమించి, ఫాసిస్ట్ చర్యలకు చరమగీతం పాడేందుకు ఏర్పడ్డ వ్యవస్థ ముఖ్యోద్దేశం ప్రపంచ శాంతితోపాటు అభివృద్ధిని సాధించడం. ఆ లక్ష్యంతో ఏర్పడ్డ ఈ సంస్థ మీద ఎన్నో ఆశలున్నాయి. కొన్నిసార్లు ఆ ఆశలు అడియాసలైనా దేశాల మధ్య ఏర్పడ ఘర్షణలను యుద్ధాలను నివారించడానికి, నిర్మూలించడానికి మధ్యవర్తిత్వం వహించే దిశగా చాలాసార్లు విజయాన్ని తాత్కాలికంగా అయినా సాధించగలిగింది. ఈ మధ్యకాలంలో అమెరికా ఐ.ఎమ్.ఎఫ్ లాంటి అనుబంధ వ్యవస్థలు బలహీనపడ్తున్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశాలు వీటో ఆయుధాన్ని అడ్డగోలుగా వాడుతూ అసలుకేమోసాన్ని తలపెట్టడం యు.ఎన్.ఓను దెబ్బతీస్తున్నది. అగ్రదేశాలు యు.యన్.ఓను బలహీనపర్చటాన్ని వ్యతిరేకించి గట్టి చర్యలు తలపెట్టకపోతే ప్రపంచ శాంతి అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమవుతాయి. ఏకపక్షవాదం (యూనిలేటరలిజం) నుంచి (మల్టీ లేటరలిజం) బహుపక్షవాదం దిశగా అందుకే అడుగులు పడుతున్నాయి. కొందరు సభ్యులకు విటో పవర్, మారిన పరిస్థితుల్లో ధారాదత్తం చేయడం ఎంత మాత్రం సమంజసంగా లేదు. సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యత్వం విషయంలో సమగ్ర మార్పులు అవసరమనిపిస్తుంది. అన్ని దేశాలు సమానం అన్న సిద్ధాంత ప్రాతిపదిక మీద సెక్యూరిటీ కౌన్సిల్ విధానపర నిర్ణయాలను దృష్టిలో ఉంచుకొని శాంతి అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోవాలి. అగ్రదేశాల నాయకత్వం, యు.ఎన్.ఓ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిర్వీర్యం చేయకూడదు. ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య ఘర్షణలూ, యుద్ధాల విషయాలలో నిర్ణయాలు పక్షపాతరహితంగా ఉండటం లేదన్న విమర్శ వినపడుతున్నది. కంటితుడుపు చర్యలతో యుయన్‌ఓ లక్ష్యాలు నెరవేరవు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- పాలస్తీనా, పాకిస్థాన్- అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్- ఇండియాల మధ్య సరిహద్దు తగాదాలతో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కాశ్మీర్ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయలేకపోతున్నది. పహల్గాం సంఘటన తర్వాత తీసుకున్నచర్యలు తీవ్రంగాలేవు. ముఖ్యంగా టెర్రరిజం అణచివేత విధానంలో స్పష్టతను దేశాలకు ఇవ్వలేకపోతున్నది. చైనా, భారత్ దేశాలు ప్రస్తుత పరిస్థితులలో బహుళపక్ష వాదంతో శాంతి, అభివృద్ధి సాధించడం కోసం ముందడుగు వేయాలి. 25వ యస్.సి.ఓ (సింఘై కోపరేషన్ ఆర్గనైజేషన్) టిన్‌జిన్‌లో జిన్‌పింగ్ మోడీ సమావేశం గ్లోబల్ శాంతిస్థాపనకు, బహుముఖోభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ సమ్మిట్‌లో గ్లోబల్ గవర్నన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ) ప్రత్యేకస్థానం వహిస్తుంది. జిన్‌పింగ్ ప్రతిపాదించిన అయిదు సూత్రాలు మార్గదర్శకంగా ఉన్నాయి. సార్వభౌమాధికార సమానత్వం, ఇంటర్నేషనల్ రూల్ ఆఫ్ లా పాటించడం,బహుళపక్ష వాదం, ప్రజలను కేంద్రీ కరించే ఏ విధానమైనా,నిజమైన ఫలితాలు రాబట్టాలి.జిజిఐ ప్రజల బాగుకోసం జిన్‌పింగ్ ప్రతిపాదించడం హర్షణీయం. మోడీ బలపర్చటం ఈ ప్రతిపాదనలకు మరింత ఊతానిచ్చింది. యస్.సి.ఓ, బ్రిక్స్ కీలక సభ్యులుగా చైనా, భారత్ గ్లోబల్ గవర్నెన్స్ కోసం శ్రమించాలి. అంతేగాదు అన్ని ప్రతిపాదనలు దేశాల స్థాయిలో ఆలోచించేలా చేయగలుగుతే భారత్, చైనా ఇతర దేశాల అభివృద్ధితోపాటుశాంతి స్థాపనకు కృషి చేసినవారవుతారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇతోధిక ప్రోత్సాహం అందించాలి. ప్రపంచపాలన సరైన దిశలో నడిచే విధంగా ఈ రెండు దేశాలు మరింత కృషి చేస్తే ప్రపంచశాంతికి అభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుంది. •

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూవుంటే కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసిన ఏదో ఒక మూలన మహిళలపై, అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకు కడుతూ ఉంటాయి. దర్శనం ఇస్తూ ఉంటాయి. మన జాతిపిత, అహింసవాది గాంధీ మహాత్ముడు సెలవిచ్చినట్లుగా అర్ధరాత్రి మహిళలు ఒంటరిగా స్వేచ్ఛగా తిరుగాడినప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యంలభించినట్లు. అయితే ఎందరో మన స్వాతంత్ర్య సమరయోధులు తమ తమ ప్రాణత్యాగాలతో, ఎనలేని దేశభక్తితో మనకు బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుంచి బంధవిముక్తులు గావించి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించేటట్లు చేసి నేటికి దాదాపు 78 వసంతాలు కావస్తున్నప్పటికీ ముఖ్యంగా ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం, ఆందోళనకరమైన విషయం. కేంద్ర ప్రభుత్వం వారు మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాల వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండటం ముఖ్యంగా ఆడపిల్లలు గల ప్రతి ఒక్క తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీస్, న్యాయవ్యవస్థ వారు మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు,దౌర్జన్యలకు అడ్డుకట్ట వేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న




మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏది ఏమైన కేవలం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, పోలీసుశాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవహక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతిఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలోతమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేగాకుండా గ్రామ, గ్రామాన, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైన అడ్డుకట్ట వేయవచ్చు. ఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ చేకూరి,వారిలో నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలని యావత్తు భారత దేశ ప్రజానీకం మనసా,వాచ కర్మణా కోరుకుందాం. అలాగే యావత్తు మహిళలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్య సాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణీ, వీరనారి అయిన ఝున్సీలక్ష్మీ బాయ్‌లా ముందుకు దూసుకెళ్లి ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణ అకృత్యాలను పూర్తి స్థాయిలో నియంత్రించేలా,రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై,పోలీసు,న్యాయ వ్యవస్థపై రాష్ట్ర మహిళా లోకం యావత్తు ఒకే త్రాటిపై నిలిచి చాలా తీవ్రస్థాయిలో వారిపై ఒత్తిడి తీసుకువచ్చి తమ హక్కులను కాపాడుకోవాలి.వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. జయ జయహో మహిళాలోకం, వారి హక్కులు మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి. వారు తమ ఉనికిని చాలా గొప్పగా చాటాలి! •

# ఉద్యోగ కల్పనతోనే ఆర్థిక వృద్ధి సాధ్యం!



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అధికారం చేపట్టక ముందు ఎన్నికల ప్రచారంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ప్రధానిగా మోడీ గద్దెనెక్కినారు. ఇప్పుడు 11 ఏళ్ల తర్వాత నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టి జాతీయ కార్మిక ఉద్యోగ విధానం శ్రమశక్తి నీతి 2025 పథకం ముసాయిదాయను రూపొందించడానికి నిర్ణయించాలంటే అధికారంలో ఉన్న ఈ 11 సంవత్సరాలు నిరుద్యోగం గురించి పట్టించుకోలేదా ?నేపాల్‌లో యువత తిరుగుబాటును చూసి నిరుద్యోగ సమస్య గుర్తొచ్చిందా? 2014లో నిరుద్యోగ రేటు 4.7 శాతంకాగా నేడు 6.1 శాతానికి పెరిగింది. 2014లో 89 మంది మాత్రమే ఉన్న డాలర్ బిలియనీయర్లు 2025 నాటికి 358 మంది మనదేశంలో పెరిగారు. ఈ బడా కార్పొరేట్లు ఉద్యోగాలు కల్పించలేదా? ఉద్యోగాలు కల్పించకనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎలామారింది. జిడిపి పరంగానా ? ఈ సంపద బిలియనీర్ల చేతుల్లో మాత్రమే ఉన్నదా? అంటే సంపద కేంద్రీకరణ జరిగిందా? పేద మధ్యతరగతి ప్రజలకు ఈ పెరిగిన జీడీపీ అందక ఉద్యోగాలు లేక కడు పేదరికంలో ఉన్నారు. బడా పారిశ్రామిక సంస్థలకు కారు చౌకగా ప్రకృతి వనరులను ధారదత్తం చేస్తున్నది ఎందుకు? వారికి రుణమాఫీలు, రాయితీలు ఇచ్చి ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచి పేదరికం నిరుద్యోగం పెరిగే విధంగా చేస్తున్న మన పాలకులకు అప్పుడప్పుడు నిరుద్యోగం గుర్తొస్తుంది. నూతన ఆర్థిక విధానాలు చేపట్టిన తర్వాత అభివృద్ధి పేరు తో మన ప్రభుత్వాలు అధికారికంగా ప్రజల భూములను కార్పొరేట్లకు అప్పగించడం జరుగుతున్నది. పరిశ్రమలు పెడితే స్థానికులకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ప్రజలను మభ్యపెడుతూ వేలకువేల ఎకరాలు కార్పొరేట్లకు అప్పగించడం పరిపాటిగా మారింది. మన ప్రధానమంత్రులు ముఖ్యమంత్రులు పేర్లకన్నా మన కార్పొరేట్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ల వల్ల ఎన్నిఉద్యోగాలు వచ్చాయోగాని ఎన్ని లక్షల ఎకరాల భూములను తీరాలను సముద్రాలను చివరకు ఆకాశాన్ని కూడా వారికి ఏ మేరకు అప్పగించారు ప్రజలకు తెలుసు. పరిశ్రమల పేరిటకార్పొరేట్లకు అప్పగించిన భూములతోనే ఉపాధి కల్పన జరిగిఉంటే ఈ దేశంలో నిరుద్యోగం సమస్య ఉండేది కాదు. మనదేశంలో జిడిపి పెరుగుతున్నది బిలియనీర్లు పెరుగుతున్నారు. బిలియనీర్ల పెరుగుదలకు జిడిపి పెరుగుదలకు సంబంధం ఉంటుందేగాని నిరుద్యోగ నిర్మూలనకు సంబంధంలేదని మన పాలకులకు తెలియదా?మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి( జిడిపి)



పెరుగుదల అందరినీ కలుపుకొని పోయేవిధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగా ఉన్నారని అందరికీ తెలిసిన మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగ కల్పన గాని ప్రజల ఆదాయాలు పెరగడంగాని ప్రజా శ్రేయస్సు పెంపొందించడంగాని నామ మాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే.1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జీడీపీ రేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది.సంఘటిత రంగంలో అనగా ప్రభుత్వప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది 1980లో 14 శాతం జీడీపీ పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జీడీపీ పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది.2000-2010 మధ్యకాలంలో ఒక శాతం జీడీపీ పెరుగుదల రేటుకు 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాలు పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టిపెరుగుదల రేటు ప్రజా శ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్బిఐ ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. భారత్‌ను బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఓపెన్ ఎకానమీగా విదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరిచారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ సి రంగరాజన్ దేశంలో జరుగుతున్న జీడీపీ వృద్ధి రేటును లోతుగా విస్తృతంగా తర్కించి ఏడాదికి 6.5 శాతంగా ఉన్నదని నిర్ణయానికి వచ్చినారు. ఈ వృద్ధిరేటు సహితికంగా అధిక స్థాయిలో ఉన్నదని రంగరాజన్ చెప్పుతూనే ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఈవృద్ధి రేటు సరిపోదని ఇంకా వృద్ధిరేటు అధికంగా జరగాలని భావించినారు.ఈ వృద్ధిరేటు వలన మన దేశం దిగువ మధ్యతరగతి ఆదాయ ఆర్థిక వ్యవస్థగానే ఉందనే తెలుస్తున్నది. ఇలా ఆర్థిక శాస్త్రవేత్తలు పాలకులు నిరుద్యోగ పెరుగుదల రేటును పరిగణలోకి తీసుకోకుండా వృద్ధి రేటును మాత్రమే దేశాభివృద్ధి సూచికగా పరిగణిస్తున్నారు. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పదిమందిలోఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15-19 వయసు వాళ్లలో 67.21 శాతం 20-24 సంవత్సరాల వారిలో 46.28 శాతం 25-29 వయసు వాళ్లలో 13.24 నిరుద్యోగులు ఉన్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది అనేది తెలిసిందే.జనాభాలో యువత శాతం పెరగడంయువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేదివారే.అటువంటిది వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? 2010-2020 మధ్యకాలంలో ఉద్యోగావకాశాలు ఇంకా తగ్గిపోయాయి.మూలధన సాంద్రత పద్ధతుల ద్వారా ఉత్పత్తులు గణనీయంగా పెరిగి తద్వారా జీడీపీ గణనీయంగా పెరుగుతుంది.ఉపాధిఅవకాశాలుమాత్రం పెరగడంలేదనేది అక్షరసత్యం.యువతను ఉత్పత్తి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకొని తద్వారావారికి ఉపాధి కల్పించి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలి.ఆదిశగా జాతీయ కార్మిక ఉద్యోగవిధానం పథకం రూపొందించుకోవాలి. •

# కలెక్టర్ నివాసంలో దీపావళి సంబరాలు



**ఒంగోలు, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నివాసంలో సోమవారం దీపావళి సంబరాలు జరిగాయి. జిల్లా కలెక్టర్ రాజాబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి క్రాకర్స్ పేల్చి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజ నిర్మాణంలో పోలీసుల త్యాగాలు మరువలేనివి

## - అమరవీరుల దినోత్సవ ప్రదర్శనలో ఎమ్మెల్యే కందుల





**మార్కాపురం,అక్టోబర్ 21,ప్రభాతవార్త**
సమాజంలో అనుక్షణం ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతలను కాపాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్ట లేనివని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం సీఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అకుంఠిత దీక్షతో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని అన్నారు.పోలీసు వ్యవస్థ లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని, అటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరి రక్షకులుగా ఉన్న పోలీసులు త్యాగనిరతిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొనియాడారు.సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ ప్రభుత్వ విభాగంలో ఇతర శాఖల ఉద్యగులకు భిన్నమైన శాఖ పోలీస్ విభాగమని అన్నారు.నిత్యం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ చేస్తూ ప్రజలకు రక్షణ కవచంలా పని చేస్తున్న పోలీసుల సేవలు అద్భుతమన్నారు. డీఎస్పీ డాక్టర్ యు.నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ భద్రతలో మిలటరీ వ్యవస్థ ఎలా సేవలు అందిస్తోందో, అలాగే అంతర్గత భద్రతను కాపాడడంలో పోలీసు శాఖ కూడా నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు.తమ శాఖకు ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదని డీఎస్పీ డాక్టర్ యు నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీఐ పందరబోయిన సుబ్బారావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని అక్టోబర్ 21 వ తేది జరుపుకోవడం అనవాయితని అన్నారు. సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహ శక్తుల చేతిలో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా పరిత్యజించిన పోలీసు అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని అన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన అద్దంకి సాల్మన్, ఎస్ కె మహమ్మద్, సివి రత్నం, కెపి ప్రశాంత్ రావు, ఎమ్.ఆంజనేయులు,నీలా శంకర్, ఇ.పవన్ కుమార్ ల చిత్ర పాటలకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఎస్పీ డాక్టర్ నాగరాజు, సీఐ సుబ్బారావు లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తొలుత అమర వీరుల దినోత్సవ ర్యాలీని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, పట్టణ, రూరల్ ఎస్సైలు ఎం. సైదా బాబు, ఎమ్. అంకమ్మ రావు మరియు పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్థాగత సైన్యం.. పవన్ కీలక నిర్ణయం..!

**ఒంగోలు, ప్రభాతవార్త**
పార్టీకైనా నాయకులతో పాటు సంస్థాగతంగా ఉండే నేతలే కీలకం. పార్టీ జెండా పట్టాలన్నా, పార్టీ తరుపున బలోపేతం చేయాలన్నా సంస్థాగతం ఉన్న బలం కీలకం. ఈ విషయంలో ఇతర పార్టీలకు భిన్నంగా టీడీపీకి బలమైన సంస్థాగత సైన్యం ఉంది. పార్టీ అనేక సందర్భాల్లో హెచ్చుపల్లలు చవిచూసింది. రాష్ట్ర విభజనకు ముందు వైఎస్సార్‌దాటికి ఆ తరువాత రాష్ట్ర విభజన సమయంలోనూ పార్టీకి పెద్ద ఎత్తున పరీక్షలు ఎదురయ్యాయి. అలాంటి సమయంలో సంస్థాగతంగా గ్రామగ్రామాన విస్తరించిన టీడీపీ నాయకులు బలంగా నిలిచారు. పార్టీని కాపాడుకున్నారు. ఇక వైసీపీ హయాంలోనూ పార్టీ ఉంటుందా ఊడుతుందా అన్న చర్చ వచ్చినప్పుడు కూడా సంస్థాగత నాయకత్వం బలంగా నిలబడింది. 2024లో టీడీపీకి కలిసివచ్చింది. కూటమిగా ఏర్పడి ప్రభుత్వంలోకి రావడానికి సంస్థాగతంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు చాలా వరకు మేలు చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. అదే సమయంలో పార్టీ పుంజుకునేందుకు కూడా వీరు దోహదపడ్డారు. ఇక వైసీపీకి కూడా ఇలానే సంస్థాగతంగా నాయకులు, కార్యకర్తలు ఉన్నా వారిని అధిష్టానం ఏమరుపాటుకు గురి చేసింది. దీంతో మైనస్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు జనసేన పార్టీ కూడా సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఈ నెల చివరి వారం లేదా వచ్చే నెల నుంచి జనసేన పుంచుకునేందుకు అవసరమైన సంస్థాగత పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టనున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. నిజానికి పార్టీ ఏర్పడి పది సంవత్సరాలు అయినా గ్రామంలో జెండా పట్టుకునే వారు ఎక్కువగా లేరన్నది వాస్తవం. ఓ పక్క వపన్ కళ్యాణ్ అభిమానులు తప్ప పార్టీ పరంగా, రాజకీయంగా జెండా పట్టుకునే వారు, బలమైన వాయిస్ వినిపించే వారు అధికంగా లేరు. ఇప్పటికప్పుడు పార్టీకి ఇది ఇబ్బంది కాకపోవచ్చు కాని భవిష్యత్తులో వచ్చే ఎన్నికల నాటికి ప్లస్‌లతో పాటు మైనస్‌లు కూడా చేరతాయి. అప్పుడు పార్టీని నిలబెట్టాలంటే ఖచ్చితంగా సంస్థాగతంగా ఉన్న నాయకుల అవసరం ఎంతైనా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని కొన్నాళ్లుగా నాయకులను డెవలప్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సంస్థాగతంగా పార్టీని డెవలప్ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం సంతోషించాల్సిన విషయం అని నాయకులు చెప్పున్నారు. తద్వారా పార్టీ పుంజుకుంటుందని చెప్పున్నారు.



మాజీ మంత్రి శ్రీ శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా దీపావళి సంబరాలు



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా దీపావళి సంబరాలు

ప్రకాశం వార్త
తెలుగు జాతీయ దినపత్రిక



# శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా దంపతులు ప్రత్యేక పూజలు





**చీమకుర్తి,అక్టోబర్ 21,ప్రభాతవార్త**
కార్తీక మాస ప్రారంభం సందర్భముగా శ్రీ పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి ఆలయం ఆకాశ దీపం వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ మంత్రి శ్రీ శిద్దా రాఘవ రావు దంపతులు క్షేత్రంలో కొలువైవున్న దేవతలకు విశేష పూజలు నిర్వహించి కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా సోమవారం రాత్రి జరిగిన ఆకాశ దీపం వేడుకలలో పాల్గొని శ్రీ నగరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వాస్తవ స్ఫూర్తితో వినియోగించాలి



**ఒంగోలు, ప్రభాతవార్త**
ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆ పథక అమలు వాస్తవ స్ఫూర్తితో వినియోగించాలని జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. మంగళవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలోని ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ ప్లాన్ సమావేశం 2025 - 26 జరిగింది. వివిధ శాఖలకు ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ నిధులను ప్రభుత్వం కేటాయించిన తీరు, జిల్లా స్థాయిలో ఆయా శాఖల వారీగా ఖర్చు పెట్టిన విధానాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.లక్ష్మీ నాయక్ ఈ సందర్భంగా కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కొన్ని శాఖలు లక్ష్యాలకు దూరంగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల అభివృద్ధి, వారి ఆవాస ప్రాంతాలలో మౌలిక సదుపాయల కల్పన, జీవనోపాధి మెరుగుపరచాలనే ఆశయంలో ప్రభుత్వం ఈనిధులను కేటాయిస్తుందని అన్నారు. అదే స్ఫూర్తితో ఆయా వర్గాలకు ప్రయోజనం కలిగేలా నిధులను ఖర్చు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే ఎంత మాత్రం సహించబోమని హెచ్చరించారు. ప్రతి 2నెలలకు ఇలాంటి సమావేశం నిర్వహిస్తానని, వచ్చే సమావేశం నాటికి నిధుల వినియోగంలో స్పష్టమైన మార్పు రావాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, వివిధ శాఖల, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి :**
భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులు, వర్షాలు కురుస్తాయని సమాచారం వచ్చినందున, జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న ఐదు మండలాల్లో ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. గంటకు50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రదేశాలను గుర్తించామన్నారు. అవసరమైన పక్షంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా, డివిజన్ , మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నామన్నారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ :**
భారీ వర్షాల హెచ్చరిక దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకాశం భవనంలో 1077 టోల్ ఫ్రీ నంబర్‌తో కమాండ్ కంట్రోల్ రూమును అధికారులు ఏర్పాటు చేశారు. 24 గంటలు పని చేసేలా ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూములో విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, పోలీసు, వైద్య, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖలకు చెందిన సిబ్బందికి విడతల వారీగా విధులు కేటాయించారు.

**పరిస్థితిపై మరింత పర్యవేక్షణ :**
భారీ వర్షాల దృష్ట్యా అవసరమైన సహాయక చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయమై జిల్లా స్థాయి అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలు చేపట్టడానికి అవసరమైన సామాగ్రి, రేషన్ సరుకులను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవాలని చెప్పారు.



# అమెరికా ఆదిపత్యాన్ని ప్రతిఘటిద్దాం

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి



**ముండ్లమూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం నుండి భారత వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను కాపాడుకోవాలని, సామ్రాజ్య వాద ఆదిపత్యాన్ని ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ట్రంప్ ప్రభుత్వం విధించిన టారిఫ్ టెర్రరిజంకు వ్యతిరేకంగా మంగళవారం మండలంలోని ఉల్లగల్లు, వేంపాడు, శంకరాపురం, మారెళ్ళ, జమ్మలమడక గ్రామాలలో అమెరికా అధ్యక్షుడి చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అమెరికా వాణిజ్య సుంకాల వల్ల దేశానికి జరిగే నష్టంపై ప్రజలకు వివరించారు. అమెరికాలో నూటికి నాలుగు శాతం మాత్రమే వ్యవసాయ రంగంలో ఉన్నారని అన్నారు. మన దేశంలో 65 కోట్ల మందికి పైగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ చాలా నామమాత్రమని అన్నారు. మన దేశంలో ఎకరం రెండు ఎకరాలు ఉన్న వాళ్లు కూడా వ్యవసాయం చేస్తారని, అమెరికాలో ఒక్కో రైతు వెయ్యి ఎకరాలకు పైగా వ్యవసాయం చేస్తారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు పంటా ఏడుకొండలు, బోడపాటి హనుమంతరావు, గంగినేని సత్యనారాయణ, రామిరెడ్డి, గండి వెంకటయ్య, గాలి వెంకటేశ్వర్లు, బి.రాజా రమేష్, గోగుల నారాయణ, జాలా రామాంజనేయులు, తుపాకుల కృష్ణ, హనుమంతరావు, నాగరాజు, బ్రహ్మం, అంకయ్య, రామారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద దీపావళి సంబరాలు



**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
సోమవారం జరిగిన దీపావళి పండుగ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ నరసరావుపేటలోని వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులు అందరూ కలిసి దీపావళి పండుగ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. దీపాలు వెలిగించి భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. చిచ్చుబుడ్లు, కాకరపువ్వొత్తులు కాల్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు. కుటుంబ సభ్యులు సంబరంగా గడిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి, దర్శి నియోజకవర్గ ప్రజలందరికి మేలు జరగాలని, దీపావళి వెలుగులు శాశ్వతం అవ్వాలని, ప్రజలకు ప్రతి రోజుపండుగ కావాలని దేవుడిని ప్రార్థించానని అన్నారు.

# ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి



**ముండ్లమూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా ప్రతి ఒక్క రైతు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ పంట నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదుకు ఆఖరి తేదీ ఈనెల 30వ తేదీ అని, రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలని కోరారు.ఏదైనా సమస్య ఉంటే రైతుసేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు తిప్పస్వామి, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక నిర్వహణ సక్రమంగా ఉండాలి



**తాళ్లూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త**
సంఘ సభ్యుల ఆర్థిక నిర్వహణ సక్రమంగా ఉండేందుకే మన డబ్బులు.. మన లెక్కలు యాప్ ను తీసుకువచ్చినట్లు ఐబీ ఏపీఎం డి. ఆదిశేషు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మన డబ్బులు.. మన లెక్కలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ లో సభ్యుల పొదుపు, అప్పులు చెల్లింపుల వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో సభ్యులు తెలుసుకోవచ్చన్నారు. యాప్ ప్రాముఖ్యత సంఘాల సభ్యులకు తెలియజేసేలా గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలన్నారు. వీఓఏలు అలసత్వం లేకుండా పనిచే యాలన్నారు. సంఘాల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీ ఎం దేవరాజు, సీసీ లు మోహన్, కోటేశ్వరరావు,మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత,వీఓఏలు పాల్గొన్నారు.

# ఎదురెదురు బైక్‌లు ఢీ.. వ్యక్తికి గాయాలు



**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
దర్శి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన దాసరి కొండయ్య, దాసరి యల్లమ్మ ఇరువురు రామచంద్రపురం నుంచి వాళ్ళ కొడుకుని దొనకొండ హాస్టల్లో చేర్పించడానికి బయలుదేరారు. రామచంద్రపురం వంతెన వద్ద ఎదురుగా వస్తున్న ఇంకో బైక్ వీరిని ఢీకొట్టడం జరిగింది. కొండయ్యకు చిన్నచిన్న గాయాలు, చెవిలో నుండి రక్త రావడంతో 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన అంబులెన్స్‌సిబ్బంది ఈఎంటీ ప్రసాద్,పైలెట్ నరేష్‌బాబు ప్రథమ చికిత్స చేసి దర్శి గవర్నమెంట్ హాస్పిటల్లో చేర్పించారు.

# దర్శిలో బూచేపల్లి నివాసం వద్ద దీపావళి సంబరాలు



**దర్శి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
దర్శిలోని పొదిలిరోడ్డులో ఉన్న దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి నివాసంలో దీపావళి పండుగ సందర్భంగా దీపావళి వేడుకల్లో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలలో పాల్గొని పండుగ సందర్భంగా దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచిందని, చెడును ప్రారదోలి మంచిని స్వీకరించాలని తెలుగు ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకునే తెలుగు సంప్రదాయాల్లో దీపావళి పండుగ ముఖ్యమైన పండుగని ప్రజలందరి సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.11.11.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయుడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం : తేది.11.11.2025, మ॥12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 11.11.2025, మ॥ 12.00 గం॥ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 11.11.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
| --- | --- | --- | --- |
| ఎస్ఎమ్ఇ బ్రాంచ్, ఒంగోలు<br>మెస్సర్స్ శివ స్టోన్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న 1. మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, 2. డైరెక్టర్ : శ్రీమతి మణికొండ సుధీర, 3. డైరెక్టర్ : శ్రీమతి మేదరమెట్ల సుజాత, 4. హామీదారు : శ్రీమతి మేదరమెట్ల పుష్పవతి, 5. హామీదారు : శ్రీమతి సింగవరపు పద్మావతి, 6. హామీదారు: శ్రీమతి చుండూరి అరుణ, 7. హామీదారు : శ్రీమతి కరుసాల సుశీల, 8. హామీదారు: శ్రీమతి మేదరమెట్ల వెంకట ప్రసాద్, 9. హామీదారు : శ్రీమతి మేదరమెట్ల వెంకటరావు<br>బకాయి మొత్తం : రూ.22,93,07,870.30 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | ఆస్తి-1: మేదరమెట్ల సుజాత గారికి చెందినది ; ఐటమ్ నెం.1: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4167/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం. 77/1ఎ1సి2 లోని ఎ.0.84 సెంట్లు, ఎస్.నెం.77/1ఎ2ఎ2 లోని ఎ.0.80 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.64 సెంట్లు. హద్దులు: డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.2: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2696/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1బి, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.77/2బి2ఎ లోని ఎ.0.13 సెంట్లు. హద్దులు: డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.3: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1696/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/2ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.77/2ఎ2 లోని ఎ.1.18 సెంట్లు, ఎస్.నెం.78/1ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.78/1ఎ1 లోని విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు. మొత్తం విస్తీర్ణం ఎ.1.28 సెంట్లు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 158.00 లక్షలు | రూ. 15.80 లక్షలు |
| గమనిక: పైన తెలిపిన ఐటమ్స్ 1 నుండి 3 మొత్తం విస్తీర్ణం ఎ.3.27 సెంట్లు. కానీ కన్వర్షన్ సమయంలో రెవెన్యూ అధికారులు ఎ.3.05 సెంట్లు భూమిని (రహదారి ప్రభావిత ప్రాంతాన్ని తీసివేసిన తరువాత) వ్యవసాయం నుండి వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చారు, మరియు ఆ సర్వే నెంబర్లు సబ్-డివైడెడ్ చేసి రీ- నెంబర్లు ఇచ్చారు, కన్వర్షన్ సర్టిఫికేట్ ప్రకారం తనఖాదారుల ఆస్తి ఎస్.నెం.77/1ఎ1సి2 లోని విస్తీర్ణం ఎ.0.84 సెంట్లు, ఎస్.నెం.77/1ఎ2ఎ2 లోని విస్తీర్ణం ఎ.0.80 సెంట్లు, ఎస్.నెం.77/2ఎ2 లోని విస్తీర్ణం ఎ.1.18 సెంట్లు, ఎస్.నెం.77/2బి2ఎ లోని విస్తీర్ణం ఎ.0.13 సెంట్లు మరియు ఎస్.నెం.78/1ఎ1 లోని విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.3.05 సెంట్లుగా కలదు. పైన తెలిపిన డాక్యుమెంట్ నెం.4167/1983 మరియు 1696/1983 ప్రకారం ఉన్న ఆస్తిలో, శ్రీమతి మేదరమెట్ల సుజాత గారు గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1ఎ. 77/2ఎ మరియు 78/1ఎ లోని 308 చ॥గు॥లు లేదా 0-06.36 సెంట్లు భూమిని రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9110/2011 ప్రకారం బాలినేని వెంకట్రావు గారికి విక్రయించినారు. కావున, దరఖాస్తుదారు ఇచ్చిన నోటరీ చేయబడిన అఫిడవిట్ ప్రకారం శ్రీమతి మేదరమెట్ల సుజాత గారు ఎ.2-98.64 సెంట్లు విస్తీర్ణం గల భూమిని మాత్రమే కలిగి ఉన్నారు. హద్దులు: డీడ్ ప్రకారం. | | | |
| | ఆస్తి-2: మేదరమెట్ల సుజాత, శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, శ్రీమతి మణికొండ సుధీర గార్లకు చెందినది: ఐటమ్ నెం.1: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4469/1984 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2ఎ లోని ఎ.0-19.1/2 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.2: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3976/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2ఎ2 లోని ఎ.1-29 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.3: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5677/1982 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్‌ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2బి లోని ఎ.0-75 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. గమనిక: మొత్తం ఆస్తి విస్తీర్ణం (ఐటమ్స్ 1,2 మరియు 3 కలిపి) ఎ.2.235 సెంట్లు. | రూ. 108.00 లక్షలు | రూ. 10.80 లక్షలు |

**ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.07.11.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 17-10-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# అభివృద్ధి, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి గొట్టిపాటి రవికుమార్

### - సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెం అతిథి గృహంలో విస్తృత సమీక్షా సమావేశం




**అద్దంకి రూరల్ , అక్టోబరు 21, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెం అతిథి గృహంలో సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు మండలంలోని అన్నీ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సొసైటీ అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, సంబంధిత శాఖల అధికారులతో విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. తరువాత పార్టీ శ్రేణులతో చర్చిస్తూ, మండలంలోని పార్టీ కార్యకలాపాల పురోగతి, గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులపై సమీక్ష జరిపారు. పార్టీ శ్రేణులు ప్రజలతో అనుసంధానం పెంచి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. తదనంతరం మండలంలోని వ్యవసాయ సహకార సొసైటీ అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులతో రైతు సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. రాబోయే పంట సీజన్ దృష్ట్యా ఎరువులు, విత్తనాల సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రైతులకు అవసరమైన ఇన్‌పుట్స్ సమయానికి అందేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దానిలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. తదుపరి భాగంలో మండలంలోని ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష జరిగింది. రోడ్లు, తాగునీరు, విద్యుత్, హౌసింగ్, స్మార్ట్ విలేజ్ ప్రాజెక్టులు వంటి అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత క్రమంలో పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. సమీక్ష అనంతరం మంత్రి గారు ఒక్కో గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలతో వ్యక్తిగతంగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ కమిటీలు, మండల కమిటీ త్వరలో పూర్తి చేయాలని చూచించారు. సమీక్షా సమావేశంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తేల్రపోలు రమేష్, మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి, అన్ని గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాడిపర్తి వెంకట్రావు చిత్ర పటానికి

## నివాళులర్పించిన మంత్రి గొట్టిపాటి, టీడీపీ క్యాడర్



**అద్దంకి రూరల్ ,అక్టోబరు 21 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండల టీడీపీ అధ్యక్షులు ఇటీవల పరమపదించిన మండల పార్టీ అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. పుట్టావారిపాలెం గొట్టిపాటి అతిథి గృహంలో మండల అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలు, పార్టీ పరిస్థితి పై సోమవారం సమీక్షకు విచ్చేసిన మంత్రి గొట్టిపాటి సమావేశానికి ముందుగా వెంకట్రావు చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేల్రపోలు రమేష్, మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి, అన్ని గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు





**బల్లికురవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
జనజీవన క్రమంతో జ్ఞాన నంద కాంతులు నింపే దీపావళి పర్వదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పరమపవిత్రమైన ఇళ్లలో దేవతలు నెలకొని అనుగ్రహిస్తారని భావనతో దీపావళి జరుపుకుంటారు. ఈ సందర్భంగా వీధి గుమ్మాలను పసుపు, కుంకుమలతో, మామిడి తోరణాలతో మంగళకరంగా అలంకరించారు. దీపం జ్ఞానానికి, ఆనందానికి దివ్యత్వంకి సంకేతం. గత ఐదు రోజులుగా ప్రతి రోజు తన ప్రతాపం చూపే వరుణదేవుడు పండుగ వేళ శాంతించడంతో ముచ్చనైన మతాబులు, తారాజువ్వల వెలుగులతో పల్లెలో గిల్లు కకలలాడాయి. వరుసగా మూడు రోజులు సెలవు దినాలు కావడంతో సుదూర ప్రాంతాల నుండి యువకులు, విద్యార్థినీలు, స్వగ్రామాలకు తరలిరావడంతో వచ్చిన పల్లెల్లో గిల్లకు పండుగ కోళ సమకూరింది. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాలలో మూల విరాట్టుకు లక్ష్మీదేవికి ప్రతిరూపంగా అలంకరించారు. అశ్వయుజబహుళ త్రయోదశి నుండి కార్తీక శుద్ధ విదియ వరకు పర్వకాలంగా పరిగణిస్తారు. మన పూర్వీకులు. ఈ పర్వకాలంలోనే నరకాసుని వధ జరిగింది. ఈ సందర్భంగా దివిటీలు వెలిగించి ఆకాశం వైపు చూపడం, దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవిని పూజించడం ఈ పర్వదినం రోజున జరుగుతాయి. నరక చతుర్దశి నాడు రాత్రిని కాళరాత్రిగా, దీపావళి అమావాస్య నాటి రాత్రి మహా రాత్రిగా శాస్త్రాలు అభివర్ణించాయి. దక్షిణ దిక్పాలకుడైన యముడిని ఆరాధించిన తర్వాత, దీపావళి రోజు ప్రదోషకాలంలో లక్ష్మీదేవిని, ధనలక్ష్మిని, పూజించిన ఉత్తర దిక్పాలకుడైన కుబేరుని ఆరాధించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ నరకాసుర వధనం, అశ్వయుజ బహుళ చతుర్దశి నీ దీపాల్తాత్రిగా జరుపుకోవడం ద్వారా యుగానికి ముందు నుండి ఉందని వివరించారు. అదే రోజు శ్రీ కృష్ణ పరమాత్మయు నరకాసురుని సంహరించడంతో ప్రజలు సంతోషంగా పండుగ చేసుకున్నారు. అప్పటి నుండి ఆ చతుర్ధశి నరక చతుర్ధశిగా వ్యాప్తిలోకి వచ్చిందని, దానికి కాలరాత్రి, రూప చతుర్ధశి అని మారు పేర్లు ఉన్నాయని వివరించారు. గీత వాక్యానికి అనుగుణంగా దీపావళి పర్వదినం రోజున వెలుగులు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది.

# గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాలపై ప్రచారం



**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నాగిరెడ్డి, నాగంపల్లి గుర్రాల మడుగు, రేగుమానుపల్లి గ్రామాలలో ప్రచార వాహనం ద్వారా ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక అధ్యక్షుడు ఏడుకొండలు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. చీకటికి గుర్తు అయిన అమావాస్య రోజు దీపాలు వెలిగించడంలో గొప్ప జ్ఞానం ఉందని త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి దొనకొండ కమిటీ ఇందూ జ్ఞాన వేదిక అధ్యక్షులు టి.ఏడుకొండలు అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఏ.చెన్నకేశవులు, ఏ.బాల రంగయ్య, ఏ.కాశీ లక్ష్మీ, ఏ.వైష్ణవి, జి.సరస్వతి, బి.సీతమ్మలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**మార్టూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అత్యవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్‌ఓసీ ద్వారా మార్టూరు గ్రామానికి చెందిన అలపర్తి కృష్ణకుమారికి రూ.1,50,000 చెక్కు మంజూరైంది. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ నాయకులు చెక్కును బాధితులకు అందజేశారు.

## పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడిగా జ్ఞాన సుందరరావు



**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి నూతన కార్యవర్గం ఏరాపటైంది. అధ్యక్షుడుగా పెరికె జ్ఞాన సుందరం, కార్యదర్శిగా గౌడ్‌పేరు కిషోర్ కుమార్, కోశాధికారిగా మంగల్ నవీన్ మార్కు ఎన్నికలో విజయం సాధించారని ఎన్నికల అధికారి చర్చి మాజీ అధ్యక్షులు గంగవరపు వసంతకుమార్ తెలిపారు. పొదిలిలోని సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సిబ్బందిగా పి.రవీంద్రబాబు, జి.శ్యామ్ కిరణ్, జేపీ జోసఫ్, పి.వసంతకుమార్, కిరణ్‌మై, ఎం.కరుణా కిరణ్‌లు వ్యవహారించారు. చర్చి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన పెరిక జ్ఞాన సుందరరావు, గౌడ్‌పేరు కిషోర్ కుమార్, ట్రెజరర్ మంగళ్ నవీన్ మార్క్‌లు మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి పరిచర్య చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించిన సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి కాపరులు, రెవరెండ్ టి.జాన్ విక్టర్, రెవరెండ్ డాక్టర్ జి.సురేష్ కుమార్‌లకు, సంఘ సభ్యులకు సంఘస్తులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి కార్తీక పూజలు



**హనుమంతునిపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని చిన్న ముప్పళ్ళపాడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ బాలత్రిపుర సుందరి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుంచి నవంబర్ 21వరకు కార్తీక మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ప్రతి సోమవారం విశేష కార్యక్రమాలతో పాటు, నేడు అనగా బుధవారం సాయంత్రం ఆకాశదీపం, 25న నాగులచవితి స్వాతి కార్తె, 27న మొదటి సోమవారం, 30న కోటి సోమవారం శ్రావణ నక్షత్రం, నవంబర్ 1న చిల్కి ఏకాదశి, 3న రెండవ సోమవారం, 5న కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణం అఖండ దీపారాధణ, 10న మూడవ సోమవారం, 17న నాల్గువ సోమవారం, 18న మాస శివరాత్రి సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు, 21న పోలి స్వర్గ ప్రాపిర్త వేడుకలు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో జరుపుతున్నట్లు చెప్పారు. అదే విధంగా పవిత్రమైన ఈ యొక్క కార్తీక మాసంలో మీ పేరు మీద గోత్ర నామాలతోటి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించవలెనని ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ కోరారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం




**పెద్దదోర్నాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల పోలీసు స్టేషన్ ఎస్సై వి.మహేష్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవం మంగళవారం దోర్నాలలో ఘనంగా నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుండి పోలీసు సిబ్బంది, విద్యార్థులు ర్యాలీగా కర్నూలు- గుంటూరు రోడ్డు, శ్రీశైలం రోడ్డు మీదుగా నటరాజ్ చేరుకుని దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ మానవహారం నిర్మించారు. పోలీసు సిబ్బంది మౌన నివాళి అర్పించి అమరవీరుల కుటుంబాలకు గౌరార్పణ చేశారు. సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ దేశము, ప్రజల భద్రత కోసం త్యాగం చేసిన పోలీసు అమరవీరులు మనకు శాశ్వత ప్రేరణ, వారి సేవలు స్ఫూర్తిదాయకం. ప్రతి పోలీసు వారసత్వంగా ఈ సేవా స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. త్యాగదనులైన పోలీసు అమరవీరుల కీర్తిని కొనియాడారు. రోజులో 24 గంటలు విధి నిర్వహణ బాధ్యతలు నిర్వహించేది ఒక పోలీసు మాత్రమేనని, పోలీసు లేని సమాజాన్ని ఊహించుకోవడం కష్టసాధ్యమవుతుందని, ప్రజలంతా పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజలంతా నిద్రలో ఉంటే పోలీసు వ్యవస్థ మాత్రమే మేల్కొని శాంతి భద్రతలను పరిరక్షిస్తూ తీవ్రవాదుల దుశ్చర్యలకు ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను పోగొట్టుకుని అమరులవుతున్నారని పోలీసు అమరవీరుల త్యాగాలను ఎస్సై మహేష్ స్మరించారు. జై జవాన్, జై పోలీసు నినాదాలతో దోర్నాల ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.మహేష్‌తో పాటు పోలీసు సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి



**వెలిగండ్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
మండలంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా అన్నారు. మంగళవారం మండలంలోని హుస్సేన్ పురం, బల్లవరం తదితర సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ సరైన సమయంలో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల సర్వేలను సచివాలయం సిబ్బంది త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రజల కోసం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ప్రజలకు వివరించి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉంటుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది సేవలు విస్తృతంగా చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు సిబ్బంది దీపావళి వేడుకలు

**వెలిగండ్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలో మంగళవారం సాయంత్రం కెనరా బ్యాంకు సిబ్బంది క్రాకర్స్ వెలిగించి దీపావళిని జరిపారు. సందర్భంగా సోమవారం సెలవు కావడంతో మంగళవారం జరిపినట్లు మేనేజర్ లోకేష్ తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ మండలంలోని ఖాతాదారులకు, రైతులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, అసిస్టెంట్ మేనేజర్ సురేష్‌రెడ్డి, ప్రసాద్, నాగరాజు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




# శ్రీశైలం ఘాట్ రోడ్డులో బస్సు, కారు ఢీ

## - నలుగురికి గాయాలు






**పెద్దదోర్నాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
శ్రీశైలం ఘాట్ రోడ్డు శిఖరేశ్వరం సమీపంలో ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొనటంతో నలుగురికి గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. శ్రీశైలం వైపు నుండి విజయవాడకు వస్తున్న ఆర్టీసీ బస్సు, బెంగుళూరు వైపు నుండి శ్రీశైలం వెళ్తున్న కారు మార్గమధ్యం శిఖరేశ్వరం సమీపంలో ఒక దానికి ఒకటి ఢీకొనానయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలు అయ్యాయి. 108 వాహనం ద్వారా క్షతగాత్రులను నంద్యాల జిల్లా సున్నిపెంట ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకొని విచారణ చేస్తున్నారు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో శ్రీశైలానికి వాహనాల రాకపోకలు రద్దీ ఉంటుంది. దోర్నాల నుండి శ్రీశైలం వరకు మలుపులు లోయలతో కూడిన ఘాట్ రోడ్డు ఉండటంతో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి




**కురిచేడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కురిచేడు తహసీల్దార్ రజని కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే తప్ప వర్షాలు పడేటప్పుడు బయటకు రావద్దని తెలిపారు. పొలం పనులను కూడా వీలైనంత వరకు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. వర్షాలు పడేసమయంలో ఆరుబయట ఉన్న ప్రజలకు ప్రజల మీద లేదా చెట్లమీద పిడుగులు పడే అవకాశం ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పేర్కొన్నారు. పాత మిద్దెలు శిధిలావస్థకు చేరిన ఇళ్లల్లో నివసించరాదని, అలాంటి ఆవాసాలు ఉన్న వారు వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత భవనాల్లోకి మారాలన్నారు. వర్షాల కారణంగా నీటి కుంటలు పూర్తిగా నిండిఉన్నాయని, పిల్లలు ఆకతాయితనంగా ఈతకు వెళ్తుంటారని తల్లిదండ్రులు పిల్లలకు ఈతలకు వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# చెట్టును ఢీకొని మోటార్ సైకిలిస్టు మృతి



**కురిచేడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి మూలమలుపు వద్ద అదుపు తప్పి చెట్టును బలంగా ఢీకొట్టాడు. ఈ క్రమంలో వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం నాడు ఉదయమే మండలంలోని పెనగమూరు సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎం.శివ తెలిపిన కథనం మేరకు నూజిండ్ల మండలం మృత్యుంజయపురంకు చెందిన యర్రగుండ్ల మహేష్(35) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కురిచేడు నుండి అడ్డరోడ్డు వద్దకు తమ బంధువులను కలిసేందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే సరికి మహేష్ మృతి చెంది ఉన్నాడు. వారి సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించి అనంతరం దర్శిలో శవపరీక్ష చేయించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# వర్షాలు జోరు.. రైతులు బేజారు






**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
అల్పపీడనం ప్రభావం కారణంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు బేజారెత్తుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో సాగు చేసిన పలు పంటలు నీట మునిగాయి. గనివానిపాడు, వాగుమడుగు గ్రామాలలో సాగు చేసిన వైట్ బర్లీ పొగాకు, కంది, పత్తి పైర్లలోకి వర్షం నీరు చేరింది. దీంతో పొగాకు ఉరకెత్తి పోయిందని గనివానిపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రేగడిపల్లె, పెద్దారికట్ల గ్రామాలలో నల్లరేగడి నేలల్లో సాగు చేసిన కంది, ఇతర పంటలు ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

**అధ్వాన్నంగా రహదారులు :**
అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలలోని మట్టి రోడ్లు ఛిద్రమయ్యాయి. చౌటపల్లె- వద్దిమడుగు రహదారి మధ్యలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు చేరి అధ్వాన్నంగా మారింది. దీంతో రాకపోకలకు కూడా ఇబ్బందులు తప్పటం లేదంటున్నారు. గనివానిపాడు - వాగుమడుగు మధ్యలో పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. పెద్దారికట్ల, గొంటువానిపల్లె రహదారి వర్షపు నీరు రోడ్డుపై చేరి గుంతలు ఏర్పడి నడకకు యోగ్యంగా లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

# పారిశుధ్యం, అభివృద్ధి పనులు చేపట్టాలి

## - ఎంపీడీవో ఈశ్వరమ్మ



**కొనకనమిట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం, అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సహాయక ఇంజనీర్లకు జరిగిన సమావేశంలో ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రస్తుతం వర్షాల కారణంగా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రతి గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం ఇంటి పన్ను బకాయి, ప్రస్తుత సంవత్సర ఇంటి పన్ను బకాయిలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.


# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**బల్లికురవ, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని కొప్పెరపాలెం గ్రామానికి చెందిన కే.పున్నయ్య(43) గత రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి, గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున మరణించాడు. బల్లికురవ, కొప్పెరపాలెం రహదారిలో పశుగ్రాసం కోసుకొని కొప్పెరపాలెం వెళ్లే క్రమంలో మల్లాయపాలెం వద్ద గేటు అడ్డుగా రావటంతో పున్నయ్య వాహనంపై నుండి పడిపోయాడు. ఈ ప్రమాదంలో కాళ్లకు, తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట నరసరావుపేట లైఫ్ హాస్పిటల్‌లోనూ, పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పున్నయ్య సోమవారం వేకువజామున మరణించాడు. మృతునికి ఇరువురు కుమార్తెలు, భార్య ఉన్నారు. పున్నయ్య భార్య పాపమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

7_7.qxd 10/21/2025 10:39 PM Page 1



# అశోక్ కుమార్‌ను కలిసిన ఈదా



**అద్దంకి, అక్టోబరు 21, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాస రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోలకమ్మ ప్రశాంత్ రెడ్డి ,అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు తేలుకుట్ల మురహరి ,అద్దంకి పట్టణ వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు వేల్పూరి మస్తాన్ వలి వున్నారు.

# సింగరకొండను సందర్శించిన మంత్రి డోలా





**అద్దంకి,అక్టోబరు 21, ప్రభాతవార్త**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మంగళవారం సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి, అధికారులు మంత్రికి ఆలయం వద్ద స్వాగతం పలికారు. పూజలు అనంతరం మంత్రికి ఆలయ పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలతోపాటు అశ్వీరచనాలు అందజేశారు. మంత్రికి స్వామి వారి శేష వస్త్రాన్ని చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సంక్షోభంలో వున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వామివారి కృపకటాక్షాలు వుండాలని, రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, మా కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించినట్లు మంత్రి వెల్లడించారు.

# అద్దంకి రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం



**అద్దంకి అక్టోబరు 21 ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి సేవలు అభినందనీయమని డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్.వి. రాంప్రసాద్ అన్నారు. అద్దంకి పర్యటనలో భాగంగా స్థానిక రోటరీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికల వారి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2002లో 27మందితో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి డాక్టర్ ఫణీంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని అప్పటి నుండి నేటి వరకు ప్రతి రోజు ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని ఈ క్లబ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం 51మంది సభ్యులతో క్లబ్ నిర్వహించబడుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా స్థానిక రోటరీ కార్యవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# రోటరీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**అద్దంకి ,అక్టోబరు 21,ప్రభాతవార్త**
రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రామప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాజుల పాలెం హైస్కూల్లో, వేలమూరిపాడు రోడ్డు లోని రోటరీ పార్కులో మొక్కలు నాటారు. సింగర కొండలో జరిగిన సభలో, శ్రీరామ వృద్ధుల ఆశ్రమానికి సీనియర్ రొటేరియన్ జాగర్లమూడి శివకుమారి ఇచ్చిన రెండు లక్షల రూపాయలు విరాళం, కాకతీయ సేవా సత్రం వద్ద గల వినాయక స్వామి మందిరానికి ఇచ్చిన విరాళం లక్ష రూపాయలు విరాళం, రావూరి రంగయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక సేవలు అందిస్తున్నదని,ప్రతి సభ్యుడు రోటరీ ఫౌండేషనుకి నిధులు సమకూర్చి రోటరీని బలోపేతం చేయాలని, స్థానిక క్లబ్ వారు కూడా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఫణింద్ర బాబు,రోటరీ సభ్యులు నరసింహారావు, ఉదయ భాస్కర్, సందిరెడ్డి శ్రీనివాసరావు,అద్దంకి లేవి ప్రసాద్, షేక్ మొహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, చప్పిడి వీరయ్య,కాకర్ల వెంకటేశ్వర్లు మల్లాది శ్రీనివాసరావు, లక్ష్మీరెడ్డి,పసుపులేటి ఆంజనేయులు, పువ్వాడ రామకోటేశ్వరరావు, వూటుకూరి రామకోటేశ్వరరావు,అన్నంగి సుబ్బారావు,చుండూరి మురళి సుధాకర్ రావు,అంజాద్ భాషా, కాకర్ల వెంకటేస్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు



**కొరిశపాడు, అక్టోబరు 21, ప్రభాతవార్త**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొరిశపాడు మండల మాజీ అధ్యక్షుడు దివంగత ప్రేమల సుధాకర్ కుటుంబాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మంగళవారం పరామర్శించారు .గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సుధాకర్ గత శనివారం మృతి చెందారు. మేదరమెట్ల లోని ఆయన స్వగృహంకు చేరుకొని, సుధాకర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. మాదిగ దండోరా ఉద్యమం ప్రారంభంలో సుధాకర్ అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దె త్యాగరాజు, సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొగడ్త నారాయణ, ఎం ఎస్ పి ఎస్ ప్రతినిధులు కొలకలూరి విజయ్ కుమార్,చాట్ల మహేష్, టీడీపీ నాయకులు మంద అమోస్,నరసింహ,కొమ్ము ప్రసాద్ మహాజనసోషలిస్ట్ పార్టీ, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

## పోలీసు అమర వీరులకు అశోక్‌కుమార్ నివాళులు



**అద్దంకి అక్టోబరు 21 ప్రభాతవార్త**
దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ అందరికీ మనః పూర్వక నివాళులర్పిస్తున్నట్లు అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్‌శాఖ త్యాగం, నిబంధత, ధైర్యసాహసాలు, పట్ల వారికి మనస్పూర్తిగా నమస్కాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# శానిటేషన్ సిబ్బందికి గాయాలు



**అద్దంకి అక్టోబరు 21 ప్రభాతవార్త**
అద్దంకి నగర పంచాయితీ, శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న మున్నంగి వెంకట్రావు స్థానిక కొత్త దామావారిపాలెంలో రామాలయం వద్ద విధులు నిర్వహిస్తుండగా జారి కాలువలో పడి గాయాలయ్యాయి. బాధితున్ని అద్దంకి 108 వాహనంలో నిలీగి హరిబాబు ప్రధమ చికిత్స చేసి, అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కలవకూరులో కోటి సంతకాల కార్యక్రమం



**అద్దంకి ,అక్టోబరు 21, ప్రభాతవార్త**
మండలంలోలని కలవకూరు గ్రామంలో నియోజకవర్గ వైసిపి విద్యార్థి విభాగ అధ్యక్షులు ప్రశాంతరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త అశోక్ కుమార్ అదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా నిరసన, దిష్టిబొమ్మ దగ్ధం



**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
మన దేశ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంతనూతలపాడు మండలంలోని ఎనికపాడులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ ఉత్పత్తులను అమెరికాలో అమ్ముకోవడానికి 50 శాతం సుంకాలను ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ విధించారని మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ఆయన పూనుకున్నాడని ధ్వజమెత్తారు. ట్రంప్ విధిస్తున్న సుంకాల వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధినాలకు మన దేశ ప్రధాని సాగిలపడి దాసోహం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. అమెరికా తమ ఆదిపత్యాన్ని నిలుపుకోవడం కోసమే సుంకాలను విధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమెరికాలో ఉన్న ఆయుధాలను మన దేశంలో దిగుమతి చేసుకోవాలని దేశ ప్రధానిపై ట్రంపు ఒత్తిడి చేస్తున్నారని ఆయన అన్నారు. ట్రంప్ విధానాలను ప్రపంచంలో చైనా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్‌వీ నరసింహం, వ్యకాసం మండల గౌరవ అధ్యక్షులు ఈదర సుబ్బారావు, సంఘం నాయకులు కోతి అంజయ్య, కోయి సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించిన నియోజకవర్గ నూతన మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలేషా



**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్‌విజయ్‌కుమార్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన షేక్ కాలేశా, అలియాస్ కాకులు సంతనూతలపాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు తదితరులు మంగళవారం నాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ నాయబ్, మెకానిక్ వలి, మద్దిరాల శ్రీనివాసరావు, పఠాన్ హుస్సేన్ ఖాన్, షేక్ భాషా, పలువురు ముస్లిం యూత్ నాయకులు పాల్గొన్నారు. సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, నాయకత్వంలో వీరంతా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## చెంచిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించిన వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ రామారావు



**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన పి.రామారావు వారి మిత్రబృందం తన నియామకానికి సహకరించిన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్పీటీసీ దుంపా రమణమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. తదుపరి సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల్లమందరెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఇతర ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమితులైన పి.రామారావు స్వగ్రామం సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామికి అరటిపండ్లతో పూజ



**అద్దంకి , అక్టోబరు 21, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి మంగళవారం అమావాస్య సందర్భంగా అరటికాయలతోటి అలంకార పూజ నిర్వహించారు. ఒంగోలు వాస్తవ్యులు పావులూరి నాగేశ్వరావు దంపతులకు స్వామివారి ఆశీర్వచన ము ప్రసాదములు అందజేశారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**అద్దంకి అక్టోబరు 21 ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలో నూతనకంగా నిర్మిస్తున్న విద్యుత్ ఉపకేంద్ర పనుల నిమిత్తం అద్దంకి పట్టణంలోని ద్వారాకనగర్, అటోనగర్‌లతోపాటు చక్రయపాలెం, గోపాలపురం గ్రామాలలో బుధవారం ఉదయం 9గంటలనుండి సాయింత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎడి దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటి నుండి వైభవంగా ప్రారంభంకానున్న కార్తీక మాస వేడుకలు





**సంతనూతలపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో ఈనెల 22వ తేదీ బుధవారం నుండి ఘనంగా కార్తీక మాస వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఎండోమెంట్, ధర్మకర్తలి మండలి, దాతల సహకారంతో ఈ కార్తీక మాసం వేడుకలు ప్రతి ఏడాదితో పాటు ఈ ఏడాది వైభవంగా ప్రారంభం కానున్నాయి. నవంబర్ 21వ తేదీతో ఈ కార్తీక మాస వేడుకలు ముగియనున్నాయి. కార్తీక మాసంను పురస్కరించుకుని నాలుగు ప్రధాన సోమవారాలైన అక్టోబర్ 27, నవంబర్ 3, వనంబర్ 10, నవంబర్ 17లతో పాటు, నవంబర్ 5వ తేదీ కార్తీక పౌర్ణమి, జ్వాలా తోరణం పండుగ వేడుకలు, అదే విధంగా నవంబర్ 18న మాస శివరాత్రి రోజు ప్రధాన పండుగ వేడుకలు, అక్టోబర్ 25 నాగుల చవితి, అక్టోబర్ 30 కోటి సోమవారం ప్రధాన పండుగలు. నవంబర్ 5న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సాయంత్రం వేళలలో సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి ఆలయంలో వేల మంది భక్తులతో జ్వాలాతోరణ మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. నవంబర్ 18న మాస శివరాత్రి పురస్కరించుకుని సామూహిక కుంకుమ పూజలు, అన్నదాన వేడుకలు వైభవంగా జరగనున్నాయి. కార్తీక మాసంలో భాగంగా ప్రతి రోజు శివునకు నిత్యాభిషేకములు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి. కార్తీక మాసంను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో శివాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మండలంలోని పేర్నమిట్టలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో కూడా కార్తీక మాసం వేడుకలు ఘనంగా ప్రారంబం కానున్నాయి. మండలంలోని మైనంపాడు, చిలకపాడు, మద్దులూరు, మంగమూరు, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక మాసం వేడుకలు ఘనంగా ప్రారంభంకానున్నాయి. సంతనూతలపాడు త్రిపురాంతకస్వామి వారి ఆలయంలో జరిగే ఈ కార్తీక మాసం వేడుకలను ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.ఎండోమెంట్‌శాఖ,దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

## దీపావళి వేడుకలలో కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే చంద్రశేఖర్



**పుల్లలచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా దీపావళి వేడుకలను జరుపుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దీపావళి వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో సంతోషంతో నింపాలని, నియోజకవర్గ ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నిండాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం



**పుల్లలచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా పుల్లలచెరువులోని పోలీస్ స్టేషన్లో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సమాజ హితం కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా పోలీస్ అమరవీరుల స్మారక ర్యాలీ



**గిద్దలూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో పోలీసులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్బన్ సీఐ సురేష్ కుమార్, రూరల్ సీఐ రామకోటయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీసులు అమరవీరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎస్సై జిలాని, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ జై హింద్" నినాదాలతో ర్యాలీ సాగింది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు అమరవీరుల దినోత్సవాన్ని గౌరవభావంతో నిర్వహించారు.

# వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ తొర్రలే తొర్రలు

## - ఫీడర్ కాలువ పటిష్టతకు కృషి చేస్తున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు







**పెద్దదోర్నాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త**
పైన పటారం నుండి లోన లొటారం వరకు వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ గండ్లు తొర్రలు పూడ్చి కాలువ పటిష్టతకు మరమ్మత్తులు నోచుకోవాలనేదృఢ సంకల్పంతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముందడుగు వేశారు. ఈ మేరకు చింతల అగ్రహారం సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు గండ్లు పడిన ఫీడర్ కాలువను ప్రాజెక్టు ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువకు గండ్లు పడి తొర్రలే తొర్రలుగా ఉన్నాయి. వర్షం వచ్చినప్పుడల్లా కొండల్లో నుండి వచ్చిన వర్షం నీటికి కాలువ నిండి కరకట్ట గండ్లు పడి కటకానిపల్లె, చింతల అగ్రహారాల పంట పొలాలు కొట్టుకుపోవడం రైతులను వేదనకు గురి చేస్తుంది. స్పందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సోమవారం అధికారులు,ప్రజలు, నాయకులతో కలిసి చింతలగ్రహారం సమీప వెలుగొండప్రాజెక్టుఫీడర్ కాలువను సందర్శించారు . ఫీడర్ కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. వైకాపా ప్రభుత్వంలో ఫీడర్ కాలువ నిర్లక్ష్యానికి గురైంది. కిందపడ్డ పై చేయి మాదే అన్న చందంగా ఉన్న వైకాపా తీరును పట్టించుకోవడం ఫీడర్ కాలువ పటిష్టతకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శ్రీకారం చుట్టారు. వెలుగొండ ప్రాజెక్టు రైతుల కలల సాకారానికి మార్గం చూపేది ఫీడర్ కాలువే ప్రధానమైంది. నాటి వైకాపా ప్రభుత్వ నిర్వాకం కారణంగా కాలువలు ప్రస్తుతం ఛిద్రమయ్యాయి. ఆ దుస్థితిని మార్చేందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యామంత్రి నారా లోకేష్‌బాబు, జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్,డోలా బాల వీరాంజనేయ స్వామి సహకారాలతో ఫీడర్ కాలువ పటిష్టతకు నిధులు మంజూరు చేయించారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు కూడా చేపడతామని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఫీడర్ కాలువ పునరుద్దరణ పనులు త్వరలో చేపట్టేందుకు నడుం బిగించారు. వచ్చే ఏడాది ఆగష్టు నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి సాగు తాగునీరు అందించి రైతుల కలలను నిజం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. రైతుల కష్టం అర్థం చేసుకోలేని నాటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ప్రాజెక్టుకు ఈ దుస్థితి వచ్చిందని వివరించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత రైతాంగాన్ని నిలువునా మోసం చేశారని, పూర్తికాని ప్రాజెక్టును పూర్తయినట్లు నమ్మబలికించే ప్రయత్నం చేసి జాతికి అంకితం చేస్తున్నామని రైతులను మోసంచేసిన వైకాపా తీరు జీర్ణించు కోలేకపోతున్నారని చేయని పనులు చేసినట్లు ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

8_8.qxd 10/21/2025 10:40 PM Page 1



## వైఎస్సార్‌సీపీ పార్టీ విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన మూలే గోపాల్‌రెడ్డి





**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ పట్ల అచంచల నిబద్ధత, పార్టీ సిద్ధాంతాల పట్ల నిస్వార్థ విశ్వాసం చూపించిన నాయకుడిగా మూలే గోపాల్‌రెడ్డి పేరు ప్రతి నాయకుడి నోటి మీద వినిపిస్తోంది. ఆ విశ్వాసానికి ప్రతీకగా, ఆయన పార్టీ పట్ల చూపిన కృషికి గుర్తింపుగా సోమవారం కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలను గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలు, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు కూడా గోపాల్‌రెడ్డికి అభినందనలు తెలుపుతూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మూలే గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన విభాగ పదవి రావడం నాకు గౌరవంగా భావిస్తున్నాను, ఈ గుర్తింపు వెనుక నా పార్టీ నాయకుల నమ్మకం, వారి ప్రోత్సాహమే ప్రధాన కారణం. వైఎస్సార్‌సీపీ తాత్విక నాయకత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఆ మార్గంలో నేను కూడా మరింత కృషి చేస్తాను అని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి అంకితభావంతో పని చేస్తున్న సమర్థ యువ నాయకుడని, ఆయనకు ఈ గుర్తింపు రావడం పార్టీ శ్రేణులందరికి గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మార్తాల వెంకటేశ్వర్‌రెడ్డి, ద్వారశిల శేశిరెడ్డి, వీరంరెడ్డి సురేష్, మూలే వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు గోవిందరెడ్డి, ముద్దా బాబు, మూలే వెంకట సుబ్బారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, పోకూరు బాలయ్య, నూకతోటి శ్రీను, పోకూరి నారాయణ, మాచర్ల రమణయ్య, సంగు కృష్ణారెడ్డి, ముప్పురి వెంకటేష్, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మేడం పెద్ద కృష్ణారెడ్డి, రబ్బా వెంకట్రావ్, ముప్పూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మానం గోపాల్‌రెడ్డి పార్టీ పట్ల ఉన్న విశ్వాసం, నిబద్ధతకు గుర్తింపుగా నిలిచింది.

## ప్రజావైద్యంపై దాడి- ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**- దద్దాల నారాయణ యాదవ్**



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
వైద్య విద్య ప్రైవేటీకరణ పేదల ఆరోగ్య హక్కుపై దాడి అని వైఎస్సార్ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం కనిగిరి మండలం లింగారెడ్డిపల్లిలో జడ్పీటీసీ కస్తూరిరెడ్డి ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకువచ్చి వైద్య సేవల విస్తరణకు దారి తీశారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం అంటే పేదల కడుపు కొసినట్లే అవుతుందని విమర్శించారు. ప్రజా వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే దారుణ నిర్ణయం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే వెనక్కు తగ్గాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పోలక సిద్దారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, వీరంరెడ్డి సురేష్‌రెడ్డి, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సంగు కృష్ణారెడ్డి, గాలిబోయిన అచ్చయ్య, వేమన బ్రహ్మయ్య, చిలంకూరు బ్రహ్మయ్య, పత్తి సురేష్‌రెడ్డి, కొండ చెన్నయ్య, చందా నర్సారెడ్డి, సంగటి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూచేపల్లిని

### ఘనంగా సన్మానించిన మూలే గోపాల్‌రెడ్డి



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన మూలే గోపాల్‌రెడ్డి మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒంగోలు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను కూడా దుశ్శాలువా వేసి గౌరవం అందించారు. జిల్లా స్థాయి పదవి లభించడానికి తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్‌కు గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన పూర్తి శక్తిని వినియోగిస్తానని, 2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయంలో తన వంతు పాత్రను పోషిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, మార్తల వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమేష్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు, వీరంరెడ్డి సురేష్‌బాబు, మూలే తిరుపతిరెడ్డి, కామిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ముప్పూరి నాగరాజు, ముప్పూరి వెంకటేష్, పోకూరి నారాయణ, పోకూరి బాలయ్య, నూకతోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులర్పించిన సీఐ భీమా నాయక్





**పామూరు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
పామూరు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రధాన వీధుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో సర్కిల్ పోలీసు స్టేషన్ పరిధిలో పామూరు పోలీసు స్టేషన్ నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తూ పామూరు పట్టణంలో భారీగా ప్రధాన వీధుల్లో పోలీసు అమరవీరుల ర్యాలీ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ మాట్లాడుతూ పోలీసు అధికారులు శాంతి భద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రమాదం ముందు ఉన్నా నిలబడి ఉండేది పోలీసు.. సూర్యుడు 40, 50 డిగ్రీలు వేడి ఉన్న వానదేవుడు ఆగ్రహం గా మీద పడుతున్న పని పరిపక్వంగా వెనుక అడుగువేయకుండా నిలబడి ఉండేది పోలీసు అని, 1959 అక్టోబర్ 21 డీఎస్పీ కరమ్ సింగ్ టీమ్ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాన్ భూభాగాన్ని ఆక్రమణకు ప్రయత్నిస్తుండగా ఆ సమయంలో సీఆర్‌పీఎఫ్ దళం పోరాడి పది మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయి భారత జవానల రక్తంతో తడిసిన హాట్ స్ప్రింగ్ పవిత్ర ప్రాంతాన్ని ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులు ఆ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకోవాలని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వతేదీ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి.కిషోర్ బాబు, సర్కిల్ కార్యాలయం పరిధిలో చంద్రశేఖరపురం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరనాయక్, వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణపావని, ఎస్ఐ షేక్ జిలాని భాషా, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్

### చిన్న మస్తాన్ ఇంట దీపావళి వేడుకలు



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్ ఇంట సోమవారం దీపావళి పండుగ వేడుకలు సంతోషభరితంగా నిర్వహించబడ్డాయి. పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, అభిమానులు చిన్న మస్తాన్‌ను దర్శించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్న మస్తాన్ ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషంతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన కుమారులు మస్తాన్‌వలి, మస్తాన్ భాషా, కుటుంబ సభ్యులు, మనువళ్లు, మనవరాలు కలిసి దీపావళి టపాయలు పేల్చి పండుగను మరింత ఉత్సాహభరితంగా చేసుకున్నారు.

## కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల ఇంట దీపావళి వేడుకలు



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఇంట్లో సోమవారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి దండరంగా ప్రారంభమైన కార్యక్రమంలో సాయంకాలం, చిన్న పిల్లలతో కలిసి దీపావళి టపాకాయలు కాల్చి పండుగను సందడిగా ఆస్వాదించారు. దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా ప్రజలు, చిన్న వారు సంతోషంగా, ఆరోగ్యంగా, సుకుమారంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యుల ఆనందం, పండుగ ఉత్సాహం ప్రత్యేకంగా ప్రతిఫలించింది.

## వైసీపీ సీఈసీ సభ్యుడు జంకె వెంకటరెడ్డికి

### శుభాకాంక్షలు తెలిపిన మూలే గోపాల్‌రెడ్డి



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ యూత్ జనరల్ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మూలే గోపాల్‌రెడ్డి, మార్కాపురం మాజీ శాసనసభ్యులు, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ(సీఈసీ) సభ్యుడిగా నియమితులైన జంకె వెంకటరెడ్డిని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందరెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు, మూలే తిరుపతిరెడ్డి, వీరం రెడ్డి సురేష్‌బాబు, కామిరెడ్డి వెంకటేశ్ రెడ్డి, ముప్పూరి నాగరాజు, వెంకటేశ్, పోకూరు బాలయ్య, పోకూరు నారాయణ, నూకతోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ సంతోషాల సమ్మేళనం

**- ముక్కు కాశిరెడ్డి ఇంట దీపావళి వేడుకలు**



**కనిగిరి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
దీపాల పర్వదినం దీపావళి సందర్భంగా మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి సోమవారం కొత్తపేటలోని తన స్వగృహంలో కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ విధానంలో లక్ష్మీదేవిని ఆరాధిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని దేవుని ప్రార్థించారు. పూజా కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి దీపాల వెలుగులో ఆనందంగా కాకరోతులు, చిచ్చుబుడ్డిలను కాల్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున కాశిరెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## యర్రగొండపాలెంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ర్యాలీ



**యర్రగొండపాలెం, అక్టోబరు 21, (ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగాయర్రగొండపాలెం పట్టణంలో మంగళవారం ఎస్సై చౌడయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రాంగణంనుండి ప్రారంభమై ప్రధానవీధుల గుండా ఎన్టీఆర్ బొమ్మ సెంటరు మీదుగ వైఎస్ఆర్ విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీ అధ్యాంతము పోలీసు అమరవీరుల త్యాగాల పట్ల గౌరవాన్ని చాటింది. ర్యాలీ అనంతరం స్థానిక వైఎస్సార్ సర్కిల్లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడి పోలీసు అమరవీరుల గురించి నినాదాలు చేశారు. విధ్యార్దుల ప్రతి నినాదాలతో బస్టాండ్ ప్రాంతం మార్మోగింది. మానహారం, పోలీసుల నినాదాలతో ఆప్రాంత మంత ప్రజల్లో దేశభక్తిని పోలీసు అమరవీరుల త్యాగాలపట్ల గౌరవాన్ని చాటింది. ఈ సందర్భంగా యస్సై చౌడయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివని అన్నారు. దేశ భద్రత కోసంప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాల స్పూర్తితో ముందుకు సాగుతామన్నారు. దేశంకోసం, ధర్మంకోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల ధైర్యసాహసాలను స్మరించుకోవాడం మనం వారికిచ్చె గౌరవమని ఆయన కొనియాడారు. పోలీసులు లేనిదే సమాజంలో ప్రజలకు రక్షణ లేదని అలాంటి పోలీసులను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో పోలీసులు,మహిళ పోలీసులు, హోంగార్డులు, పలుపాఠశాలల విధ్యార్దులు పాల్గొన్నారు.

## అండర్14 వాలీబాల్ పోటీలో సత్తా చాటిన విశ్వనాధపురం విద్యార్థినిలు



**త్రిపురాంతకం, అక్టోబర్ 21, (ప్రభాతావార్త**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14లో భాగంగా మంగళవారం మార్కాపూరంలో జరిగిన వాలీ బాల్ పోటీలో విశ్వనాధపురం హై స్కూల్ విద్యార్థినీలు సత్తాచాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలురాజు తెలిపారు. పాఠశాలకు చెందిన దార్ల అమూల్య, గోపిశెట్టి నందిని, గడ్డి నాగ హర్షిని అనే విద్యార్థినిలు మంచి ప్రతిభను కనబరచి డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికకావడం గొప్ప విశేయమని అన్నారు. విద్యలో రాణిస్తూ కూడా ఇలా ఆటల పోటీలో డివిజన్ స్థాయికి చేరుకోవడం కోసం శ్రమించిన ఫిజికల్ డైరెక్టర్ మాగులూరి కోటేశ్వరరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా ఆటల పోటీలో రాణించడం వలన తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు వారిని అభినందించారు. అలాగే 22న ఒంగోలు నందు జరిగే పోటీలలో కూడా ఇలాగే మంచి ప్రతిభ కనబరచాలని ఆయన అకాంక్షించారు.

## వాలీబాల్ క్రీడలో అండర్14, 17 జట్ల ఎంపిక ప్రక్రియ పూర్తి



**మార్కాపురం, అక్టోబరు 21, (ప్రభాతవార్త**
మార్కాపురం డివిజన్ స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ అండర్14 మరియు అండర్17 బాలురు, బాలికల జట్ల ఎంపిక ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ సెలెక్షన్ ట్రయల్స్ స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం వేదికగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన వివిధ మండలాల నుండి ఎంపికైన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి మామిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఎంపిక ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించబడింది. సెలెక్షన్ కమిటీలో ఎంఈఓలు రాందాస్ నాయక్, శార్వాణి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ కోఆర్డినేటర్లు పి.దామోదర్‌రెడ్డి, చెంచయ్యనాయుడు,వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సెలెక్షన్లలో అండర్14, అండర్17 బాల/బాలికల జిల్లా జట్లు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన జట్లు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నాయి.

## విధులపట్ల అంకితభావం కలిగి ఉండాలి



**రాచర్ల, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
ఉపాధ్యాయులు,సచివాలయ సిబ్బంది తమవిధులపట్ల అంకిత భావం కలిగి ఉంటూ సక్రమంగా నిర్వర్తించాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వి.గిరిధరశర్మ అన్నారు. మండలంలోని చిన్నగానిపల్లి,జేపీచెరువు గ్రామ సచివాలయాలు మరియు ఎంపీపీ ఎస్ పాఠశాలలు మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది డ్యూటీ వివరాలు, వివిధ సర్వేల రిపోర్టులు, రికార్డుల నిర్వహణ హ్యాండ్ బుక్స్ సిలబస్, ఎఫ్ ఏ1, ఎఫ్ ఎ2 పరీక్షలు వివరాల నిర్వహణ, ఆన్లైన్ నమోదు, తదితర విషయాల గురించి అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. విధుల నిర్వహణలో ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా సిబ్బంది చూసుకోవాలని తెలిపారు. తనిఖీల్లో వారితోపాటు ఆయా కార్యాలయాల సిబ్బంది కూడా వారితో ఉన్నారు.

## సంజీవరాయునిపేట మొండికట్ట చెరువు పంటకాలువల అభివృద్ధి పనులు పరిశీలన



**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
గిద్దలూరు మండలం సంజీవపేట గ్రామంలోని మొండికట్ట చెరువు కట్ట తూము పంటకాలువల అభివృద్ధి పనులను ఇరిగేషన్ డిఈ హెచ్ రామారావు మంగళవారం పరిశీలించారు. ఆయనతో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట రామిరెడ్డి ఈ సందర్భన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందే విధంగా కాలువల మరమ్మతులు, శుభ్రపరిచే పనులు సమయానికి పూర్తిచేయాలని సూచించారు. డిఈ రామారావు మాట్లాడుతూ, ఈ పనులు పూర్తయిన తర్వాత ప్రాంతంలోని చాల ఎకరాల పంటలకు నీటి సౌకర్యం లభిస్తుందని తెలిపారు.

## ఘనంగా పోలీస్ సంస్మరణ దినోత్సవం



**పెద్దారవీడు, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
పెద్దారవీడు పోలీస్‌స్టేషన్, క్రిష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్)-ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవ కార్యక్రమం శ్రద్ధాంజలితో సాగింది. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వీర పోలీసులను స్మరించుకోవడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్య నేతృత్వంలో పెద్దరావీడు పోలీస్ స్టేషన్ నుండి దేవరాజుగట్టు వరకు మౌన ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సేవలో పోలీసుల త్యాగాలు అమోఘం అన్నారు. ప్రతి ఒక్కరూ వారి సేవను గుర్తించి గౌరవించాలి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎదుర్కొనే సవాళ్లు, బాధ్యతలు, సేవా తత్వం గురించి యువతలో అవగాహన పెంపొందించాలి అని అన్నారు. విద్యార్థులు పోలీస్ సిబ్బందితో ముఖాముఖి చర్చల ద్వారా వారి విధులు, అనుభవాలను తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కృష్ణా రెడ్డి సమీక్షించగా, పివి అనిల్ కుమార్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోలీస్ వ్యవస్థ పట్ల గౌరవభావాన్ని, దేశభక్తిని పెంపొందించేందుకు దోహదపడింది.

## మార్కాపురంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ర్యాలీ

**- పోలీస్ సేవలు ప్రజల భద్రతకు గొప్ప బలం- పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి**

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**మార్కాపురం రూరల్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలో మంగళవారం ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడారు. పోలీసులు, విద్యార్థుల సౌజన్యంతో నిర్వహించిన ఈ ర్యాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై, దోర్నాల బస్టాండ్, అమ్మవారిశాల, గడియార స్తంభం సెంటర్ మీదుగా కంభం బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. రాజకీయ నాయకులు, పోలీసులు, ఇతర అధికారుల సమన్వయంతోనే ప్రజలకు మంచి పాలన అందించవచ్చు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి అపారమైనది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్, డీఎస్పీ నాగరాజు, పివి కృష్ణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సిఐ సుబ్బారావు, ఎస్ఐలు ఎం .సైదుబాబు, రాజమోహన్‌రావు, రూరల్ ఎస్ఐ సహా పలువురు పోలీస్ అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూచేపల్లికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అనుబంధ సభ్యులు



**తాళ్లూరు, అక్టోబర్ 21,(ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలకు ఆ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చిమాట సుబ్బారావు, జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొజ్జా సంజీవు కుమార్, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి గూడా గోపాల్‌రెడ్డిలు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. చీమకుర్తిలోని వారి నివాసం లో స్థానిక నాయకులతో కలిసి వెళ్లి తమకు జిల్లా స్థాయిలో పలు విభాగాల సభ్యులుగా పదవి వచ్చేలా కృషి చేసినందుకు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మలను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సు బ్బారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొప్రపాటి విష్ణు, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు అడకా సుబ్బారావు, కే. సుబ్బారావు, జీ. యర్రత్యదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేయాలి - తహశీల్దార్ గోపికృష్ణ



**చీరాల టౌన్, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సకాలంలో డీలర్లు అందరూ సమయపాలన పాటించి పంపిణీ చేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గోపికృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు సమయపాలన పాటించాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారిపట్ల దురుసుగా వ్యవహరించకుండా వారితో స్నేహశీలిగా మాట్లాడుతూ పంపిణీ చేయాలన్నారు. డీలర్లు అందరూ సీఎఫ్ఎంఎస్ఐడీలు నమోదు చేసుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపే డీలర్లు అందరూ డీడీలను సకాలంలో చెల్లించాలన్నారు. రికార్డులన్నీ సక్రమంగా మెయింటైన్ చేస్తూ ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. స్మార్ట్ కార్డులు తీసుకొని లబ్ధిదారులను గురించి వారికి పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ ఓంకార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మర్చిపోలేము

**- దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ**





**దర్శి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త**
పోలీసుఅమరవీరుల త్యాగాలు మర్చి పోలేమని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దర్శిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు పోలీసు శాఖలో త్యాగాలు చేయాలని , ఆ విధంగా దేశం కోసం దేశ ప్రజల కోసం పోలీసులు చేసే కృషి అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల ను స్మరించుకుంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ వై.రామారావు, దర్శి తహసీల్దార్ఎం.శ్రావణ్‌కుమార్,ఐదుమండలాల ఎస్సైలు ఎం.మురళి,కే.కమలాకర్, ఎస్.మల్లిఖార్జున రావు, ఎం.శివ,త్యాగరాజు,ప్రభుత్వస్కూల్,కాలేజీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

22-10Pg5 9_22-10Pg5.qxd 10/21/2025 10:33 PM Page 1



# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి ..

## దేశప్రజలకు ప్రధాని మోడీ లేఖ!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే ఇందుకు ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జిఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.



# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

## - బీహార్ సిఎం నితీశ్‌కుమార్ హామీ

**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లో మళ్లీ ఎన్‌డియే విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మంగళవారం ముజఫర్‌పూర్ జిల్లాలోని మినాపూర్‌లో ఎన్నికల బహిరంగ సభలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. 50 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మొత్తంగా వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాల కల్పిస్తామని నితీశ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇరవై ఏళ్లుగా తమ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశాం. విద్య నుంచి శాంతిభద్రతల వరకు ఎంతో చేశాం. తాము అందరికోసం పనిచేశాం. ఇప్పుడు ఆ ఆటవిక పాలన నుంచి పూర్తిగా స్వేచ్ఛగా బయటపడ్డాం. రాష్ట్రంలో ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణం నెలకొంది. ఇది తమ ప్రభుత్వం ఘనత అని చెప్పుకొచ్చారు. లాలూప్రసాద్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ఏమీ చేయలేదని, దాణా కుంభకోణంలో చార్జిషీట్ ఆయన పదవి నుంచి తప్పుకునేలా చేసినప్పుడు భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిని చేశారని విమర్శలు గుపినపంచారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రారంభించి ఇటీవల ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కోటి మందికి పైగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేశామని వివరించారు.

### మహాకూటమిలో కుదరని సీట్ల సర్దుబాటు

**- స్నేహపూర్వక పోటీ పేరుతో బరిలోకి**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మహాఘట్ బంధన్‌లో సీట్ల సర్దుబాటు కుదరలేదు. ఎవరికి వారు అన్నట్లు ఆయా పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్లు వేయించారు. దీంతో కూటమిలోని పార్టీల మధ్యే పోటీ నెలకొంది. దాదాపు 20 స్థానాల్లో స్నేహపూర్వక పోటీ చేస్తున్నట్లు ఇటు ఆర్‌జెడి, అటు కాంగ్రెస్ ప్రకటించాయి. ఇక సీట్ల సర్దుబాటుకు సంబంధించి అధికారిక ప్రకటన ప్రకారం, ఆర్‌జెడి 143 స్థానాల్లో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 61, సిపిఐఎంఎల్ 20, విఐపి 15, సిపిఐ 6, సిపిఐ(ఎం) 4 స్థానాల్లో బరిలో నిలిచాయి. ఐదు స్థానాల్లో ఆర్‌జెడి స్నేహపూర్వక పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 12 సీట్లలో, వామపక్ష పార్టీలు కూడా ఫ్రెండ్లీ కాంటెస్ట్ చేస్తున్నాయి. విఐపి కూడా ఏడు నియోజక వర్గాలలో కాంగ్రెస్, ఆర్‌జెడి అభ్యర్థులతో స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌ల మధ్య భేదాభిప్రాయాలతోనే ఈ సమస్య నెలకొందని ఆయా పార్టీల నేతలు పెదవి విరుస్తున్నారు. స్నేహపూర్వక పోటీతో ప్రత్యర్థి ఎన్‌డియే కూటమికి లబ్ధి చేకూరుతుందని కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బరిలో నుంచి జెఎంఎం నిష్క్రమణ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) ప్రకటించింది. మహాఘట్ బంధన్ మిత్రపక్షాలు ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు సంకీర్ణ ధర్మాన్ని నిలబెట్టడంలో విఫలమయ్యాయని జెఎంఎం సీనియర్ నాయకుడు సుదీప్ కుమార్ సోను ఆరోపించారు. కూటమిలోని పార్టీలను సంప్రదించ కుండా సీట్ల సర్దుబాటు చేశారని దుయ్యబట్టారు. అందుకే పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు వివరించారు. అయితే, ఏ కూటమికి జెఎంఎం మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, ఆర్‌జెడిలతో కూడిన బీహార్‌లోని మహాఘట్ బంధన్ నుండి విడిపోయి, ఆరు స్థానాల్లో పోటీ చేస్తుందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య శనివారం ప్రకటన చేసిన రెండు రోజులకే ఆ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.

**అలా నామినేషన్.. ఇలా అరెస్ట్**

రోహ్‌తాస్ జిల్లా ససారాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి సతేంద్ర సాహ్ నామినేషన్ దాఖలు చేశాడు. ఇలా ఇవో కార్యాలయం నుంచి బయటికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. సాహ్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున జార్ఖండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోహ్‌తాస్ జిల్లా ఎస్పీ కథనం ప్రకారం...

"ససారాం స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి సోమవారం సంబంధిత సర్కిల్ అధికారి కార్యాలయానికి సతేంద్ర సాహ్ చేరుకున్నాడు. అతనిపై పెండింగ్‌లో ఉన్న ఒక ఎన్‌బిడబ్ల్యూను అమలు చేయడానికి జార్ఖండ్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అతను తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అనుమతించారు. తదనంతరం అతడిని అరెస్టు చేసి జార్ఖండ్‌కు తీసుకెళ్లారు" అని వివరించారు.

# హద్దుమీరితే హమాస్‌కు తీవ్రపరిణామాలు తప్పవు

## కాల్పుల విరమణపై ట్రంప్ మరోసారి హెచ్చరిక




**వాషింగ్టన్, అక్టోబరు 21:** గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో హద్దులు దాటితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఒప్పం దాన్ని ఉల్లంఘిస్తే హమాస్‌ను తుడిచిపెట్టేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో వైట్‌హౌస్‌లో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండు వారాల క్రితం అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం పలుమార్లు ప్రమాదంలో పడింది. మృతదేహాల అప్పగింతలో హమాస్ జాప్యం చేస్తోందని, దాడులకు పాల్పడుతోందని ఇజ్రాయెల్ ఆరోపి స్తున్న నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. హమాస్‌తో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు మంచిగా, ప్రశాంతంగా ఉంటారని అను కుంటున్నాం. అలా జరగకపోతే, అవసరమైతే వారిని తుడిచిపెట్టేస్తాం. ఈ విషయం వాళ్లకూ తెలుసని ట్రంప్ తెలిపారు. ప్రత్యర్థులను బహిరంగంగా ఉరితీయడం వంటి చర్యలను వెంటనే ఆపాలని కూడా ఆయన హమాస్‌ను హెచ్చరించారు. అయితే, ఈ విషయంలో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకోదని ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అవసరమైతే గాజాలో శాంతి స్థాపన కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయని ఆయన తెలిపారు. నేను కోరితే ఇజ్రాయెల్ రెండు నిమిషాల్లో రంగంలోకి దిగుతుంది. కానీ ప్రస్తుతానికి మేం వారికి ఒక అవకాశం ఇస్తున్నాం. వారు హింసను ఆపకపోతే త్వర లోనే కఠిన చర్యలు తప్పవని ఆయన వ్యాఖ్యా నించారు. మరోవైపు తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని హమాస్ చర్చల ప్రతినిధి ఖలీల్ అల్‌హయా తెలిపారు. మృతదేహాలను వెలికితీయడం చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని ఆయన ఈజిప్ట మీడియాకు వివరించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో అమె రికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరారు. ఆయన ప్రధాని నెతన్యాహుతో సమావేశం కానున్నారు. అంతకుముందే ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ కూడా నెతన్యాహుతో భేటీ అయి, తాజా పరిణా మాలపై చర్చించారు.

# బంగీజంప్‌కోసం బ్రిటన్‌నుంచి వచ్చిన మహిళ సాహసం



**రిషీకేశ్, అక్టోబరు 21:** ఎనభైమూడేళ్ల వృద్ధురాలు చేసిన సాహసం ఇప్పుడు సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఎలాంటి భయం లేకుండా, ఎంతో ఉత్సాహంగా ఆమె ఇండియాలోనే అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడం అందరిలో స్ఫూర్తిని నింపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 83 ఏళ్ల మహిళ రిషికేశ్‌లోని శివపురిలో ఉన్న భారతదేశపు అత్యంత ఎత్తైన బంగీ జంప్ చేయడానికి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చారు. ఈ సాహసానికి సంబంధించిన వీడియోను హిమాలయన్ బంగీ అనే సంస్థ తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. బంగీ జంప్ థ్రిల్ అనుభవించడం కోసమే 83 ఏళ్ల మహిళ యూకే నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఆమె జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం కావచ్చని వారు ఆ పోస్టుకు వ్యాఖ్యను జోడించారు. వైరల్ అయిన వీడియోలో, ఈ వృద్ధురాలు జంప్ చేయడానికి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్లాట్‌ఫామ్ పై నుంచి దూకే సమయంలో ఆమెలో ఏమాత్రం భయం కనపడలేదు. పక్షిలా గాల్లో తేలుతూ, స్వేచ్ఛగా చేతులు కదిలిస్తూ ఆమె ఈ సాహసాన్ని పూర్తి చేశారు. నెటిజన్లు ఆమె ధైర్యాన్నిప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# బాలీవుడ్ సీనియర్ కమెడియన్ అస్రానీ కన్నుమూత



ముంబయి, అక్టోబరు 21: బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు గోవర్ధన్ అస్రాని కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అస్రానిని నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అస్రాని మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహచరులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1941లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జన్మించిన అస్రాని ప్రారంభంలో ఆల్ ఇండియా రేడియోలో వాయిస్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. అదే సమయంలో తన విద్యను పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో 1962లో ముంబయికి వెళ్లారు. అక్కడ దర్శకులు కిశోర్ సాహు, హృషికేశ్ ముఖర్జీ సలహా మేరకు పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. 1966లో విడుదలైన"హమ్ కహా జా రహే హై సినిమాతో వెండితెరపై తొలి అడుగుపెట్టిన ఆయన, 1967లో వచ్చిన"హరే కాంచ్ కీ చూడియాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే షోలే" సినిమాలో ఆయన పోషించిన జైలర్ పాత్ర ఆయనకు విశేషమైన పేరు తెచ్చిపెట్టింది. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో అస్రాని 350కిపైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. హీరో హిందూస్థానీ,డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో కూడా ఆయన గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.

# హెచ్ 1బి వీసా ఫీజులో ఊరట

## దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు మినహాయింపు!

**న్యూఢిల్లీ, అక్టోబర్:** అమెరికా ఉద్యోగం కోసం కలలు కనే వారికి ఊరట. హెచ్ 1 బి వీసా ఫీజు విషయంపై ఆ దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఈ ఫీజు చెల్లింపుల విషయంపై అమెరికా పౌరసత్వం, వలస సేవల సర్వీస్ కీలక ప్రకటన చేసింది. హెచ్1 బి వీసా కోసం పెంచిన లక్ష డాలర్ల ఫీజు దేశం బయటనుంచి వచ్చే దరఖాస్తులకు మాత్రమే వరిస్తుందని స్పష్టం చేసింది. యుఎస్‌సిఐఎస్ ప్రకటన ప్రకారం అమెరికాలో చదువుకుని, ఉద్యోగాల కోసం హెచ్1బి వీసాకు దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. అయితే బయట దేశాల నుంచి వచ్చే దరఖాస్తుదారులు మాత్రం ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీని ప్రకారం అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీయులు ముందుగా కొన్నేళ్లు అక్కడ చదవాల్సి ఉంటుంది. ఇక, సెప్టెంబర్ 21న హెచ్1బి వీసాపై ప్రకటన వెలువడిన తర్వాత దాఖలైన దఖాస్తులకు మాత్రమే ఇది వరిస్తుందని తెలిపింది. ఈ ఫీజు చెల్లింపులకు ఆన్‌లైన్ ప్రారంభించినట్లు వెల్లడించింది.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి

## - శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**టోక్యో, అక్టోబరు 21:** జపాన్ రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ దేశ ప్రధానమంత్రిగా ఓ మహిళ బాధ్యతలు చేపట్టారు. జపాన్ ఐరన్ లేడీగా పేరుగాంచిన సనాయే తకైచిని దేశ ప్రధానిగా పార్లమెంట్ దిగువ సభ మంగళవారం ఎన్నుకుంది. 64 ఏళ్ల సంప్రదాయవాద నాయకురాలు, చైనాపై బహిరంగ విమర్శలకు ప్రసిద్ధి. 465 స్థానాలున్న దిగువ సభలో తకైచికి 237 ఓట్లు లభించాయని, తద్వారా ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారని దిగువ సభ సిబ్బంది తెలిపారు. ఎగువ సభ ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. జపాన్ ప్రధానమంత్రిగా సనాయే తకైచి ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాజీనామా చేసిన షిగెరు ఇషిబా స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తకైచికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో సిఎం వదులుకున్న సీటుకు ముగ్గురు 'ఆగా'ల పోటీ!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్‌లోని బద్గాం నియోజకవర్గం ప్రముఖంగా వార్తల్లో నిలుస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ స్థానాన్ని ఖాళీచేయడం ఒక కారణమైతే ఇక్కడి నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున ముగ్గురు 'ఆగా'లు పోటీపడుతుండటం మరొకటి. ఈ ముగ్గురూ రాజకీయంగా శక్తిమంతమైన షియా వర్గానికి చెందినవారే కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. జమ్మూకశ్మీర్‌లో గత ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గాందర్‌బల్, బద్గాం స్థానాల నుంచి పోటీ చేశారు. రెండు చోట్ల విజయం సాధించారు. ఈ క్రమంలోనే సిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన బద్గాం సీటును వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి ఆగా సయ్యద్ మహమూద్ బరిలో దిగారు. ఎన్సీ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతున్నారు. అయితే ఈ పార్టీ నుంచి బద్గాం స్థానంలో గతంలో వరుసగా మూడు సార్లు విజయం సాధించి, ఇప్పుడు ఎంపిగా ఉన్న ఆగా సయ్యర్ రుహుల్లా మెహదీ మాత్రం తమ పార్టీ ప్రచారానికి నిరాకరించడం గమనార్హం. జమ్మూకశ్మీర్ మాజీ సిఎం మెహబూబా ముఫ్తీకి చెందిన పిడిపి నుంచి యువనేత ఆగా సయ్యద్ ముంతజీర్ మెహదీ పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచారంలో సిఎం ఒమర్ అబ్దుల్లాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారీ మెజారిటీతో గెలిస్తే ఇక్కడే ఉంటానని చెప్పి బద్గాం ప్రజలను ఆయన మోసం చేశారని ఆరోపిస్తున్నారు. కలుషిత జలాలు, ఆరోగ్యం, రోడ్ల సమస్యలను లేవనెత్తుతున్నారు. మహమూద్, ముంతజీర్‌లు వరుసకు తాతామనవళ్లు కావడం గమనార్హం. అయితే రాజకీయాలు రాజకీయాలేనని, తాము వేర్వేరు పార్టీలకు చెందిన నేతలమని మహమూద్ స్పష్టం చేశారు. బిజెపి తరఫున ఆగా సయ్యద్ మొహ్సిన్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్సీ, పిడిపిలు బద్గాం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తున్నారు.

# దళిత యువకుడిపై అమానుషం

## బూట్లు నాకమని బలవంతం చేసిన అగ్రవర్ణాలవారు

**హమీర్‌పూర్(యూపి), అక్టోబరు 21:** కుల వివక్షకు సంబంధించిన అమానవీయ ఘటన ఒకటిఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది. హమీర్‌పూర్ జిల్లాలో ఒక దళిత యువకుడిపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అత్యంత పాశవికంగా దాడి చేసి, అతడితో బూట్లు నాకమని బలవంతం చేశారు. ఈ దాడిలో బాధితుడి చెయ్యి విరిగింది. అయితే, ఘటన జరిగి 12 రోజులైనా స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చివరికి జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవడంతో ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదైంది. సిమ్నోడి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఉమేష్ బాబు వర్మ అక్టోబర్ 5న మార్కెట్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. మార్గమధ్యలో అభయ్ సింగ్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి ఉమేష్‌ను అడ్డగించాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటోను చించివేయడంపై ఉన్న పాత గొడవను మనసులో పెట్టుకుని వారు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. నన్ను కులం పేరుతో తిడుతూ, వాళ్ల బూట్లు నాకమని బలవంతం చేశారు. ఆ తర్వాత నాపై దాడి చేసి చేయి విరగ్గొట్టారని బాధితుడు ఉమేష్ స్థానిక మీడియాకు తన ఆవేదనను వివరించాడు. దాడి తర్వాత న్యాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని వాపోయాడు. చాలాసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాను, కానీ నా ఫిర్యాదును ఎవరూ స్వీకరించలేదని తెలిపాడు. స్థానిక పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఉమేష్ నేరుగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) డాక్టర్ దీక్షా శర్మను కలిసి జరిగిన అన్యాయాన్ని వివరించాడు. ఆమె ఆదేశాలతో పోలీసులు 12 రోజుల ఆలస్యంగా అభయ్ సింగ్, మరో ఇద్దరిపై దాడి, దళితులపై అకృత్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, ఫిర్యాదును నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# చాయ్‌వాలా ఇంట్లో కోటి నగదు

**- భారీగా బంగారం, వెండి స్వాధీనం**

**- 85 ఎటిఎం కార్డులు, 75 పాస్‌బుక్‌లు సీజ్**

**- ఇద్దరు అరెస్టు: సైబర్ క్రైమ్ డిఎస్పీ**



**పాట్నా, అక్టోబరు 21:** బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో ఓ చాయ్‌వాలా ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా, రూ.కోటికి పైగా నగదు, భారీగా బంగారు, వెండి ఆభరణాలు, డజన్ల కొద్దీ ఎటిఎం కార్డులు, పాస్‌బుక్‌లు బయటపడ్డాయి. సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ అవంతిక దిలీప్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... గోపాల్‌గంజ్‌లోని టీ విక్రేత ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్ నడుపుతున్నాడు. అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే పక్కా సమాచారంతో సైబర్ క్రైమ్ పోలీసులు చాయ్‌వాలా ఇంట్లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో రూ.1.05,49,850 నగదు, 344 గ్రాముల బంగారం, 1.75 కేజీల వెండి ఆభరణాలతోపాటు 85 ఎటిఎం కార్డులు, 75 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 28 చెక్‌బుక్‌లు, ఆధార్ కార్డులు, రెండు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక లగ్జరీ కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిషేక్ కుమార్ ఒకప్పుడు ఓ చిన్న టీ స్టాల్ నడిపేవాడు. తర్వాత సైబర్ క్రైమ్ రాకెట్‌లో చేరాడు. దుబాయ్‌కెళ్లి సైబర్ క్రైమ్‌కు సంబంధించి సమన్వయం చేస్తుండగా, సోదరుడు ఆదిత్యకుమార్‌ను ఇండియాలో లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. ప్రాథమిక దర్యాప్తులో ముఠా మోసపూరితంగా సంపాదించిన డబ్బును వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసి, తర్వాత దాన్ని నగదుగా మార్చిందని డిఎస్పీ అవంతిక దిలీప్‌కుమార్ వివరించారు. నెట్‌వర్క్ బీహార్ దాటి విస్త రించి ఉన్నట్లు గుర్తించామని, ఈ ముఠాలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇద్దరినీ అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు.

# సంక్షిప్తంగా..

### అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిపై ట్రంప్ అసహనం



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సమక్షంలోనే, అమెరికాలో ఆ దేశ రాయబారిగా ఉన్న కెవిన్ రడ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు. నేను నిన్ను ఇష్టపడను. బహుశా ఎప్పటికీ ఇష్టపడకపోవచ్చని ఆయన ముఖం మీదే చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైట్‌హౌస్‌లో జలాంతర్గాముల ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ సమావేశమయ్యారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న సమయంలో, ఒక విలేకరి కెవిన్ రడ్‌ను ఉద్దేశించి ఒక ప్రశ్న అడిగారు. గతంలో రడ్ చేసిన విమర్శలపై మీరెలా భావిస్తున్నారని ట్రంప్‌ను ప్రశ్నించారు. ట్రంప్ స్పందిస్తూ, "ఆయనెక్కడ? ఇంకా మీ దగ్గరే పనిచేస్తున్నారా?" అని అల్బనీస్‌ను అడిగారు. ప్రధాని అల్బనీస్ ఇబ్బందిగా నవ్వుతూ ఎదురుగా కూర్చున్న రడ్‌ను చూపించారు. వెంటనే రడ్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ, అధ్యక్షా, నేను ఈ పదవి చేపట్టక ముందు చేసిన వ్యాఖ్యలవి అని చెప్పబోయారు. అయితే, అడ్డు తగిలిన ట్రంప్, నువ్వంటే నాకు ఇష్టం లేదు అని ఘాటుగా బదులిచ్చారు.

### కోటలోపల ముస్లిం నమాజ్.. గోమూత్రంతో శుద్ధిచేసిన బిజెపి కేడర్



**శనివార్‌వాడ(మహారాష్ట్ర), అక్టోబరు 21:** మహారాష్ట్రలోని పుణెలో ఉన్న చారిత్రక శనివార్‌వాడ కోటలో చోటుచేసుకున్న పరిణా మాలు తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీశాయి. కొందరు ముస్లిం మహిళలు కోట లో పల నమాజ్ చేసిన ప్రదేశాన్ని బీజేపీ ఎంపీ మేధా కులకర్ణి నేతృత్వంలోని బృందం గో మూత్రంతో శుద్ధి చేయడం పెద్ద వివాదంగా మారింది. శనివారం నాడు కొందరు ముస్లిం మహిళలు శనివార్‌వాడ ప్రాంగణంలో నమాజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారి ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, నమాజ్ చేసిన గుర్తుతెలియని మహిళలపై కేసు నమోదు చేశారు.

### జర్నలిస్టుపై నోరుపారేసుకున్న వైట్‌హౌస్ సెక్రటరీ



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్, ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు అత్యంత వివాదాస్పద రీతిలో సమాధానమిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరగబోయే భేటీ వేదిక గురించి ప్రశ్నించగా, మీ అమ్మే నిర్ణయించారు అంటూ ఆమె బదులివ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో త్వరలో సమావేశం కానున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ భేటీకి వేదికను ఎవరు ఎంపిక చేశారని హఫింగ్‌టన్ పోస్ట్ రిపోర్టర్ ఎస్వీ డేట్ టెక్స్ట్ మెసేజ్‌లో ప్రశ్నించగా, లెవిట్ పైవిధంగా స్పందించారు. అనంతరం, జర్నలిస్టుతో జరిగిన సంభాషణ స్క్రీన్‌షాట్‌ను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఘటనపై కరోలిన్ లెవిట్ వివరణ ఇస్తూ, సదరు రిపోర్టర్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

### టేకాఫ్ అయిన కొద్దినిమిషాలకే వెనక్కి మళ్లిన విమానం

**లాస్‌ఏంజెల్స్, అక్టోబరు 21:** అమెరికాలో ఓ విమానంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లోకి ఎవరో బలవంతంగా చొంబడేందుకు ప్రయత్నిస్తున్నారని పైలట్లు తీవ్రంగా ఆందోళన చెందారు. దీంతో టేకాఫ్ అయిన 40 నిమిషాలకే విమానాన్ని వెనక్కి మళ్లించి, బయలుదేరిన విమానాశ్రయంలోనే అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అసలు విష యం తెలుసుకుని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ 6469 సోమవారం ఒమాహా నుంచి లాస్ ఏంజెలెస్‌కు బయలుదేరింది. విమా నం గాల్లోకి లేచిన కాసేపటికే పైలట్లకు కాక్‌పిట్ నుంచి ఒక రకమైన స్టాటిక్ శబ్దం వినిపించింది. ఎవరో దుండగులు కాక్‌పిట్ డోర్‌ను బద్దలుకొట్టి లోపలికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అపార్థం చేసుకున్నారు. వెంటనే అప్రమత్తమై, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం అందించింది.

22-10pg6exHMNWJQE 10_22-10pg6exHMNWJQE.qxd 10/21/2025 10:51 PM Page 1



# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఓ డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుడతామన్నారు. కార్తీక మాసం 'సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వివరించారు. కార్తీక మాసం ఈ నెల 22నుంచి వచ్చే నెల 20 వరకు ఉంటుందని, ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపల చిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పారోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రోజూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడు తుందన్నారు. ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. వచ్చే నెల 2న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 9న కార్తీక సోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో విద్యుత్ దీపాల కాంతి

## కేదార గౌరీ సామూహిక వ్రతానికి భక్తజనం



శ్రీకాళవాన్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి మంగళవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఉదయం నుంచి కుండ పోత వర్షం కురస్తున్నా మహిళా భక్తులు లెక్కచేయక తరలివచ్చారు. ఈ ఏడాది ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి డి.బాపిరెడ్డి దంపతులు దంపతులు హాజరయ్యారు. భక్తులు ఇబ్బంది పడకుండా గతానుభవం ఉన్న ఇఇ మురళీధర్‌రెడ్డి చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు. ఆలయ పారోహితులు, వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు ఆచరించి ఆలయ ఆవరణలో భక్తి భావాన్ని పునీతం చేసారు. వ్రతానికి సంబంధించి ఆలయ పారోహితులు అర్థగిరి స్వామి వినిపించగా ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ పూజలు జరిపారు. ఏర్పాట్లును ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓలు మోహన్ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటస్వామి తదితరులు పర్యవేక్షించారు.

## నేటి నుంచి కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన

శ్రీకాళహస్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి (బుధవారం) స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన, దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరుగుతుందని ఆలయ ఇఓ తెలిపారు. నవంబర్ 5న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని చెప్పారు.

## కార్తీక మాసం దీపాల శోభ

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టా మన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు.


ఇఓ డి.బాపిరెడ్డి

## 25న నాగుల చవితి

కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 25న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.


ఢిల్లీ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఇఓ

## గణనాధుని సేవలో ఢిల్లీ మంత్రి

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఢిల్లీ రాష్ట్ర హోం, విద్యాశాఖ మంత్రి అశిష్‌సూద్ మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఎఇఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు

విచారణ వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చేస్తాం
శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ముఖ్యమంత్రి చంద్రబాబు
బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన



విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: కందుకూరులో ఇటీవల హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ ్మనాయుడు కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ ్మ నాయుడు హత్యను సీఎం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయం అని వ్యాఖ్యాని ంచారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలని అన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.

### రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల చొప్పున భూమి

లక్ష్మీ ్మనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకు నేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితో పాటు దాడిలో గాయపడిన వారికి కూడా ప్రభుత్వం సాయం ప్రకటించింది. లక్ష్మీ ్మనాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీ ్మనాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాటిజ్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని అన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షి ంచేది లేదు

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి ంచేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం

## బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం

విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్థాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు.

### బాణాసంచా తయారీపై కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణాసంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు.. ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

## డిఏ పై ఇచ్చిన జీవోలు సవరించాలి

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి సందర్భంగా ఉద్యోగులకు డిఎ పెంపుదల చేస్తూ విడుదల చేసిన జీవోలను వెంటనే సవరణ చేయాలని టీచర్ల సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి కనీసం జీవో లలో ప్రస్తావించక పోవడం వల్ల కూడా సిపిఎస్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే జీవోలు సవరించి కొత్త జీవోలు విడుదల చేయాలని రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు కోరారు.



## ఘనంగా గణనాధుని గ్రామోత్సవం

కాణిపాకం, అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినంను పురస్కరించుకుని మంగళవారం గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి అలంకరించి ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో 23న గాజుల ఉత్సవం



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈనెల 23న గాజుల ఉత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు కొబ్బరి కాయలు కొట్టి ఏర్పాట్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైదిక కమిటీ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వేడుకగా దీపావళి

దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం దీపావళి వేడుకలు జరిగాయి ఇఓ చైర్మన్, పాలక మండలి, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడకు చెందిన వేమూరి సురేష్ తమ కుటుంబంతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని మంగళవారం అందించారు. మరోదాత విజయవాడకు చెందిన అనిల్ గోవిందరాజు కుటుంబంతో కలిసి రూ.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.



## అగ్నికి ఇల్లు బుగ్గి

24 గ్రాముల బంగారం, రూ.50 వేలు నగదు ఆహుతి





కోవూరు (నెల్లూరు), అక్టోబరు 21 ప్రభాతవార్త: దీపారాధన చేసి కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి ఓ మాతృమూర్తి బయలుదేరిన కాసేపటికే దీపం కారణంగా మంటలు వ్యాప్తి చెంది ఆ ఇల్లు పూర్తిగా దగ్ధమై రూ.50 వేలు నగదు, 24 గ్రాముల బంగారం పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన నెల్లూరు జిల్లా కోవూరు పంచాయతీ పరిధిలోని చీకిరేణి బావి వీధిలో మంగళవారం ఉదయం నెలకొంది. ఈ ప్రాంతానికి చెందిన వంగపాటి మాధవి కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్న ఒక్క కుమార్తెను వసతి గృహంలో పెట్టి చదివిస్తోంది. మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని కుమార్తెను చూసేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరింది. ఈ నేపథ్యంలో ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. వారంతా తమ ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను యుద్ధప్రాతిపదికన వెలుపలికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ లోగా చుట్టుపక్కల వారు మాధవికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో ఆమె గుండెలు బాదుకుంటూ సంఘటనా స్థలానికి చేరుకుని లబోదిబోమని కన్నీరు పెట్టుకుంది. భర్త లేకపోయినా కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ సమయంలో నిప్పు అంటుకుని తమ ఇల్లు పూర్తిగా దగ్ధమైందని మాధవి కన్నీటిపర్యంతమయ్యారు.


కుప్పం మండలం వెంకటేష్‌పురం వద్ద ప్రవహిస్తున్న పాలారు నది

## పాలారు నది పరవళ్లు

కుప్పం, అక్టోబరు 21 ప్రభాతవార్త: ఎగువన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో అక్కడి చెరువులు నిండి నీరు ప్రవహించడంతో దిగువన ఉన్న కుప్పం ప్రాంతంలోని పాలారు నదికి నీరు పుష్కలంగా చేరడంతో నది జలకళ సంతరించుకుంది. శాంతిపురంలోని చెక్‌డ్యామ్ నిండి నీరు పరవళ్ల తొక్కుతూ శివరాంపురం మీదుగా కుప్పం మండలంలోని వెంకటేష్‌పురం (పాలారు)కు చేరింది. అక్కడ నుంచి పెద్దవంక పాలారు చెక్‌డ్యామ్‌కు నీరు చేరాయి. ప్రస్తుతం ఈరెండు చెక్‌డ్యాములు నీటితో నిండి కనువిందు చేస్తున్నాయి. చెక్‌డ్యామ్‌ల్లో పూర్తి స్థాయిలో నీరుచేరడంతో సమీప ప్రాంతాల్లో పంటలు సాగుచేసే రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో సైతం పంటలకు నీరు పుష్కలంగా ఉంటుందని తదా ్వరా పంటలసాగుకు ఈదఫా ఇబ్బంది లేదని పేర్కొంటున్నారు. కాగా కర్ణాటకలోని నందిహిల్స్‌లో మొదలయ్యే ఈ పాలారు నది కర్ణాటకలో ప్రవహించిన అనంతరం ఆంధ్రలో వి.కోట, కుప్పం నియోజకవర్గాల్లో సుమారు 38కి.మీ.ల మేర ప్రవహిస్తుంది. అత్యధిక భాగం తమిళనాడులో ప్రవహిస్తుంది. కుప్పం అనంతరం పాలారు నది తమిళనాడులోని వేలూరు, చెన్నై నగరాల మీదుగా ప్రవహించి చివరకు బంగాళాఖాతంలో కలుస్తుంది.

## సీమాంధ్ర మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షి ణ మధ్య రైల్వే సీమాంధ్ర మీదుగా ఈనెల 22న బుధవారం వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి హిసార్ వెళ్ళే నెంబర్ 07717 రైలు తిరుపతి నుంచి బుధవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి శనివారం మధ్యాహ్నం 02:05 గంటలకు హిసార్ చేరుకుంటుంది. విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 08547 రైలు సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి గురువారం ఉదయం 09:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. కడప నుంచి గుంతకల్లు వెళ్ళే నెంబర్ 07521 రైలు కడప నుంచి ఉదయం 07:45 గంటలకు బయలుదేరి గుంతకల్లుకు 11:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడపకు వెళ్ళే నెంబర్ 07522 రైలు మధ్యాహ్నం 01:30 గంటలకు గుంతకల్లు నుంచి బయలుదేరి సాయంత్రం 05:15 గంటలకు కడపకు చేరుకుంటుంది. యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్ళే నెంబర్ 06261 ఎక్స్ ప్రెస్ బుధవారం ఉదయం 07:00 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ముజఫర్ పూర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06262 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ముజఫర్ పూర్ నుంచి శుక్రవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి, శుక్రవారం ఉదయం 06:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు సర్వీసులు యలహంక, ధర్మవరం, అనంతపురం, డోన్, మహబూబ్ నగర్, కాచిగూడ, కాజీపేట్, రామగుండంతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలోని ముఖ్యమైన అన్ని స్టేషన్లలో నిలుస్తోంది.




## షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా షోలాపూర్- అనకాపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి అనకాపల్లి వెళ్ళే నెంబర్ 01477 రైలు ఈనెల 24 నుంచి నవంబర్ 28 వరకు శుక్రవారాల్లో షోలాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01478 రైలు ఈనెల 25 నుంచి నవంబర్ 29 వరకు శనివారాల్లో అనకాపల్లి నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్ల మార్గమధ్యంలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలోని ముఖ్యమైన స్టేషన్‌లతో పాటు గుల్బర్గా, వాడి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి స్టేషన్లలో నిలుస్తాయి.


జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏపీ కార్టూనిస్టుల సంఘం అధ్యక్షుడు బాచి

## జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టులకు ప్రాధాన్యత

విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: బెజవాడలో ముప్పయ్యేళ్లుగా ఎన్నో మహాసభలు జరిగాయి కానీ గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టుల్ని గుర్తించి, వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీధర బాచి(బాచి) అన్నారు. నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరాన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం బాచి మాట్లాడుతూ కలయికలు కరువైపోతున్న నేటి తరుణంలో నాలుగు రంగాలకు చెందిన సామాజిక సేవామూర్తులు ఒక్కచోట కలవడం, ఆత్మీయ కరచాలనం చేయడం అరుదైన అద్భుత సంగమం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కార్టూన్లపోటీ నిర్వహించడం, బహుమతులివ్వడం, ఆ కార్టూన్లన్నీ కలిపి ఒక ప్రత్యేక సంచికగా తేవడం తెలుగు కార్టూనిస్టులందరికి ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్టూనిస్టులు ఏవిఎమ్, పద్మ, మురళీధర్ పాల్గొన్నారు.

## జగన్ డిఎన్ఎలోనే విధ్వంసం అనే విషం

విజయవాడ, అక్టోబరు 21 పభాతవార్త ప్రతినిధి: ఎపిని ఐదేళ్ళు పట్టి పీడించిన భూతం లేనందున రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి చేసుకున్నారని టిడిపి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వైకాపా ఎన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఆగదనే నమ్మకం ప్రజల్లో కనిపించిందని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైకాపా నేతల మాటల్లో కనిపిస్తోందన్నారు. 'ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినందునే వైకాపా 151 నుంచి 11కి పడిపోయింది. ఇంకా రప్పా రప్పా అని విర్రవీగితే వచ్చే ఎన్నికల్లో ఆ 11 కూడా రావు. వైకాపా నేతలు రాజకీయ పార్టీని కాకుండా ఒక దొంగల ముఠాను నడుపుతున్నారు. జగన్ కుట్రలను ప్రజలు గ్రహించి వైకాపాను 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్ళీ పైకి లేవకుండా చేశారు. వైకాపా, జగన్ డిఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉంది. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం... వైద్యానికో, ఆపరేషన్‌కో నయమయ్యేది కాదు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులుగా మారి ఆ విషం మళ్ళీ రాష్ట్రానికి రాకుండా చూడాలి. గూగుల్ డేటా సెంటర్‌తో వైకాపా తేల పిల్లలు కూడా బాగుపడతారని తెలిసినా విషం చిమ్ముతున్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి దృష్టి మళ్ళించేందుకే నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్ర పన్నారు. అధికారం, డబ్బు కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరు. ఏపీ, అమరావతిపై విషం చిమ్మడం ఇకనైనా మానుకోకపోతే వైకాపాకు మళ్ళీ చావు దెబ్బ తప్పదు' అని యరపతినేని హెచ్చరించారు.

## నేరాలు తగ్గాయి

### పోలీసుల జోలికి వస్తే కాళ్లు విరగ్గొడతాం: ఏఎస్పీ రోహిత్



తాడిపత్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: విధుల్లో ఉన్న పోలీసుల జోలికి వచ్చినా, వారిని తాకినా అలాంటి వారి కాళ్లు విరగ్గొడతామని ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఘాటుగా స్పందించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. గత 9 నెలల్లో తాడిపత్రి పోలీసులు చూపిన సామర్థ్యాన్ని ప్రజల ముందు ఉంచాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తీవ్రమైన కేసుల విషయంలో 20 శాతం తగ్గించగలిగామని, గతేడాది 486 తీవ్రమైన నేరాల కేసులు నమోదైతే ఈ 9 నెలల్లో 402 తీవ్రమైన నేరాల కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. తాడిపత్రిలో ఇటీవల రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామని, ఇక్కడ ఎవరైనా రౌడీయిజం చేయాలనుకుంటే ఉపేక్షించేది లేదని, అశాంతి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు తమ తీరును మార్చుకోవాలని ఆయన పత్రికా ముఖంగా హెచ్చరించారు. బయటి నుంచి తాడిపత్రి పరిధిలోకి వచ్చి నేరాలకు పాల్పడతుంటే ఉపేక్షించేది లేదని, ఈ ఏడాది చాలా వరకు నేరశాతం తగ్గించగలిగామని ఆయన అన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు మీడియా, ప్రజల సహకారం చాలా అవసరమని ఆయన అన్నారు. రౌడీలు, రౌడీషీటర్లను నియంత్రించడానికి తాడిపత్రి పోలీసులు కట్టుబడి ఉన్నారని, వారిని, వారి అసాంఘిక పనులను ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

## టిడిపి వచ్చాకే తగ్గాయి

### ఏఎస్పీపై నిప్పులు చెరిగిన జెసి ప్రభాకర్‌రెడ్డి



తాడిపత్రి, అక్టోబరు 21 ప్రభాతవార్త: కొద్ది రోజులుగా జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్పీల మధ్య ఉన్న విబేధాలు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళవారం మరింత బహిర్గతమయ్యాయి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసన సభలో మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పోలీసు, సైనికుల సేవలను కొనియాడిన జేసీ ప్రభాకర్‌రెడ్డి ఉన్న ఫలంగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై విరుచుకు పడ్డారు. సోమవారం ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి విలేకరుల సమావేశంలో నేర నియంత్రణపై మాట్లాడిన తీరును ఖండిస్తూ జేసీ ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలో తానొచ్చాక నేరశాతం తగ్గిందని ఏఎస్పీ చెబుతున్నాడని, ఆయనొచ్చాక కాదు తెదేపా వచ్చాక నేరశాతం తగ్గిందని జేసీ తెలిపారు. గొడవ జరిగితే ఇంట్లో దాక్కుంటాడని, ఇలాంటి చెత్త ఏఎస్పీని ఎక్కడా చూడలేదని జేసీ ఘాటుగా వ్యాఖ్యానించారు. కానిస్టేబుల్, ఎస్సై, సీఐలు లేకపోతే బయటికి రాలేరని ఏఎస్పీని జేసీ విమర్శించారు. పెద్దవాళ్లను చూసి, ఎస్పీని చూసి ఊరుకున్నామని పేర్కొన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని దుయ్యబట్టారు. త్వరలో తాడిపత్రి ప్రజలతో సంతకాలు చేసి డీఐజీ, ఐజీలకు పంపుతామని జేసీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పని చేద్దాం



గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త: పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆకాశ్ కుమార్ జైశ్వాల్ పేర్కొన్నారు. రైల్వేలో నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం జోడించి సిసి కెమెరాల ఏర్పాటు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, సైబర్ సురక్ష, తదితరాలతో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ రోడ్డులోని పోలీసు అమరవీరుల స్థూపంవద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల గౌరవార్థం స్మృతి పరేడ్ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ సిఐలు, ఎస్ఐలు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి నేత రామ్మూర్తిగౌడ్‌కు ఎంపి ఆర్ కృష్ణయ్య పరామర్శ

**హైదరాబాద్ అక్టోబరు 21, ప్రభాతవార్త:** బీసీ ఉద్యమా నేత, బిసి సంక్షేమ సంఘం విద్యార్థి నేత అనంతుల రామ్మూర్తిగౌడ్‌ను బిసి జెఎసి చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పరా మర్శించారు. బిసి బంద్ సందర్భంగా పోలీసుల అరెస్టు అనంతరం అనారోగ్యానికి గురైన, ఆయన శిష్యుడిగా ఎదిగిన రామ్మూర్తిగౌడ్‌ను కృష్ణయ్య పరామర్శించి అరోగ్య సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బిసి రిజర్వే షన్లు, ఉద్యమ నేపథ్య వ్యూహాలను వివరించారు.



## ఎపిలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



విజయవాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్‌డిపి) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది.

#### ఎన్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లోని కేంద్రాలు సిద్ధం

ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పిపిపి విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పిపిపి విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

#### ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు...

"ఒక్కొక్క కేంద్రంలో 5 చొప్పున ఆధునిక రక్త శుద్ధి యంత్రాలు అందుబాటులోకొస్తాయి. ప్రతి కేంద్రానికి అనుబంధంగా ప్రత్యేకంగా ఆర్వోప్లాంటు ఉంటుంది. ఈ కొత్త కేంద్రాల ఏర్పాటువల్ల డయాలసిస్ కోసం కిడ్నీ (మూత్రపిండాలు) రోగాలతో బాధపడేవారు దూర ప్రాంతాలకు వ్యయప్రయాసలతో వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. సకాలంలో రక్త శుద్ధి జరగడంవల్ల వారికి ఆరోగ్య సమస్యలు కూడా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ప్రజాప్రతినిధులు, రోగుల విజ్ఞప్తి మేరకు పైన పేర్కొన్న ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు" మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

#### డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా..

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పిపిపి విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 202425 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారు.

#### పిఎంఎన్‌డిపి ద్వారా...

ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్‌డిపి) ఆధ్వర్యంలో 59 దయాలసిస్ కేంద్రాలు వనిచేస్తున్నాయి. వీటి ద్వారా కూడా అధిక సంఖ్యలో రోగులకు 4,95,186 సార్లు డయాలసిస్ జరిగింది. ఈ కేంద్రాలు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీల్లో ఉన్నాయి. వైద్యుల సిఫారసు మేరకు రోగులకు సగటున నెలకు 6 నుంచి 8 సార్లు ఉచితంగా రక్తశుద్ధి చేస్తున్నారు. గడచిన 2024–25 ఆర్థిక సంవత్సరంలో డయాలసిస్ చేయించుకున్న కిడ్నీ రోగుల కోసం కూటమి ప్రభుత్వం రూ.164 కోట్లు వ్యయం చేసింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ.110 కోట్లు, ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రూ.54 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టింది.

## అతి వేగానికి బాలుడు బలి

### గుండెలవిసేలా రోదించిన తండ్రి



జోయల్(ఫైల్)

**నార్సింగి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** కారు డ్రైవర్ అతి వేగానికి రెండేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగికి చెందిన నవీన్ కుమార్ తన రెండేళ్ల కుమారుడు జోయల్‌ను వెంట తీసుకెళ్లి దీపావళి షాపింగ్ చేసుకొని, తిరిగి వస్తుండగా మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వెనుక నుంచి కారు వీరి ద్విచక్ర వాహనంను ఢీకొంది. ఈ సంఘటనలో తండ్రి, కుమారుడు ఎగిరి కింద పడ్డారు. కుమారుడికి తీవ్ర రక్తస్రావం అవడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. కన్న కొడుకు తన చేతుల్లోనే కన్నుమూయడంతో ఆ తండ్రి హృదయం ముక్కలైంది. అప్పుడే నీకు నూరేళ్లు నిండాయా బిడ్డా అంటూ ఆ తండ్రి గుండెలు అవిసేలా రోధించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహంను పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్‌గా గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## త్వరలో భారత్‌కు నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు త్వరలోనే భారత్ పర్యటనకు రానున్నారు. దీపావళి పురస్కరించుకుని భారత ప్రధాని మోడీకి, దేశ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. "దీపావళి పండుగ గొప్ప దేశానికి ఆశ, శాంతి, శ్రేయస్సు తీసుకురావాలి. ఇరు దేశాల మధ్య శాశ్వత స్నేహం కొనసాగాలి" అని ఆకాంక్షించారు. ఈ మేరకు నెతన్యాహు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'భారతదేశం అంతటా లక్షలాది మంది చీకటిపై విజయానికి గుర్తుగా దీపాలను వెలిగిస్తారని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు ప్రకాశింపజేయాలి. ఈ దీపాల పండుగ ప్రకాశవంతమైన రేపటిపై విశ్వాసం ఉంచడానికి మనందరికి స్ఫూర్తినివ్వాలి' అని పేర్కొంటూ నెతన్యాహు రాసుకొచ్చారు. ఇదే సందర్భంలో ఈ ఏడాది ఆఖరులో భారత పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ సోదరుడు నరేంద్రమోడీతో సమావేశం కావడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

## ట్రంప్- పుతిన్ భేటీ వాయిదా

ఉక్రెయిన్– రష్యా మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరావడం లేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో డొనాల్డ్ ట్రంప్ భేటీ కావాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ట్రంప్– పుతిన్ భేటీకి సంబంధించి వ్యవహారాలపై ఇరు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నిరవధికంగా వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో ట్రంప్ భేటీ వాయిదా పడినట్లు అమెరికా మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జైలుకు..



**పారిస్, అక్టోబరు 21:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ ఐదేళ్ల శిక్ష నిమిత్తం మంగళవారం జైలుకెళ్లాడు. తన ఎన్నికల ప్రచారానికి లిబియా నియంత గడాఫీ నుంచి అక్రమంగా నిధులు సమ కూర్చుకునేందుకు కుట్ర పన్నినందుకు సర్కోజికి ఆ దేశ న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. అందులో భాగంగానే మంగళవారం పారిస్‌లోని తన విల్లా నుండి తన భార్య కార్లా బ్రూని చేయి పట్టుకుని బయటకు రాగా, డజన్ల కొద్దీ పోలీసు అధికారుల భద్రత నడుమ మోంట్‌పర్నాస్సే జిల్లాలోని 19వ శతాబ్దపు జైలుకు వెళ్లారు. మరోవైపు జైలు శిక్ష విధింపుపై పైకోర్టులో అప్పీల్ చేశాడు. ఆ పిటిషన్‌పై ఇంకా విచారణ ప్రారంభం కాలేదని అతడి న్యాయవాది క్రిస్టోఫ్ ఇంగ్రెయిన్ తెలిపారు. సర్కోజి జైలు నుంచి త్వరలోనే నిర్దోషిగా విడుదలవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. 2007-2012 మధ్య కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిగా నికోలస్ సర్కోజీ కొనసాగిన విషయం తెలిసిందే.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు ఆర్డినెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉన్న వారు అనర్హులు అనే నిబంధనను ఎత్తివేసేందుకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గరిష్ట సంతానం నిబంధనను ఎత్తివేస్తూ ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21ను సవరించేందుకు అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి,ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ జారీ చేయటమే ప్రత్యామ్నాయం. ఈ మేరకు రెండు రోజుల్లో ఆర్డినెన్స్‌కు సంబంధించిన ఫైల్‌ను గవర్నర్‌కు పంపి ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ఆర్డినెన్స్ ఆమోదం పొందితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న అనేక మంది ఆశావహులకు ఊరటగా మారనుంది.

## రియాజ్ ఎన్‌కౌంటర్



### నాలుగు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన రియాజ్

### పోలీసులపై దాడికి యత్నించడంతోనే ఎదురు కాల్పులు: డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టో 21, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన సిసి ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన నేర గాడు రియాజ్ (24) సోమవారం మధ్యాహ్నం పోలీసుఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఆదివారం సాయం త్రం రియాజ్‌ను అతి కష్టంలో పట్టుకున్న పోలీసులు ఈ క్రమంలో గాయపడ్డ ఆ నేరగాడికి వైద్యం చేయించేందుకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాజ్ ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడగా అతని మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా రియాజ్‌కు వైద్యం చేస్తున్న క్రమంలో అతనికి ఎక్స్‌రే తీస్తున్న సమ యంలో ఆసుపత్రిలో భద్రత నిమిత్తం వున్న ఏఆర్ గన్ మెన్ నుంచి తుపాకి లాక్కుని పోలీసులకు కాల్పులు జరిపి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రియాజ్ ఆసుప త్రిలో ఎక్స్‌రే యూనిట్ వద్ద చనిపోయాడు.

రియాజ్ పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన విషయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పోలీసులు ధృవీకరించారు.కాగా రియాజ్ చనిపోయిన ప్రభుత్వ ఆసు పత్రిలోని ఎక్స్‌రే యూనిట్‌ను కొన్ని గంటల పాటు పోలీసులు సీజ్ చేశారు. ఎన్‌కౌం టర్ జరిగిన స్థలాన్ని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో పాటు అదనను ఎస్పి బస్వారెడ్డి ఇతర అధికారులు సందర్శించారు. కాగా రియాజ్ ఎన్‌కౌంటర్‌పై డిజిపి శివధర్ రెడ్డి స్పందిస్తూ అతన్ని పట్టుకునేందుకు పోలీసులతో పాటు స్థానికులు తీవ్రంగా కష్టపడ్డారని తెలిపారు. ఈ క్రమంలో రియాజ్ తనను పట్టుకునేందుకు వచ్చిన ఆసిఫ్ అనే వ్యక్తిపై కత్తితో దాడిచేయగా అతను తీవ్రంగా గాయపడ్డారని, దీని తరువాత రియాజ్ ను పట్టుకున్నామని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో రియాజ్‌కు గాయాలు కాగా వాటికి వైద్యం చేయించేందుకు ఆసుపత్రిలో చేర్పించామని. ఆ సమయంలో ఆసుపత్రిలో అద్దాలు పగులగొట్టి రభస చేశాడని, భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ వద్ద తుపాకిని లాక్కుని కాల్పులకు యత్నించగా స హచర సిబ్బంది ఎదురు కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో రియాజ్ చనిపోయాడని ఆయన తెలిపారు. ఒకవేళ రియాజ్ తుపాకితో కాల్పులు జరిపివుంటే మరింత మంది మరణించి వుండేవారని ఆయన తెలిపారు.



రియాజ్ (ఫైల్)

#### తెల్లవారుజామున రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం

ఇదిలావుండగా పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నేరగాడు రియాజ్ మృతదేహానికి సోమవారం అర్థరాత్రి సమయంలో జిల్లా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో పట్టణంలోని స్మశానవాటికలో కుటుంబ సభ్యుల స మక్షంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా రియాజ్ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం సుమోటోగా విచారణకు స్వీకరించింది. రి యాజ్ ఎన్‌కౌంటర్‌పై మానవ హక్కుల వేదిక అం తకు ముందు హక్కుల సంఘంలో పిటిషన్ దాఖలు చేసి దీనిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచార ణ చేయించాలని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేయాలని కోరింది. కాగా ఈ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర మానవ హక్కుల సంఘం మ ంగళవారం సుమోటోగా విచారణకు స్వీకరించింది. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా దీనిపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మానవ హ క్కుల సంఘం ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన అన్ని వివరాలు, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఐఆర్ కాపీ నవంబ ర్ 24వ తేదీలోగా సమర్పించాలని పోలీసులను సంఘం ఆదేశించింది.

## కానిస్టేబుల్ ప్రమోద్‌పై రియాజ్ దాడి... ఎన్‌కౌంటర్ పరిణామాలు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నిజామాబాద్ పట్టణ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ దారుణ హత్య, ఈ హత్యకు కారకుడైన నేరగాడు రియాజ్ ఎన్‌కౌం టర్, ఆ తరువాత జరిగిన పరిణామాలు వరు సగా ఇలావున్నాయి

1. ఈ నెల 17వ తేదీ రాత్రి రియాజ్ అనే పాత నేరగాడిని సిసిఎస్ కానిస్టే బుల్ ప్రమోద్ తన బైక్‌పై మరో యువకుడితో కలిసి పోలీసు స్టేషన్‌కు తీసుకువస్తుండగా దాడిచేశాడు. ఈ దాడి లో ప్రమోద్ చనిపోగా మరో యువకుడు గాయపడ్డాడు.
2. కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్యచేసిన నేరగాడు రియాజ్ కోసం 18వ తేదీ ఉదయం నుంచి ఎనిమిది బృందాల పోలీసుల గాలింపు, డ్రోన్లతో పర్యవేక్షణ.
3. ఈ నెల 19వ తేదీన అతి కష్టంతో పాత లారీ క్యాబిన్‌లో వుండగా రియాజ్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో తనను పట్టుకునేందుకు పోలీసులతో పాటు వచ్చిన ఆసిఫ్ అనే వెల్డర్‌ను కత్తితో పొడిచి రియాజ్ గాయపరిచాడు. ఈ క్రమంలో రియాజ్‌కు కూడా గాయాలు అవడంతో అత న్ని ఆసుపత్రికి తరలింపు. తనను పోలీసులు పట్టుకోగానే స్పందించాలని తన అనుచరులకు రియాజ్ పిలుపు. ఈ నేపథ్యంలోనే రియాజ్ పట్టుబడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్.
4. సోమవారం అంటే ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం రియాజ్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలో భాగంగా ఎక్స్‌రే తీస్తుండగా ఆసుపత్రి గది అ ద్దాలు పగులగొట్టి భద్రతగా వున్న ఏఆర్ కానిస్టేబుల్ తుపాకి లాక్కుని కాల్పులకు యత్నించాడు. పోలీసులు వెంటనే స్పందించి కాల్పులు జరపడం తో రియాజ్ ఆసుపత్రిలో ఎక్స్ రే యూనిట్ వద్ద హతమయ్యాడు.
5. రియాజ్ మృతదేహం వున్న ప్రాంతాన్ని కొన్ని గంటల పాటు సీజ్ చేసిన పోలీసులు.
6. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రియాజ్ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చ్యూరీకి తరలింపు.
7. అర్థరాత్రి ఒంటి గంట నుంచి రెండు గంటల సమయంలో రియాజ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహణ.
8. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు రియాజ్ మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగింత.
9. మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో స్థానిక స్మశానవాటికలో రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి.
10. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా నిజామాబాద్ పట్టణంలో భారీగా పోలీసుల మొహరింపు.
11. మంగళవారం సాయంత్రం రియాజ్ ఎన్‌కౌంటర్ గురించి డిజిపి శివధర్ రెడ్డి మీడియాకు వివరాల వెల్లడి.

## టాటాట్రస్ట్స్ ట్రస్టీగా వేణుశ్రీనివాసన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** టాటా ట్రస్ట్స్ ట్రస్టీగా వేణు శ్రీనివాసన్ పునర్నియ మితులయ్యారు. ఆయన జీవితకాలం ట్రస్టీగా వ్యవహరించేందుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాసన్ పదవీకాలం అక్టోబర్ 23తో ముగియనున్న నేపథ్యంలో ఆయనను జీవితకాలం కొనసాగేలా నిర్ణయం తీసుకు న్నారు. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో టాటా ట్రస్టీలు, మిస్త్రీ కుటుంబానికి మధ్య భిన్నాభిప్రాయలు ఉన్న సమయంలో ఈ నియామకం చోటు చేసుకోవడం గమనార్హం. అయితే ఈ నిర్ణయంపై టాటా ట్రస్ట్స్ అధికారికంగా వ్యాఖ్యానిం చేందుకు నిరాకరించింది. మరోవైపు, వేణు శ్రీనివాసన్ నియామకం నేపథ్యం లో ఇప్పుడు అందరి దృష్టి మిస్త్రీ కుటుంబానికి చెందిన మెహ్లీ మిస్త్రీ పునర్ని యామకంపై పడింది. ఆయన పదవీకాలం అక్టోబర్ 28న ముగియనుంది. ఆయన కొనసాగింపుపై అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఉత్కంఠ నెలకొంది. టాటా ట్రస్ట్స్‌కు దశాబ్దాల పాటు రతన్ టాటా ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన సమయంలో టాటా ట్రస్ట్స్‌కు, గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్‌కు మధ్య మంచి సమన్వయం ఉండేది. రతన్ టాటా మరణానం తరం గత ఏడాది అక్టోబర్‌లో టాటా ట్రస్ట్స్‌కు నోయల్ టాటా ఛైర్మన్‌గా నియ మితులయ్యారు. టాటా సన్స్‌లో రతన్ తీసుకున్న ఏ నిర్ణయానికి ట్రస్టీలు గానీ, నామినీ డైరెక్టర్లు గానీ అడ్డుపడిన దాఖలాలు లేవు. అయితే ఆ తర్వాత నోయల్ చేసే ప్రతి పనిని ట్రస్టీలు తప్పుబడుతున్నారని సమాచారం. మెహ్లీ మిస్త్రీ కొన్ని నిర్ణయాలను వ్యతిరే కించారు. టాటా సన్స్ బోర్డులో కొత్తడైరెక్టర్ల నియామకాల అంశంలో ట్రస్టీల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రస్టీల అంశం చర్చనీయాంశమైంది.

## మావోలను పూర్తిగా నిర్మూలిస్తాం

### ఢిల్లీలో పోలీస్ స్మారక స్థూపం వద్ద బండి సంజయ్ శ్రద్ధాంజలి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 21:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఢిల్లీలోని చాణిక్య పురి జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీసుల అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పోలీస్ అమరవీరులను స్మరిస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పోలీసు వీరులారా మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. మీ ధైర్య, సాహ సాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడుస్తాం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనేనని పేర్కొన్నారు. బుల్లెట్‌ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు. బుల్లెట్ ద్వారా సాధించిది ఏమీ లేదు. ప్రపంచవ్యాప్తంగా బ్యాలెట్‌కు, బుల్లెట్‌కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమేనని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతి రేకిస్తోంది. ప్రధానినరేంద్ర మోదీ ఆధ్వర్యంలో హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుందన్నారు. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం, రాబోయే మార్చినాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యమన్నారు.

22-10pg10 12 ONG_22-10pg10.qxd 10/21/2025 10:30 PM Page 1



## ఆసియా యూత్ గేమ్స్‌లో..
# కనిష్కకు రజతం, ఖుషీ, అరవింద్ కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025, భారత్ టీనేజర్లు కురాష్‌లో కనిష్క బిధురి రజతం, అరవింద్, ఖుషీ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. దీంతో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఈ యూత్ గేమ్స్‌లో పద్నాలుగేళ్ల కనిష్క బిధురి, అరవింద్, ఖుషీ అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. బాలికల 52 కిలోల విభాగంలో పోటీ పడుతున్న కనిష్క, ఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన కరిమోవా ముబినాబోను చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె అంతకుముందు ఎగ్జిబిషన్ వరల్డ్ బహ్రెయిన్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో థాయిలాండ్‌కు చెందిన ఖుండీ వారట్చాయను యోన్‌బోష్ చేతిలో ఓడించింది. అలాగే యువ భారత ఆటగాడు ఆధిపత్య ఫామ్‌ను ప్రదర్శించాడు. సెమీఫైనల్లో జలాలోద్దీన్ సెటాయేష్‌పై ఖలోల్ 10-0 తేడాతో విజయం సాధించి టైటిల్ పోరులోకి దూసుకెళ్లాడు. బాలుర 83 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్‌లో దవ్లాట్‌జోడాపై 10-0 తేడాతో విజయం సాధించి అరవింద్ కాంస్య పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన గోలిబోవ్ షోహ్జహోన్ చేతిలో 0-10 తేడాతో ఓడిపోయాడు. కానీ యూత్ గేమ్స్ ఫార్మాట్‌లో కాంస్య పతక ప్లేఆఫ్‌లు లేనందున అతను ఇప్పటికీ పోడియం ఫినిషింగ్‌ను పొందాడు. అంతకు ముందు మహిళల 70 కిలోల విభాగంలో 15 ఏళ్ల ఖుషీ కాంస్య పతకంతో కురాష్‌లో భారత ఖాతా తెరిచింది, ఖండాంతర దశలో సాంప్రదాయ మార్షల్ ఆర్ట్‌లో భారత బృందానికి బలమైన ప్రదర్శన ఇచ్చింది.






## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రీకోరోమన్ రెజ్లర్లు
# నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025, అండర్ 23లో నలుగురు భారతీయ గ్రీకోరోమన్ రెజ్లర్లు ప్రారంభ రౌండ్‌లోనే నిష్క్రమించారు. సెర్బియాలోని నోవి సాడ్‌లో జరిగి ఈ ఛాంపియన్‌షిప్‌లో గ్రీకోరోమన్ విభాగంలో భారతదేశం యొక్క ప్రచారం నిరాశపరిచింది. పోటీలో ఉన్న నలుగురు భారతీయ రెజ్లర్లు వారి ప్రారంభ రౌండ్ పోటీల్లో ఓటమి చెందారు. గౌరవ్ (63 కిలోలు), అంకిత్ (77 కిలోలు), రోహిత్ బురా (87 కిలోలు), జోగిందర్ రథీ (130 కిలోలు)లతో కూడిన భారత జట్టు క్వాలిఫికేషన్, (రౌండ్‌ఆఫ్16) దశలను దాటలేకపోయింది. వారి ప్రత్యర్థులపై ఏకపక్ష పరాజయాలను చవిచూసింది. గౌరవ్ 63 కిలోల 1/8 రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన కుట్టుబెక్ ఎ అబ్దురజాకోవ్‌తో తలపడ్డాడు. కానీ సాంకేతిక ఆధిపత్యం కారణంగా వెనుకబడ్డాడు. అలాగే 77 కిలోల విభాగంలో అంకిత్ సెర్బియాకు చెందిన జలన్ పెక్ చేతిలో ఓడిపోయాడు. మరో భారత రెజ్లర్ రోహిత్ బురా 87 కిలోల అర్హత రౌండ్‌లో అమెరికాకు చెందిన పేటన్ జె జాకబ్సన్‌తో 0-9 తేడాతో పరాజయం పాలయ్యాడు. హెవీవెయిట్ 130 కిలోల విభాగంలో జోగిందర్ రథీ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన డామిర్ఖోన్ రఖ్మాటోవ్ చేతిలో ఓడిపోయాడు. ఈ ముందస్తు నిష్క్రమణలతో, రెపిచేజ్ ద్వారా పోటీలోకి తిరిగి ప్రవేశించాలనే రెజ్లర్ల ఆశలు ఇప్పుడు వారి విజేతలు టోర్నమెంట్‌లో ఎంత దూరం ముందుకు వెళ్తారనే దానిపై ఆధారపడి ఉంటాయి.

# దక్షిణాఫ్రికా ఎదురీత
## 185 రన్స్ ఆధిక్యంలో పాకిస్థాన్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా ఎదురీదుతోంది. రెండో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 4 వికెట్లు నష్టానికి 185 పరుగులు చేయడంతో పాక్ స్కోరుకు ఇంకా 148 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ )32), ర్యాన్ రికెల్టన్ (14), టోనీ డి జోర్జి (55), డైవాల్డ్ బ్రెవిస్ (0) ఔట్ కాగా, ట్రిస్టన్ స్టబ్స్ (68), కైల్ వెరిన్ (10) క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో ఆసిఫ్ ఆఫ్రిది 2, షాహిన్ ఆఫ్రిది, సాజిద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అంతకు ముందు కేశవ్ మహారాజ్ (42.4-5-102-7) చెలరేగడంతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులకు ఆలౌట్ అయింది. అబ్దుల్లా షఫిక్ (57), షాన్ మసూద్ (87), సౌద్ షకీల్ (66) అర్థ సెంచరీలతో రాణించారు. సల్మాన్ అఘా (45) ఫర్వాలేదనిపించాడు. సైమన్ హార్మర్ 2, రబాడ ఒక వికెట్ తీశారు. ఇకపాక్‌ను ఓ మోస్తరు స్కోరుకు పరిమితం చేశాక తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా ఆదిలోనే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ వికెట్ కోల్పోయింది.

ఆ తర్వాత కొద్ది సేపటికే మార్క్రమ్ కూడా ఔటయ్యాడు. ఈ దశలో స్టబ్స, జోర్జి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో వీరిద్దరూ 3వ వికెట్‌కు 113 పరుగులు జోడించారు. అయితే ఆట చివరి అర్థ గంటలో దక్షిణాఫ్రికా తడబడబాటుకు లోనైంది. ఆస ిఫ్ ఆఫ్రిది చెలరేగడంతో 4 రన్స్ వ్యవధిల సెట్ బ్యాటర్ జోర్జి, అప్పుడే నక్రీజులోకి వచ్చిన విధ్వంసకర ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ వికెట్లు కోల్పోయింది. స్టబ్స్, వెరిన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి రెండో రోజు ఆటను ముగించారు.

# భారత్‌కు డూ ఆర్ డై
## మహిళల వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ లాస్ట్ ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 సెమీఫైనల్ కోసం పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఈ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు భారత్ చేరే మార్గాలు మూసుకుపోతున్నాయి. టోర్నమెంట్ తజాగా జరిగిన 20వ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి, సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించిన మూడవ జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. శ్రీలంక, పాకిస్తాన్‌లను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. విజయానికి దగ్గరగా వచ్చిన తర్వాత దక్షిణాఫ్రికాపై ఓటమి చెందింది. తదుపరి ఆస్ట్రేలియాపై 300 కంటే ఎక్కువ లక్ష్యాన్ని కాపాడుకోలేక పోయింది. తాజాగా భారత్ ఇంగ్లాండ్‌పై 4 పరుగుల తేడాతో పరాజయం చెందింది. ఈ ఓటమి భారతదేశం సెమీఫైనల్‌కు చేరుకునే మార్గాన్ని కష్టతరం చేసింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ తమ సెమీఫైనల్ బెర్తులను దక్కించుకున్నాయి. ఇక ఇప్పుడు, ఒకే ఒక స్థానం మిగిలి ఉంది. ఈ స్థానానికి భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. భారత్ తదుపరి మ్యాచ్ ఈ నెల 23న న్యూజిలాండ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో వారి చివరి లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, సులభంగా సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. అయితే, భారత్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోతే, తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓటమి చెందాల్సి ఉంటుంది. తరువాత బంగ్లాదేశ్‌ను ఓడించినట్లయితే భారత్ సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోతే, న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌ను ఓడిస్తే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంటుంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లు మరియు +0.526 నెట్ రన్ రేట్‌తో భారత్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. న్యూజిలాండ్ కూడా నాలుగు పాయింట్లను కలిగి ఉంది. కానీ దాని నెట్ రన్ రేట్ 0.245. దీని వలన న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ భారత్‌కు డూఆర్‌డై పోటీగా మారింది. గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం.

# నంబర్ 1 బ్యాటర్‌గా స్మృతి
## మహిళల వన్డే బౌలింగ్ టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ



**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో స్థిరమైన ప్రదర్శనల తర్వాత, భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఐసీసీ మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ స్వల్ప తేడాతో ఓడిపోయి నప్పటికీ, స్మృతి అద్భుతమైన 88 పరుగులు చేసింది. ఈ ఫామ్ ఆమె నంబర్ 1 ర్యాంక్ వన్డే బ్యాట్స్‌మన్‌గా తన ఆధిక్యాన్ని 83 పాయింట్లకు పెంచుకోవడానికి సహాయపడింది. ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ అలిస్సా హీలీ ఒక స్థానం ఎగబాకి 3వ స్థానానికి చేరుకోగా, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ ఒక స్థానం ఎగబాకి 9వ స్థానానికి చేరుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 3 స్థానాలు ఎగబాకి 15, ఆస్ట్రేలియాకు చెందిన ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఐదు స్థానాలు ఎగబాకి 17, ఇంగ్లాండ్ అనుభవజ్ఞురాలు హీథర్ నైట్ 15 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నారు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో, ఇంగ్లాండ్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ వన్డే బౌలర్ల జాబితాలో ఆధిపత్యం కొనసాగుతోంది. ఐదు ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన తర్వాత భారత్‌కు చెందిన దీప్తి శర్మ 3 స్థానాలు ఎగబాకి 3వ స్థానానికి, ఆస్ట్రేలియా స్పిన్నర్ అలానా కింగ్ 2 స్థానాలు ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది. ఆల్ రౌండర్లలో ఆస్ట్రేలియా ప్లేయర్ యాష్ గార్డ్నర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపత్తు ఒక స్థానం ఎగబాకి ఏడో స్థానానికి చేరుకుంది.

# దసరా, దీపావళికి రూ.6 లక్షల కోట్ల వ్యాపారం!



వాణిజ్యం

## దేశ రిటైల్ చరిత్రలోనే సరికొత్త రికార్డు: క్యాయిట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దసరా, దీపావళి పండగ సీజన్‌లో ఈ ఏడాది భారత రిటైల్ మార్కెట్ సరికొత్త రికార్డు సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరిగిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవలరంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం. పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీఅమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారంతగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు. పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, ఒకమోస్తరు పట్టణ ప్రాంతాలనుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచిందని సీఏఐటీ వెల్లడించింది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

# మరోసారి పసిడిధరలు పైపైకి!



**ముంబయి, అక్టోబరు 21:** బంగారంధరలు మళ్లీ షాకిస్తున్నాయి. రెండురోజులు శాంతించినధరలు దీపావళి ముగియగానే తన పంథాను మళ్లీప్రారంభించింది. మళ్లీ జెట్ స్పీడ్‌తో ధరలు పెరుగుతున్నాయి. తులం బగారం మంగళవారం రూ.2080 పెరిగింది. వెండిమాత్రం కిలో వెండిపై రూ.2వేలవరకూ తగ్గింది. 24 క్యారెట్ల పదిగ్రాముల పసిడి ధర ఒక్కసారిగా 1,34,500 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాములధరపై రూ.1900 పెరిగి రూ.1,21,700 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారెట్ల పదిగ్రాములధరపై 1560పెరిగి రూ.99,580 వద్దట్రేడ్ అయింది. వెండిదరలు కూడా కిలో వెండి రూ.1,70లక్షల వద్దట్రేడ్‌అవుతోంది. చెన్నై, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.88 లక్షల వద్దట్రేడ్ అవుతుంటే ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తాల్లో రూ.1.70లక్షల వద్దట్రేడ్ అవుతోంది. సోమవారం 24 కేరట్లు రూ.1.31,600 పలికితే మంగళవారం 1,34,500కి చేరింది. 22 క్యారెట్లు రూ.1.21 లక్షలుగా ఉంది. కిలోవెండి సోమవారం రూ.1,67,300కిచేరితే మంగళవారం రూ.1,71,200కిపెరిగింది. గతవారంలోనే 1.85 లక్షలవరకూ పెరిగిన వెండికొంతమేర తగ్గుతూ వచ్చింది. అంతర్జాతీయ విపణిలో ఔన్స్ బంగారం 4335 డాలర్లుగా ఉంది.ఔన్స్ వెండి 31 డాలర్లుగానే ఉంది. ఇదిలా ఉంటే 2027 నాటికి బంగారంధర తులం ఒక్కొంటికి రూ.2 లక్షలుదాటే అవకాశం ఉందని అంచనా. ఇదేతీరు

# లాభాల్లోముగిసిన 'విక్రమ్ సంవత్ ట్రేడింగ్'

**ముంబయి,అక్టోబరు 21:** దీపావళి పర్వదినం, కొత్త హిందూ క్యాలెండర్ సంవత్సరం 'విక్రమ్ సంవత్ 2082' ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లకు శుభం, సంపద కలుగుతాయన్న నమ్మకంతో ఏటా నిర్వహించే ఈ గంట ట్రేడింగ్‌లో సూచీలు స్వల్పంగా పుంజుకున్నాయి. దీంతో మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 62.97 పాయింట్లు లాభపడి 84,426.34 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 25.45 పాయింట్లు పెరిగి 25,868.60 వద్ద ముగిసింది. అయితే, బ్యాంక్ నిఫ్టీ మాత్రం దీనికి భిన్నంగా 26 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 58,007.20 వద్ద ముగిసింది. ఈ సెషన్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ షేర్లు ప్రధానంగా లాభపడగా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, మెటల్, ఫార్మా, ఆటో, ఎనర్జీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు బ్యాంకింగ్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ సూచీలు స్వల్పంగా క్షీణించాయి.




మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 100 సూచీ 0.11శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.52 శాతం మేర లాభపడ్డాయి. మార్కెట్‌లో ట్రేడింగ్ పరిమాణం తక్కువగా ఉన్నప్పటికీ, సూచీలు కీలక మద్దతు స్థాయిలపైన నిలదొక్కు కోవడం ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపుతోందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సాంకేతికంగా నిఫ్టీ 25,800 పైన ఉన్నంతవరకు మార్కెట్ బుల్లిష్‌గానే ఉంటుంది. 26,000-26,300 స్థాయిని దాటితే సరికొత్త జీవనకాల గరిష్ఠాలను చూసే అవకాశం ఉందని వారు అంచనా వేశారు. మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 2:45 గంటల వరకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈతో పాటు అన్ని ప్రధాన ఎక్స్ఛేంజీలలో ఈ ప్రత్యేక సెషన్ జరిగింది.

# 3నెలల కనిష్టానికి కీలకరంగాల ఉత్పత్తి!



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్‌లోని కీలకంగా ఉన్న ఎనిమిది రంగాల్లో వృద్ధి మూడునెలల కనిష్టానికి నమోదయింది. సెప్టెంబరులో 3శాతం వృద్ధినిమాత్రమే నమోదుచేసింది.వాణిజ్యశాఖ సవరించిన అంచనా లను మంగళవారం విడుదల చేసింది. గతంలో సవరించిన వృద్ధి అంచ నాలు 6.5శాతంగా ప్రకటించిన మంత్రిత్వశాఖ వాస్తవ గణాంకాలు విడు దలచేసింది. బొగ్గు ఉత్పత్తిలో మైనస్ 1.2శాతం, ముడిచమురు మైనస్ 1.3 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు మైనస్ 3.7శాతం, వరకూ క్షీణించాయి. ఇక సహజవాయు ఉత్పత్తి కూడా వరుసగా 15వనెలలో మైనస్ 3.8శాతం నమోదయింది. సెప్టెంబరులో ఎనిమిది కీలక రంగాలు అంటే ఐసిఐ ప్రకారం చూస్తే వృద్ధి 2.4శాతంగా ఉంది. మొదటి ఆరునెలల్లో అంటే ఏప్రిల్‌నుంచి సెప్టెంబరు వరకూ చూస్తే 2.9శాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది 4.3శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే. ఇతర మౌలికవనరుల రంగాల్లో ఎరువుల పరంగా 1.6శాతం, సిమెంట్ 5.3శాతం,విద్యుత్ 2.1శాతం చొప్పున నమోదయింది. సిమెంట్‌ఉత్పత్తి మాత్రం2024 అక్టోబరునుంచి మందగమనంగానే ఉంది.

# రూ.10 లక్షలు దాటిన డిపాజిట్లపైనా ఐటి నజర్!




**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఆదాయపు పన్ను ఎగవేతలపై దృష్టిసారించే ఐటిశాఖ ఇపుడు సాధారణ పౌరుల డిపాజిట్ ఖాతాలపైనా నిఘా పెంచింది. నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ ఉన్న ఆదాయం గుర్తించి భారీవ్యత్యాసం ఉంటే నోటీసులు జారీచేసి వివరణ కోరుతోంది. నగదు లావాదేవీల పరంగా ఒక ఏడాదిలో మీ అన్ని పొదుపు ఖాతాల్లో రూ.10 లక్షలకంటే ఎక్కువ నగదు జమచేస్తే బ్యాంకులు ఐటిశాఖ దృష్టికి తీసుకెళ తాయి. ఆసొమ్ము ఎక్కడినుంచి వచ్చిందో కూడా రుజువుచేయాల్సి వస్తోంది. అలాగే క్రెడిట్‌కార్డు వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు క్రెడిట్‌కార్డు కంపెనీలు ఐటి దృష్టికి తెస్తాయి. అలాగే లక్ష రూపాయలకంటే ఎక్కువ చెల్లింపు నగదురూపంలో చేస్తే అదికూడా ఐటి నజర్ పడుతుంది. 30 లక్షలకంటే ఎక్కువ విలువైన స్థిరాస్థిని కొనుగోలుచేసినా, విక్రయించినా ఆ సమాచారం రిజిస్ట్రార్ ఆఫీసు ఐటి విభాగానికి పంపిస్తుంది. అలాగే కొంతకాలంగా నిష్క్రియగా ఉన్న బ్యాంకు ఖాతా తిరిగి యాక్టివ్ అయి మరిన్ని లావాదేవీలుచేస్తే ఐటి అధికారులకు అనుమానాలు పెరుగుతాయి. అధిక విలువలున్న విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటిఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం తదితర పరిస్థితులుకూడా ఐటిశాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.



# పనిఒత్తిడి, భారం వల్లే టిసిఎస్‌లో లేఆఫ్‌లు!
## కృత్రిమమేధ, ట్రేడ్ ట్యారిఫ్‌ల ప్రభావం

**హైదరాబాద్, అక్టోబరు 21:** ఐటిసేవల దిగ్గజం టిసిఎస్‌లో సెప్టెంబరు త్రైమాసికంలో 20 వేల మందికి ఉద్వాసన పలికింది. కంపెనీ గణాంకాలే ఇందుకు స్పష్టం అవుతున్నాయి. టిసిఎస్ చరిత్రలో ఇంత భారీ ఎత్తున హెడ్‌కౌంట్ తగ్గించిన చరిత్రలేదు. ఉద్యోగులు కంపెనీలు మారిపోతుండటంవల్లకొంద, స్వచ్ఛందంగా లేఆఫ్‌కు మ్మతించడం మరికొంతవల్ల ఉద్యోగులు 20 వేలమందివరకూ తగ్గినట్లు కంపెనీసైతం అంగీకరించింది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో మొత్తం 19,755 మందిని తగ్గించింది. మధ్య, సీనియర్‌స్థాయి ఉద్యోగుల్లోనే ఈ తగ్గింపు ఉంది. కంపెనీ కొత్త ఫోకస్ ఏరియాలకు అనుగుణంగా వీరి పరిజ్ఞానం మెరుగుపడకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలుస్తోంది. కంపెనీపరంగా వాదన ఏమిటంటే ఈ తగ్గింపు వ్యూహాత్మక కృత్రిమమేధ వర్క్‌ఫోర్స్ పరివర్తనం కిందకు వస్తుందని, ప్రతిభను పునఃసమీక్షించడం వంటివాటికిందకు వస్తుందని చెపుతోంది. భావితరం టెక్నాలజీపై అంటే ఎఐ, డేటా, సైబర్ సెక్యూరిటీలపై ఎక్కువ ఫోకస్ ఉందని వివరించింది. అయితే నాస్కెంట్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (నైట్స్) మాత్రం టిసిఎస్ కావాలనే ఉద్యోగులను తగ్గిస్తోందని, కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లిపోయేటట్లు చేస్తుంటే మరికొందరిన బలవంతంగా వెళ్లిపోయేవిధంగా పనిఒత్తిడి పెంచుతోందని, దీనివల్లనే ఉద్యోగులు వెళ్లిపోతున్నట్లు ఆరోపించింది. ఈ ఏడాదిజులైలోనే తమ వర్క్‌ఫోర్స్‌లో 2శాతం లేఆఫ్‌లు ఉంటాయని టిసిఎస్‌ప్రకటించింది. అంటే 12 వేలమందికి తక్కువ కాకుండా ఉంటుంది. కృత్రిమమేధ ఆధారిత ఎఫెక్ట్‌వల్ల ఈ లేఆఫ్‌లు తప్పవని వివరించింది. సీనియర్‌లెవల్ ఉద్యోగులకు పనితీరు ఆధారంగా చెల్లింపు వ్యవస్థను తీసుకొచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps